ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 25 మార్చి 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 83
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## ఎంపీలకు భారీగా పెరిగిన వేతనాలు

### కనీసం నెలకు లక్ష పెంచిన కేంద్రం
### ఎంపీల పెన్షన్ కూడా భారీగా పెంపు

న్యూఢిల్లీ,మార్చి24(సాక్ష్యం): పార్లమెంటు సభ్యుల వేతనాలను భారీగా పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే రోజువారీ భత్యాలను, ఎంపిల పెన్షన్లు కూడా భారీగానే పెంచారు. ఈ మేరకు నోటిపికేసన్ విడుదలయ్యింది. ఇప్పటికే ఎంపిల జీతభత్యాలపై విమర్శలు వస్తున్నా

మిగతా 2 లో..



## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

### సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,మార్చి24(సాక్ష్యం): అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది.

మిగతా 2 లో..



# పదవుల భర్తీకి గ్రీన్ సిగ్నల్?

### దిల్లీకి కాంగ్రెస్ కీలక నేతలు

- అగ్రనేతలతో తెలంగాణ నేతల భేటీ
- మంత్రివర్గ విస్తరణ, తదితర అంశాలపై చర్చ
- సీఎం రేవంత్, భట్టి తదితరుల రాక

**మంత్రి వర్గ విస్తరణ ఉగాది నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు అయ్యాక మంత్రివర్గ విస్తరణపై ఏఐసీసీ దృష్టి సారించే అవకాశం ఉందని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. కానీ పార్టీ అధిష్టానం తక్షణమే దిల్లీకి రావాలని పార్టీ కోర్ కమిటీ సభ్యులను పిలుపునివ్వడంతో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీనియర్ నేత, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు దిల్లీ వెళ్లారు.**

న్యూఢిల్లీ,మార్చి 24(సాక్ష్యం): కాంగ్రెస్ అగ్రనేతలతో సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తదితరులు భేటీ అయ్యారు. కాంగ్రెస్ ముఖ్య నేతలు దిల్లీలోని ఇందిరాభవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. దిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. మరోవైపు, తెలంగాణలో

మిగతా 2 లో..

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

- సీనియర్ ఐఎఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు
- సీఎస్‌ను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనలో ఇప్పటి వరకు జరిగిన సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం రేవంత్ సోమవారం మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా టన్నెల్ వద్ద ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ

మిగతా 3 లో..



## తానా సదస్సుకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం

తానా (ఉత్తర అమెరికా తెలుగు సంఘం) సభలకు సర్వం సిద్ధమవుతోంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే తానా సభలు ఈ ఏడాది జులై 3 నుంచి 5వ తేదీ వరకు డెట్రాయిట్ లో జరగనున్నాయి. ఈ క్రమంలో తానా 24వ సభలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తానా ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ లో ఉన్న రేవంత్ నివాసానికి వెళ్లిన తానా ప్రతినిధులు ఆయనకు ఆహ్వానపత్రికను అందించారు. రేవంత్ ను కలిసిన వారిలో తానా కాన్ఫరెన్స్ ఛైర్మన్ నాదెళ్ల గంగాధర్, మాజీ అధ్యక్షుడు కోమటి జయరామ్, కాన్ఫరెన్స్ డైరెక్టర్ సునీల్ పాంత్ర, చందు గొర్రెపాటి, శశి దొప్పాలపూడి ఉన్నారు. ఇప్పటికే ఈ కాన్ఫరెన్స్ కు హాజరుకావాలంటూ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానం అందించారు. పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలకు కూడా ఆహ్వానపత్రికలు అందించారు.



## నాగ్‌పుర్ అల్లర్ల నిందితుడి ఇళ్లు కూల్చివేత

### మహారాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు

నాగ్‌పుర్, మార్చి24(సాక్ష్యం): నాగ్‌పుర్‌లో ఇటీవల చెలరేగిన హింసకు కారణమైన కీలక నిందితుడు ఫహీమ్‌ఖాన్‌కు చెందిన అక్రమ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్ ఆపరేషన్ చేపట్టింది. సోమవారం ఉదయం అతడి రెండతస్థుల నివాసంతో పాటు మరికొన్ని అక్రమ నిర్మాణాలను నాగ్‌పుర్ మున్సిపల్‌శాఖ అధికారులు కూల్చివేశారు. ఈ అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించినందు వల్ల వాటిని కూల్చివేశామన్నారు. యశోధరనగర్ సంజయ్ బాగ్ కాలనీలో ఉన్న ఫహీమ్ ఇల్లు ఆయన తల్లి పేరున

మిగతా 2 లో..

## కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

### మూల్యాంకనంలో నాణ్యతలేదని పిటిషన్
### పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు హైకోర్టు నోటీసులు

హైదరాబాద్,మార్చి 24(సాక్ష్యం): గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు.



3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించచారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు

మిగతా 2 లో..

## ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

### జంతర్‌మంతర్ వద్ద ధర్నాలో రాహుల్

న్యూఢిల్లీ,మార్చి 24(సాక్ష్యం): భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా

మిగతా 3 లో..

## బోగీలో ఒంటరి యువతిపై అత్యాచారానికి యత్నం

**తప్పించుకునే క్రమంలో రైలునుంచి దూకిన యువతి**
**రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువు**
**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలు**
**ఎంఎంటీఎస్ ఘటనపై ఎమ్మెల్సీ కవిత**
**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ**
**మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకు**
**ఎంఎంటీఎస్ ఘటన అత్యంత బాధాకరం : హరీశ్‌రావు**

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): ఎంఎంటిఎస్ రైలులో ఓ యువతిపై

మిగతా 2 లో..

# పల్లెల్లో పడకేసిన పాలన

- సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న గ్రామాలు
- పల్లెల దుస్థితిపై కేసీఆర్ మండిపాటు
- నా సస్పెండ్‌పై ఎందుకు బులెటెన్ విడుదల చేయలేదు
- జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ లోపలకు వెళ్లకుండా అడ్డు
- కాంగ్రెస్ పాలనకు ఇది పరాకాష్ట
- ప్రజాధనం వృథా చేస్తున్న మంత్రులు
- మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆరోపణ
- జగదీశ్‌రెడ్డి సస్పెండ్ ఎత్తేయాలని స్పీకర్‌కు వినతి



హైదరాబాద్, మార్చి24(సాక్ష్యం): కాంగ్రెస్ పాలనలో పల్లెన్నీ పట్టించుకునే నాథుడే లేడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. కేటీఆర్. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెల్లో నెలకొన్న సమస్యలపై కేటీఆర్ స్పందించారు. అమ్మ పెట్టదు.. అడుక్క తిననివ్వదు.. అన్న చందంగా కాంగ్రెస్ పాలన ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. పల్లెలు నాడు కేసీఆర్ పాలనలో ప్రగతి బాట పడితే.. నేడు 15 నెలల కాంగ్రెస్ పాలనలో అధోగతి బాట పట్టాయని ధ్వజమెత్తారు. 14 నెలలుగా సర్పంచులు లేక కేంద్రం నుంచి నిధులు ఆగిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం కూడా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 12,754 గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా

మిగతా 2 లో..

## స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఉన్నిక షెడ్యూల్ విడుదల

### మార్చి 28న నోటిఫికేషన్, మార్చి 23న పొలింగ్

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పొలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

- నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు
- త్వరలోనే భూముల విలువ పెంపు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): ఎల్ఆర్ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్ఆర్ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు.

మిగతా 3 లో..

# పదవుల భర్తీకి గ్రీన్ సిగ్నల్?

మొదటిపేజీ తరువాయి..

అమలవుతున్న కార్యక్రమాల పైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్‌లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు తెలుసతోంది. కాగం÷-రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని వివరించినట్లు తెలుస్తోంది. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణ, నామినేటెడ్ పదవుల పందేరంపై ఢిల్లీ పెద్దలకు వివరించినట్లు తెలుస్తోంది. ఏడాదికి పైగా ఈ అంశం పెండింగ్‌లో ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్టపికే మీనాక్షి నటరాజన్ రాష్ట్ర వ్యవహారాలను ఆకళింపుచేసుకుని పెద్దలకు నివేదిక అందించారని అంటున్నారు. అందులో ఒకటి ముదిరాజ్ సామాజిక వర్గానికి ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ప్రాతినిథ్యం లేని జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని రాష్ట్ర కమిటీ యోచిస్తోంది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజక వర్గం నుంచి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరిముదిరాజ్ ఒక్కడికి అందరి నుంచి మద్దతు లభిస్తోంది. ఒక మైనార్టీటీ ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వాలని యోచిస్తున్నప్పటికీ ఆ స్థాయిలో ఎవరు కనిపించకపోవడంతో అందుబాటులో ఉన్న మండలి సభ్యులను ఇందుకు రంగంలోకి దింపుతారా అనేది స్పష్టత రాలేదు. ఇప్పటి వరకు జరిగిన సంఘటనలను బట్టి చూస్తే విజయశాంతి పేరు బాగా ప్రచారం జరుగుతోంది. పార్టీ అధిష్ఠానంతో చర్చించిన తర్వాత వాస్తవ పరిస్థితులు వెల్లడయ్యే అవకాశం ఉంది. ఇటీవల రెండు రోజుల కిందట సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర నాయకులు దాదాపు రెండు గంటలపాటు చర్చించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇవాళ ఉన్నఫలంగా పార్టీ అధిష్ఠానం పిలుపుతో ఈ సాయంత్రం కాంగ్రెస్ పెద్దలతో జరిగే సమావేశంలో మంత్రివర్గ విస్తరణే ప్రధాన అంశంగా చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు పార్టీ అధిష్ఠానం ఇచ్చిన హామీ మేరకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్‌లను మంత్రి వర్గంలోకి తీసుకోవాలన్న యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఉన్న ఆరింటిలో రెండు మంత్రి పదవులు అధిష్ఠానం కోటా కింద పోతే మరో నాలుగు మాత్రమే మిగులుతాయి. అన్నీ పదవులను భర్తీ చేయడం వల్ల అసంతృప్తి పెరుగుతుదంని ..నాలుగు పదవుల్ని భర్తీ చేసి రెండు మంత్రి పదవుల్ని ఖాళీగా ఉంచడం ద్వారా ఆశావహుల్ని.. అలా ఆశాహులుగానే ఉండేలా చూసి.. అసంతృప్తి బయటపడకుండా చూడాలని అనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. ఇంకా కార్పొరేషన్ల పదవులపై కూడా చర్చించనున్నట్లుగా చెబుతున్నారు. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి కొత్త ఇంచార్జ్ గా మీనాక్షి నటరాజన్ వచ్చారు. ఆమె పూర్తిగా పరిస్థితుల్ని అధ్యయనం చేసి.. హైకమాండ్ కు నివేదిక ఇచ్చినట్లుగా తెలుస్తోంది. పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు వస్తాయని ఆమె స్పష్టం చేశారు. పార్టీ పదవుల్ని సుదీర్ఘంగా పార్టీలో ఉన్నవారికి.. ఎన్నికల ముందు పార్టీలో చేరిన వారికి.. గెలిచిన తర్వాత పార్టీలో చేరిన వారికి అనే వర్గాల్లో విభజించి అత్యధిక ప్రాధాన్యత సుదీర్ఘంగా పార్టీ లో ఉన్న వారికి ఇవ్వాలనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఈ మేరకు మీనాక్షి నటరాజన్ ఇచ్చిన నివేదిక మేరకు పదవులు ఎవరెవరికి ఇవ్వాలో ఖరారు చేసినట్లుగా తెలుస్తోంది. మొత్తంగా పదవుల కోసం ఎదురు చూస్తున్న వారికి అతి త్వరలోనే గుడ్ న్యూస్ లభించే అవకాశాలు ఉన్నాయి.

## కోర్టుకెక్కిన గ్రూప్-1 అభ్యర్థులు

మొదటిపేజీ తరువాయి..

జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీ-జీపీఎస్సీ విడుదల చేసింది.

## పల్లెల్లో పడకేసిన పాలన

మొదటిపేజీ తరువాయి..

మారిందని.. దీంతో గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఒకవైపు తాగునీరు, మరోవైపు విద్యుత్ కోతలు ప్రజలను వెంటాడుతున్నాయని అన్నారు. హరితహారం మొక్కల హాహాకారాలు.. పంచాయతీల నిర్వహణకు కార్యదర్శుల ఆపసోపాలు పాడుతున్నారని పేర్కొన్నారు. హరితహారంలో మొక్కలు నాటించి గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం నిర్వహణ, మొక్కల సంరక్షణకు ట్రాక్టర్ల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాల ఏర్పాటుతో దేశానికే అదర్శంగా నిలిచి అవార్డులు అందుకున్న తెలంగాణ పల్లెలు.. నేడు కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యంతో నిధులు లేక వెల వెలబోతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. తన సస్పెండ్‌పై ఎలాంటి బులెటిన్ విడుదల ఎందుకు విడుదల చేయలేదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ దుర్మార్గపు పాలనకు ఇది ఒక నిదర్శనమని ఆయన ఆరోపించారు. సోమవారం ఆయన శాసనసభ సమావేశాలను ఇష్టారీతిన నిర్వహిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 27 వరకు బడ్జెట్ అసెంబ్లీకి వచ్చారు.. అయితే సభ లోపలికి వెళ్లకుండా చీఫ్ మార్షల్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదు. సస్పెండ్ చేశారో లేదో కనీసం ఆధారాలు లేవు. బులెటిన్ ఇస్తే నేను రానని తెలిపారు. లేదంటే సభాపతిని కలుస్తానని పేర్కొన్నారు. నేను కోర్టుకు వెళ్తానన్న భయంతో బులెటిన్ ఇవ్వట్లేదని ఆరోపించారు. ఎలాంటి రాజ్యాంగ విలువలు, నిబంధనలు పాటించకుండా సమావేశాలను నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అరాచకత్వానికి ఇది పరాకాష్ట అన్నారు. మంత్రులు జవాబివ్వలేక ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారు.' అని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా మంత్రులు దావత్‌లకు కూడా ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారని జగదీశ్‌రెడ్డి విమర్శించారు. ఒక గంట ప్రయాణానికి కూడా హెలికాప్టర్‌లో వెళ్లడం అవసరమా అని ప్రశ్నించారు. నిన్న జాన్‌పాడ్‌లో దావత్‌కు కూడా జానారెడ్డి హెలికాప్టర్‌లో వచ్చారని చెప్పారు. అసెంబ్లీలో ప్రశ్నలకు సమాధానం చెప్పలేక క్వశ్చన్ అవర్ రద్దు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై శాసనసభలో లేవనెత్తిన ప్రశ్నలకు జవాబు లేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వ దుర్మార్గపు చర్యల వలన చనిపోయిన వారి కుటుంబాలు ఎంతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు. సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.



# సంపాదకీయం

## ధరలపై నియంత్రణ ఏదీ !

ఓ వైపు రోజురోజుకూ నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. బియ్యం ధరలను నియంత్రించే వారు లేకుండా పోయారు. చౌకబియ్యం మాత్రం 45 ఏల్ల తరవాత కూడా రూపాయికే లభిస్తున్నాయి. అందుకే తెల్ల రేషన్ కార్డుల కోసం జనం ఎగబడుతున్నారు. తమకు కార్డు రాలేదంటే తమకు రాలేదని దరఖాస్తులు చేస్తున్నారు. దీనికితోడు సన్నబియ్యం ఉగాది నుంచి సరఫరా చేస్తామని ప్రకటించారు. ఇంకేముందు అమ్ముకునే వారికి మరింత ఆదాయం దక్కగలదు. ఇప్పటికే రేషన్ బియ్యం మాఫియా పెద్ద ఎత్తున వ్యాపారం చేస్తున్నా ...ఎక్కడా దాడులు జరడం లేదు. ఇకపోతే నిత్యావసర ధరల్లో క్రమంగా మళ్లీ వంటనూనెల ధరలు పెగుతున్నాయి. ఉల్లిపాయల ధరలు రిటైల్‌లో 30 నుంచి 50 వరకు పలుకుతున్నాయి. శక్కర, పప్పుల ధరలు కూడా సామాన్యలకు అందకుండా పోతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకం వల్ల ధరలు అదుపు కావడం లేదు. ధరలను అదుపుచేసే వ్యవస్థ తమ చేతుల్లో లేదన్న రీతిలో ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నాయి. గృహనిర్మాణ రంగం సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయింది. దీనిని అదుపు చేసేలా స్టీల్, సిమెంట్ ఇతర గృహనిర్మాణ రంగ వస్తువుల ధరలను అదుపు చేయలేకపోతున్నారు. ప్రజలు ఎన్నికల సమయంలో ఈ అంశాలను ఎజెండా చేసుకుని నేతలను నిలదీయాల్సిన అవసరంఉంది. నేతల మాటల ప్రలోభాలకు, డబ్బులకు లొంగితే వారు మనపై స్వారీ చేస్తారని తేలిపోయింది. అందువల్ల ఉచిత పథకాలకు లొంగరాదన్న జ్ఞానాన్ని పొందడం లేదు. వారిచ్చే డబ్బులకు లొంగడంతో పాలన కూడా తమ ఇష్టానుసారంగా చేసుకుంటున్నారు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో వాటిపై చర్చించడం లేదు. చట్టసభల్లో అవి చర్చకు రావడం లేదు. అన్ని పార్టీలు వ్యూహాత్మకంగా తమ ఎజెండా అంశాలపైనే చర్చిస్తున్నాయి. పార్లమెంట్ కావచ్చు, రాష్ట్రాల అసెంబ్లీలు కావచ్చు జరుగుతున్న తంతు ఇదే. ధరల నియంత్రణ ఎవరి చేతుల్లో ఉందో ప్రజలు తమ దగ్గరికి వ్చేనేతలను అడగాలి. ఎందుకు ధరలను నియంత్రించలేక పోతున్నారో ప్రశ్నించాలి. అచ్ఛేదిన్ మాటలకే పరిమితం అయ్యింది. ధరలు తరచూ పెరగడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలను ఆందోళన పరుస్తున్నాయి. నిజానికి ధరలు తగ్గించడమెలా..ఖర్చులు తగ్గించుకోవడమెలా అన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. తమ ఖర్చులను పైసా కూడా తగ్గించుకోకుండా విలాసాలకు అలవాటు పడ్డ పాలకులు ఉన్నంతకాలం గ్యాస్, పెట్రో ధరలు పెరుగుతూనే ఉంటాయి. ఏ మాత్రం భవిష్యత్ ఆలోచన లేని పాలకలు ప్రజలకు గుదిబండగా మారారు. ప్రజల నుంచి వసూలుల చేసిన పన్నులతో విలాసాలు చేస్తున్నారు. దర్పంగా కాలం వెళ్లదీస్తున్నారు. ముందుగా పాలకులు పెడుతున్న ఖర్చులపై చర్చ చేయాలి. మనం కడుతున్న పన్నులతో వారు విమానాలు, ఎసి కార్లలో తిరుతూ పాలన చేస్తున్నారు. విదేశాలతో పోలిస్తే మన దేశంలో పాలకుల విలాసాలు చాలా ఎక్కువ. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలపై చర్చించాలి. అందుకే వ్యాపారులు ధరలు పెంచడం, పాలకలు చూసీ చూడనట్లుగా ఉండడం ..సామాన్యులపై ఇది మోయ లేని భారంగా మారింది. రోజురోజుకూ నిత్యావసర సరుకులు, వంటనూనెల ధరలు ఆకాశాన్ని అంటుతుండగా.. మరోవైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదల పేదప్రజలను బతకలేని స్థితికి చేర్చింది. సామాన్యుల జీవితాలను గమనంలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కరెంట్ తదితర ఛార్జీలను పెంచి నడ్డి విరుస్తున్నారు. బెంగుళూరు లాంటి నగరాల్లో మంచినీటి కటకటలను ముందే గుర్తించడం లేదు. నీటి సమస్యలు రాకుండా ఓ పదేళ్ల ప్రణాళికలు రచించడం లేదు. పెరుగుతున్న ధరలతో ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయి. దీనికితోడు జిఎస్టీ పేరుతో చేస్తున్న పన్ను వసూళ్లు కూడా నడ్డి విరుస్తున్నాయి. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, నూనె ధరలు భగ్గుమంటుండగా ప్రభుత్వాలు ప్రజా సంక్షేమంను పట్టించుకోకుండా ధరలు పెంచి పెనుభారం మోపడం తగదు. ధరల అదుపునకు చర్యలు తీసుకోవల్సిందే. ప్రభుత్వాలు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. పాలకులు తమ ఖర్చులను తగ్గించుకోవాలి. దుబారాను అదుపు చేయాలి. అప్పుడే దేశంలో ధరలను అదుపు చేయగలం అని గుర్తించాలి. దీనిపై ముందుగా ఎన్నికల్లో చర్చించాలి. పాలకుల జల్సా ఖర్చులపై, వారికి ఇస్తున్న టిఎ,డిఎలపై చర్చించాలి. ఆ దమ్ము పాలకులకు,ప్రతిపక్షాలకు ఉందా లేదా అన్నది చర్చించాలి. దేశంలో గత పదేళ్ల కాలం నాటి ధరలను బేరీజు వేసుకుని చర్చ చేయాలి. స్టీల్, సిమెంట్ ధరలు కూడా అదుపు లేకుండా పోయాయి. సామాన్యులకు గృహం అన్నది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడ్డ విషయంగా మారింది. మధ్య తరగతి ప్రజలు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేకుండా చేశారు. పెరుగుతున్న నిర్మాణ రంగం వ్యవయంతో పాటు రిజిస్ట్రేషన్, జిఎస్టీ ఛార్జీలు మోత మోగిస్తున్నాయి.

## బోగీలో ఒంటరి యువతిపై అత్యాచారానికి యత్నం

మొదటిపేజీ తరువాయి..

కామాంధుడు అత్యాచారం చేయడానికి ప్రయత్నించడంతో ఆమె రైలులో నుంచి బయటకు దూకడంతో తీవ్రంగా గాయపడింది. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా అల్వాల్ రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువతి(23) మేడ్చల్‌లోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. గత కొన్ని రోజుల నుంచి సెల్‌ఫోన్ పని చేయకపోవడంతో మరమ్మతు కోసం సికింద్రాబాద్‌కు వచ్చింది. సెల్‌ఫోన్ మరమ్మతు చేసుకొని సికింద్రాబాద్‌లో ఎంఎంటిఎస్‌లో మేడ్చల్‌కు బయలుదేరింది. మహిళల కోచ్‌లో ఆమె ఎక్కింది. బోగీలో ఉన్న ఇద్దరు మహిళలు అల్వాల్ దిగిపోవడంతో యువతి ఒంటరిగా ఉంది. ఇదు అదునుగా భావించిన ఓ యువకుడు ఆమెపై అత్యాచారం చేయడానికి ప్రయత్నించాడు. అతడి నుంచి తప్పించుకొనేందుకు ఆమె రైలు నుంచి కిందకు దూకింది. కొంపల్లి శివారులో రైల్వే బ్రిడ్జి సమీపంలో ఆమె త్రీవంగా గాయపడడం గమనించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్‌ల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు. మహిళలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వాలు ఎందుకని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట మహిళలపై దాడులు, అత్యాచారాలు జరగటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న ఎంఎంటీస్ రైలు యువతిపై అత్యాచారయత్నం జరగటం, యువతి రైలు నుంచి దూకడం అత్యంత విచారించతగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర రాజధానిలో ఇలాంటి దారుణాలు జరుగుతుంటే, ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, రైల్వే సిబ్బంది ఏం చేస్తున్నట్లు? అని ప్రశ్నించారు. ఆ కీచకుడి నుండి తనను తాను కాపాడుకోవడం కోసం రైలు నుంచి దూకి తీవ్రంగా గాయపడి, గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ ఆడబిడ్డ దీన స్థితికి ఎవరు బాధ్యులు? ఇందిరమ్మ రాజ్యంలో మహిళల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటన్నారు. గతేడాదితో పోలిస్తే, ఈ ఏడాదిలో అత్యాచారం కేసులు 29 శాతం పెరుగుదలతో 2945 కేసులు నమోదైనట్లు సాక్షాత్తు డీజీపీ ప్రకటించారని గుర్తుచేశారు. అంటే సగటున ప్రతి నెలా 250 అత్యాచార కేసులు నమోదవుతున్న దారుణమైన పరిస్థితి అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రతీ రోజూ రాష్ట్రంలో మహిళలలు అత్యాచారాలు, హత్య, వేధింపులకు గురవుతుంటే ప్రభుత్వం చేతులు ముడుచుకు చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలన్నారు.

## ఎంపీలకు భారీగా పెరిగిన వేతనాలు


మొదటిపేజీ తరువాయి..

మరోమారు జీతాలను పెంచడం విశేషం. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24శాతం మేర పెంచారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. అలాగే ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లను కూడా కేంద్రం పెంచింది. దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు అందులో పేర్కొంది. మాజీ పార్లమెంటు-సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకని ఈ పెంపును వర్తింప చేశారు. దీంతో ఖజానాపై భారీగానే భారం పడనుంది.

## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ

మొదటిపేజీ తరువాయి..

జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి మందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్బంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటుంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.



## నాగ్‌పుర్ అల్లర్ల నిందితుడి ఇళ్లు కూల్చివేత

మొదటిపేజీ తరువాయి..

రిజిస్టరైనట్టు అధికారులు తెలిపారు. భవనానికి ఎటువంటి మంజూరు ప్రణాళిక లేదని, మొత్తం నిర్మాణం అనధికారికంగా జరిగిందని పేర్కొన్నారు. ఎంఆర్‌టీపీ చట్టం కింద కూల్చివేసినట్టు తెలిపారు. ఇక కూల్చివేత జరిగిన ప్రాంతంలో భారీగా పోలీసులు మోహరించారు. డ్రోన్లతో ఆ ప్రాంతంపై నిఘా పెట్టారు. బ్యారికేడ్లు ఏర్పాటు చేసి ఎవరూ లోనికి రాకుండా చర్యలు తీసుకున్నారు.మార్చి 17న నాగ్‌పుర్‌లో కొందరు మతపరమైన వ్యాఖ్యలు చేయడం వల్ల ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. మతపరమైన వస్తువులు దహనం చేసినట్లు కొంతమంది సామాజిక మాధ్యమాల వేదికగా తప్పుడు సమాచారాన్ని, వదంతులను వ్యాప్తి చేయడం వల్ల ఈ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ ఘటనలో ఫహీమ్‌ఖాన్ సహా ఆరుగురిపై దేశద్రోహం కేసును నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటి వరకు 200 మంది నిందితులను గుర్తించామని, మరో వెయ్యి మందిని సీసీటీవీ కెమెరాల ద్వారా గుర్తించే పనిలో ఉన్నామని ఓ సీనియర్ పోలీసు అధికారి వెల్లడించారు. మరోవైపు, మహారాష్ట్రలోని శంభాజీనగర్ జిల్లా ఖుల్దాబాద్‌లో ఉన్న మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఇంతకుముందు పలు సంఘాలు ఆందోళన నిర్వహించాయి. దీంతో ఔరంగజేబు సమాధి వద్ద అధికారులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఔరంగజేబు స్మారకానికి ఇరువైపుల ఇనుప రేకులను, కంచెను ఏర్పాటు చేశారు.

## హైడ్రాపేరుతో దందాలు చేస్తే కఠిన చర్యలు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరిక

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): హైడ్రా పేరుతో లావాదేవీలు, సెటిల్‌మెంట్లు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. ఇలాంటి దందాలను చూస్తూ ఊరుకునేది లేదని సోమవారం ఆయన స్పష్టం చేశారు. వంశీరామ్ బిల్డర్స్‌పై ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఫిర్యాదు అందిందని తెలిపారు. ఈ విషయంపై చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. ఒక్క వంశీరామ్ బిల్డర్స్ మాత్రమే గాకుండా, రాజ్‌పుష్ప వంటి బిల్డర్స్‌కు కూడా బఫర్ జోన్లలో డంపింగ్ చేశారని రంగనాథ్ తెలిపారు. వారందరికి ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. హైడ్రా పేరుతో సెటిల్ మెంట్లు- చేసిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే చాలా కేసులు నమోదయ్యాయని అలాంటి అధికారులు ఉంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

## కేసీఆర్‌పై అసత్య ఆరోపణలు

### బండి సంజయ్‌పై పోలీసులకు బీఆర్ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణమాజీ సీఎం కేసీఆర్ దొంగ నోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ మండిపడింది. ఈ మూరకు బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్‌తో పాటు పలువురు నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కిషోర్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్‌ను ఉద్దేశించి బీదర్‌లో దొంగ నోట్లు ప్రింటింగ్ చేసే మిషన్ ఉందంటూ చేసిన ఆరోపణలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. తాను కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బండి సంజయ్ తీరు సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు డా. కుర్వ విజయ్ కుమార్, అశ్విన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి

### ఖజానా ఖాళీచేస్తూ పోతే ఎలా? అసెంబ్లీలో గళమెత్తిన అక్బరుద్దీన్

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): ఆచరణసాధ్యమైన హామీలు ఇవ్వండి..ఖజానా ఖాళీ చేస్తూ పోతే ఎలా అంటూ అసెంబ్లీలో అక్బర్దీన్ గళమెత్తారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్న వేళ, ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ సభలో తన ప్రత్యేక శైలిలో వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వాలు ఇచ్చే హామీలు, అవి అమలయ్యే విధానం, ప్రజలకు అందే ప్రయోజనాలను ఉద్దేశించి ఆయన నేరుగా ప్రభుత్వ తీరును ఉద్దేశించి విమర్శలు గుప్పించారు. అసెంబ్లీలో ప్రసంగిస్తున్న అక్బరుద్దీన్ ఓవైసీ, హైదరాబాద్‌లో ఉన్న ఇద్దరు ఫేకులు గురించి ఒక కథను వినిపించారు. ఈ కథ ప్రభుత్వాలు చేసే వాగ్దానాలను నమ్మే పరిస్థితి ఎంత అసాధారణంగా మారిందో చెప్పారు. ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తుంటాయి. అయితే, ఆ హామీలను నెరవేర్చడానికి అవసరమైన నిధులు లేవు. 'ఇది చేస్తాం, అది ఇస్తాం' అంటూ ప్రజలను విశ్వసింపజేసేలా హామీలు ఇస్తూ, ఆర్థిక భారం పెంచుకుంటే రాష్ట్ర ఖజానా ఖాళీ అయిపోతోందని ఆయన అన్నారు. కేవలం ప్రచార హామీలతో కాకుండా, నిజంగా అమలు చేయగలిగే విధంగా హామీలు ఇచ్చి, ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేను ఎవరినీ లక్ష్యంగా వ్యాఖ్యలు చేయడం లేదు, కానీ మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు చాలా హామీలు ఇచ్చినా, ప్రయోజనం పొందే స్థాయిలో ప్రజలకు అందడం లేదు. ఈ వ్యాఖ్యల ద్వారా, ప్రభుత్వ విధానాలను పునఃసమీక్షించి, అసలు లబ్దిదారులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వాలు పరిశీలనాత్మకంగా, ప్రజలకు నిజమైన ప్రయోజనం కలిగేలా నిర్ణయాలు తీసుకోవాలని ఆయన సూచించారు.


## కేటాయింపులు ఘనం.. నిధుల విడుదలలో నిర్లక్ష్యం

### హైదరాబాద్ నగరాభివృద్ధిపై శ్రద్ధ లేని ప్రభుత్వం బడ్జెట్ పద్దులపై చర్చలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): హైదరాబాద్ మహానగర అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు ఘనంగా జరిగినప్పటికీ..నిధులు విడుదల చేయడంలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో సోమవారం పద్దులపై జరిగిన చర్చలో హైదరాబాద్ నగరాభివృద్ధిపై, నిధుల విడుదలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా కేపీ వివేకానంద మాట్లాడుతూ.. గతంలో హైదరాబాద్ నగరానికి ప్రతి సంవత్సరం రూ.10 వేల కోట్లు- కేటాయిస్తామని గతంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. జీహెచ్ఎంసీకి రూ.2654 కోట్లు- కేటాయించి రూ.1200 కోట్లను మాత్రమే విడుదల చేశారని తెలిపారు. హెచ్ఎండీఏకు రూ.2,500 కోట్లు కేటాయించి పైసా కూడా ఇవ్వలేదని విమర్శించారు. జలమండలికి రూ.3385 కోట్లు కేటాయిస్తే.. రుణాలకే రూ.800 కోట్లు- ఇచ్చారని, ఇప్పటికే ప్రతిపాదించిన మెట్రో రూట్లను రద్దు చేశారని అన్నారు. మెట్రోకు రూ.1100 కోట్లు- కేటాయిస్తే.. రూ.300 కోట్లు- మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. మూసీ ప్రాజెక్టుకు రూ.1500 కోట్లు- కేటాయిస్తే .. కేవలం రూ.80 కోట్లు మాత్రమే ఇచ్చారని చెప్పారు. ఫోర్త్ సిటీ-, ఫ్యూచర్ సిటీ- పేరుతో హంగామా చేస్తున్నారని మండిపడ్డారు. జీహెచ్ఎంసీకి రూ.7582 కోట్లు- అడిగితే..రూ.3100 కోట్లే కేటాయించారని సభలో లేవనెత్తారు. ఈ విధంగా గతేడాది కేటాయించిన నిధుల్లో కేవలం 25 శాతమే విడుదల చేయడంపై నగరాభివృద్ధిపై ప్రభుత్వ చిత్తశుద్ధి కనిపిస్తుందని విమర్శించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ కార్మికుల వేతనాలు 18 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మిక పక్షపాతిగా కేసీఆర్ ఎంతో దాతృత్వంతో నాడు పారిశుద్ధ కార్మికుల జీతాలను 7 వేల నుంచి 12 వేలకు పెంచారని కేపీ వివేకానంద తెలిపారు. 2023 ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నూతన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 18 వేల రూపాయలు ఇస్తామని కార్మికులకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ కార్మికుల జీతాలను 18 వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. రోడ్లను యంత్రాల ద్వారా ఊడ్చేందుకు రాంకీ సంస్థకు పనులను అప్పజెప్పినా, అది ఆచరణలో సాధ్యం కాలేదని అన్నారు. ప్రస్తుతం రోడ్లను కార్మికులే ఊడుస్తున్నా బిల్లులు మాత్రం రాంకీకి చెల్లిస్తున్నారని సభ దృష్టికి తీసుకెళ్లారు.

## బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసు నమోదు

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు.



ఇప్పటికే 19మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు. వారందరిని నిందితులుగా చేర్చి మియాపూర్ కోర్టులో మెమో దాఖలు చేశారు. యాప్‌ల యజమానులకు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.

## ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

మొదటిపేజీ తరువాయి..

ఎల్ఆర్ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్ఆర్ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ- సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు. రూరల్ ఏరియాకు సంబంధించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవని వివరణ ఇచ్చారు.



# ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

మొదటిపేజీ తరువాయి..

యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్ఎస్ఎస్‌కు అప్పగించడం బిజెపి-ఆర్ఎస్ఎస్ మోడలన లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.



## శ్రవణ్ రావుకు సుప్రీంలో ఊరట

### అరెస్ట్ చేయొద్దంటూ ఉత్తర్వులు విచారణకు హాజరు కావాలని ఆదేశం

న్యూఢిల్లీ,మార్చి 24(సాక్ష్యం): ఫోన్ ట్యాపింగ్ కేసులో శ్రవణ్ రావుకు ఊరట లభించింది. విదేశాల నుంచి భారత్ వచ్చేందుకు ఆయనను అరెస్ట్ చేయకుండా సుప్రీం కోర్టు మధ్యంతర రక్షణ కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసింది. సుప్రీం నుంచి ఊరట లభించడంతో ఈవారం చివర్లో శ్రవణ్ రావు హైదరాబాద్ రానున్నారు. అయితే పోలీసుల విచారణకు హాజరుకావాలని, విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. శ్రవణ్ రావు 48 గంటల్లో శ్రవణ్ రావు ఇండియాకు వస్తారని సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు కోర్టుకు తెలిపారు. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌పై సోమవారం సుప్రీంలో విచారణకు రాగా, శ్రవణ్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై



విచారణ జరిగింది. ఈ క్రమంలో శ్రవణ్‌కు సుప్రీం స్వల్ప ఊరట కల్పిస్తూ.. శ్రవణ్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ ఆదేశాలు ఇచ్చింది. అలాగే పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌కు సుప్రీం ఆదేశించారు. కచ్చితంగా విచారణకు హాజరుకావాల్సిందే అని స్పష్టం చేసింది. విచారణ నిమిత్తం అమెరికా నుంచి భారత్‌కు వచ్చేందుకు శ్రవణ్‌ను అరెస్ట్ చేయకుండా సుప్రీం మధ్యంతర రక్షణ కల్పించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బ్యూరోకాట్‌లో హైకోర్టు న్యాయమూర్తుల అక్రమ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్ రావు నిందితుడిగా ఉన్నారు. తెలంగాణ హైకోర్టులో ముందుస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. అందుకు ధర్మాసనం నిరాకరించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టును శ్రవణ్ రావు ఆశ్రయించారు. దీంతో జస్టిస్ బి.వి నాగరత్నతో కూడిన ధర్మాసనం ముందు పిటిషన్ విచారణకు వచ్చింది. శ్రవణ్‌ను అరెస్ట్ నుంచి మధ్యంతర రక్షణ కల్పించాలని న్యాయస్థానాన్ని కోరారు. ఇక 48 గంటల్లోనూ శ్రవణ్ అమెరికా నుంచి భారత్‌కు చేరుకుంటారనే విషయాన్ని కూడా కోర్టుకు తెలియజేశారు. పోలీసులు ఏమైనా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారాని కోర్టు ప్రశ్నించగా.. అలాంటిదేమీ లేదని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది తెలిపారు.

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద సహాయకచర్యలు

కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

## పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

హైదరాబాద్,మార్చి24(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తన ప్రమేయం లేకపోయినా డిబార్ చేశారని బాధిత విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని, తానేం తప్పుచేశానని లబోదిబోమని విలపిస్తున్నాడు.


Bank of India — Relationship beyond banking

**సుల్తాన్ బజార్ బ్రాంచ్**
అడ్రస్: 4-3-161, గ్రౌండ్ ఫ్లోర్, హనుమాన్ టెక్డీ, సుల్తాన్ బజార్, హైదరాబాద్ 500 001

Ref. No.BR/SBZR/SARFAESI/2024-25/7511-167 Date:03-03-2025

**Annexure A- By Registered Post A/D**

To, **శ్రీ నేనావత్ శ్రీను,** హెచ్.నెం.1-134, శ్రీ సాయి హెూమ్స్, గుర్రంగూడ, తుర్కయాంజల్, హైదరాబాద్- 501510 రంగారెడ్డి, తెలంగాణ ఫోన్: 9912369291
**శ్రీమతి నేనావత్ సరిత,** హెచ్.నెం. 1-134, శ్రీ సాయి హెూమ్స్, గుర్రంగూడ, తుర్కయాంజల్, హైదరాబాద్- 501510 రంగారెడ్డి, తెలంగాణ ఫోన్: 9666872214
అలాగే **శ్రీ నేనావత్ శ్రీను** ప్లాట్ నెం. 103, Sy. నెం. 137/A& 139/A,Vu, E, ఇంజాపూర్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా. హైదరాబాద్- 500070 ఫోన్: 9912369291
**శ్రీమతి నేనావత్ సరిత,** ప్లాట్ నెం. 103, Sy. నం. 137/A & 139/A, Vu, E, ఇంజాపూర్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా. హైదరాబాద్- 500070 ఫోన్: 9666872214
**శ్రీ నేనావత్ గణేష్,** S/o. నిరంజన్, హెచ్.నెం. 1-101, చింత చెట్టుతాండా, గాజీనగర్, దేవరకొండ, నలగొండ- 508243 మొ.నెం.8501941828

Sir,
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని U/S 13(2) నోటీసు**

మీరు చేసిన అభ్యర్థన మేరకు, ఈ నోటీసు తేదీ నాటికి బ్యాంకు మీకు రూ.52,50,000/- (రూపాయలు యాభై రెండు లక్షల యాభై వేలు) గృహ రుణం మరియు దాని కింద చెల్లించాల్సిన బకాయిల మొత్తాన్ని కలిపి వివిధ క్రెడిట్ సౌకర్యాలను మంజూరు చేసింది:-

| క్ర.సం. | ఫెసిలిటీ రకం | మంజూరు చేసిన లిమిట్ | బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | Home Loan - 860775110000167 | Rs.52,50,000/- | రూ.59,78,607.77+ నెలవారీ ఖర్చులపై 28 02 2025 నుండి సంవత్సరానికి 9.80% వడ్డీ. |

2. బ్యాంకు మంజూరు చేసిన పైన పేర్కొన్న గృహ రుణం కింది ఆస్తులు/సెక్యూరిటీల ద్వారా సురక్షితం చేయబడింది (బ్యాంకుకు వసూలు చేయబడిన ఆస్తులు/ఆస్తుల వివరాలు):- రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా: వనస్థలిపురం తుర్కయాంజల్ మునిసిపాలిటీ కింద, ఇంజాపూర్ గ్రామంలో ప్లాట్ నంబర్ 103లో నిర్మించిన ఇంట్లో ఉన్న నివాస భూమి & భవనం యొక్క EQM, 164 చదరపు గజాలు లేదా 137.10 చదరపు మీటర్లు మరియు 1890 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా (945 చదరపు అడుగులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో మరియు 945 చదరపు అడుగులు, మొదటి అంతస్తులో), సర్వే నెం. 137/A & 139/A,Vu,E లో, R.C.C రూఫ్‌తో, మరియు దీని సరిహద్దు: ఉత్తర-ప్లాట్ నెం. 104, దక్షిణం-ప్లాట్ నెం. 102, తూర్పు-పొరుగువారి భూమి, పశ్చిమ-30 అడుగులు, వైడ్ రోడ్.
3. మీరు చెప్పిన క్రెడిట్ సౌకర్యాల కింద బ్యాంకుకు మీ బకాయిలను తిరిగి చెల్లించడంలో డిఫాల్ట్ అయినందున, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన ఆదేశాలు/మార్గదర్శకాల ప్రకారం 28-02-2025 నుండి అమలులోకి వచ్చేలా మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించాము.
4. పైన పేర్కొన్న కారణాల వల్ల, పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(2) కింద మేము మీకు నోటీసు ఇస్తున్నాము మరియు 28-02-2025 నుండి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు నెలవారీ చేసిన ఖర్చులపై **రూ. 59,78,607.77** + వడ్డీని బ్యాంకుకు చెల్లించడం ద్వారా మీ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించాలని మిమ్మల్ని కోరడం జరుగుతుంది. లేనిపక్షంలో, ఖర్చులు మరియు పరిణామాలకు సంబంధించి మేము మీ బాధ్యతలను పూర్తిగా నిర్వర్తిస్తామని దయచేసి గమనించండి. పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13 ప్రకారం బ్యాంకుకు ఉన్న అధికారాలను మేము పూర్తిగా ఉపయోగిస్తాము.
5. పైన పేర్కొన్న వ్యవధిలోపు, వర్తించే వడ్డీతో సహా బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తం బకాయిలు, అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు తిరిగి చెల్లించే వరకు బ్యాంకు చేసిన అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులను చెల్లించడం ద్వారా మరియు సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడం ద్వారా పైన పేర్కొన్న బాధ్యతను నిర్వర్తించాలని మేము మిమ్మల్ని కోరుతున్నాము, SARFAESI చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను రిడీమ్ చేసుకునే హక్కు మీకు పబ్లిక్ వేలం కోసం నోటీసు ప్రచురించే తేదీ వరకు లేదా సెక్యూర్డ్ ఆస్తులను లీజు, కేటాయింపు లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయడానికి పబ్లిక్ లేదా ప్రైవేట్ ఒప్పందం నుండి కొటేషన్లు లేదా టెండర్‌లను ఆహ్వానించే తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని దయచేసి గమనించండి.
6. పైన పేర్కొన్న అధికారాలను వినియోగించడం ద్వారా సేకరించిన మొత్తాలు, మొదటగా, మా ద్వారా అయ్యే అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులను మరియు/లేదా వాటికి సంబంధించిన ఏవైనా ఖర్చులను చెల్లించడానికి మరియు రెండవది, ఈ నోటీసు తేదీ నుండి వాస్తవంగా వసూలు చేయబడిన తేదీ వరకు ఒప్పంద వడ్డీతో పైన పేర్కొన్న విధంగా బ్యాంకు బకాయిలను తీర్చడానికి మరియు బ్యాంకు యొక్క మొత్తం బకాయిలు (రుణగ్రహీతగా లేదా హామీదారుగా బ్యాంకుకు మీరు చెల్లించాల్సిన ఇతర బకాయిలలో దేనితోనైనా సహా) పూర్తిగా వసూలు చేయబడిన తర్వాత, మిగిలిన డబ్బు ఏదైనా ఉంటే, మీకు చెల్లించబడుతుంది.
7. సెక్యూర్డ్ ఆస్తులకు సంబంధించి పేర్కొన్న అధికారాలను వినియోగించే సమయంలో సేకరించిన ఆదాయం నుండి చెప్పబడిన బకాయిలు పూర్తిగా వసూలు చేయబడకపోతే, మీపై మరియు మీ ఇతర ఆస్తులపై, రుణాల రికవరీ ట్రిబ్యునల్/కోర్టుల ముందు చట్టపరమైన/రికవరీ చర్యలను దాఖలు చేయడం ద్వారా, మీ నుండి చెల్లించాల్సిన మిగిలిన మొత్తాన్ని మరియు దానికి సంబంధించిన అన్ని ఖర్చులను తిరిగి పొందేందుకు మేము మా హక్కును కలిగి ఉన్నాము.
8. పైన పేర్కొన్న చట్టంలోని సబ్-సెక్షన్ (13) ప్రకారం, ఈ నోటీసు అందిన తర్వాత, పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు, లైసెన్స్, గిఫ్ట్, తనఖా లేదా ఇతరత్రా బదిలీ చేయకుండా లేదా ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌ను సృష్టించకుండా మీరు నిరోధించబడ్డారని దయచేసి గమనించండి.
9. కింద సంతకందారు ఈ నోటీసు జారీ చేయడానికి మరియు పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 కింద అధికారాలను వినియోగించడానికి బ్యాంకు యొక్క అధికారం కలిగిన అధికారి.
10. బ్యాంకుకు అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర హక్కు లేదా పరిష్కారానికి భంగం కలిగించకుండా ఈ నోటీసు మీ కోసమని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.

ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి
తేది: 03.03.3035 | బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India (A Govt. of India Undertaking)

**సిద్ధిపేట్ మెయిన్ బ్రాంచ్**
చిరునామా: 11-1-151, మెదక్ రోడ్, సిద్ధిపేట్, కాంటాక్ట్ నం: 8919551105

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 యొక్క నియమం 6(2)/8(6)**

To | తేది: 11-03-2025

| రుణగ్రహీత(లు): | సహ-రుణగ్రహీత(లు): |
|---|---|
| శ్రీమతి లెంకల మల్లవ్వ భర్త లెంకల రాములు | శ్రీ లెంకల రాములు |
| చిరునామా: ఇం.నం. 6-7, పొన్నాల, సిద్ధిపేట్-502277 జిల్లా సిద్ధిపేట్ తెలంగాణ | చిరునామా: ఇం.నం. 6-7, పొన్నాల, సిద్ధిపేట్-502277 జిల్లా సిద్ధిపేట్ తెలంగాణ |

సర్/మేడమ్,
విషయం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్దిపేట్ మెయిన్ బ్రాంచి, 11-1-151, మెదక్ రోడ్, జిల్లా- సిద్దిపేట్, తెలంగాణ బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని వసూలు చేయడానికి **శ్రీమతి లెంకల మల్లవ్వ భర్త లెంకల రాములు** చెందిన ఆస్తి అమ్మకం. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద సెక్యూర్డ్ క్రెడిటర్ 22.10.2024న డిమాండ్ నోటీసును జారీ చేశారు, అందులో నిర్దేశించిన సమయంలోపు బకాయిలను చెల్లించాలని మిమ్మల్ని కోరుతున్నారు. నిర్దేశించిన వ్యవధిలోపు మీరు ఆ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి 10.01.2025న సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(4)తో పాటు చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద స్థిరాస్తుల ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అవసరం అయింది. ఇ-వేలం తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి. అందువల్ల, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంకు చేసిన ఖర్చులతో పాటు చెల్లిస్తే, ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య తీసుకోబడదు మరియు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.

| ప్రాపర్టీ షెడ్యూలు | |
|---|---|
| సెక్యూర్డ్ ప్రాపర్టీ వివరణ | సరిహద్దులు |
| పొన్నల్, జి.పి. పొన్నల్, సిద్దిపేట మండలం (అర్బన్), సిద్దిపేట జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ సిద్దిపేట (అర్బన్), మెదక్‌లోని జిల్లా రిజిస్ట్రార్, సంగారెడ్డిలోని సైట్ నెం. 647, ఇంటి నెం. 6-26, విస్తీర్ణం 59.36 చదరపు మీటర్లకు సమానమైన 71 చదరపు గజాల స్థిరాస్తి మొత్తం భూభాగం | ఉత్తరం: 21 ఫీట్ రోడ్, దక్షిణం: సుంకి వీరయ్యకు చెందిన ఓపెన్ ప్లేస్ తూర్పు: మార్వడగ రోడ్, పడమర: ఇతరుల యొక్క ప్లాట్. లొకేషన్: నో వార్డ్ నో బ్లాక్ |

ప్రదేశం: సిద్ధిపేట | అధీకృత అధికారి
తేది: 11-03-2025 | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India (A Govt. of India Undertaking)

**బైపాస్ రోడ్ సంగారెడ్డి బ్రాంచ్ (05411)**
చిరునామా: ఇం.నం. 4-7-33, బైపాస్ రోడ్డు, సంగారెడ్డి-502001, తెలంగాణ

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు 2002 యొక్క నియమం 6(2)/8(6)**

To, | తేది: 17-02-2025
**రుణగ్రహీత (లు): శ్రీ తలారి ప్రభుదాస్ S/o తలారి శ్రీ వడ్ల వరప్రసాద్ (సహ ఆబ్లిగెంట్) సత్తయ్య** S/o. వడ్ల నాగేందర్, H.No. 2-4-110/G/2, కొండాపూర్ నలంద నగర్, సంగారెడ్డి-502001. కొండాపూర్ గ్రామం & గ్రామపంచాయతీ, సంగారెడ్డి-502001.
**సహ-ఆబ్లిగెంట్/గ్యారంటర్(లు): శ్రీమతి తలారి లావణ్య S/o** తలారి ప్రభుదాస్ H.No.: 8-18, కొండాపూర్ విలేజ్ & గ్రామపంచాయత్, సంగారెడ్డి-502001.
**హామీదారు(లు): శ్రీ వడ్ల వరప్రసాద్** S/o. వడ్ల నాగేందర్, H.No.: 2-4-110/G/2, నలంద నగర్, సంగారెడ్డి-502001.
విషయం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని వసూలు చేయడానికి శ్రీ తలారి ప్రభుదాస్ S/o సత్తయ్యకు చెందిన ఆస్తి అమ్మకం.
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బైపాస్ రోడ్ సంగారెడ్డి బ్రాంచ్, H-నం 4-7-33, బైపాస్ రోడ్ సంగారెడ్డి 502291, సెక్యూర్డ్ క్రెడిటర్, 2002 సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద 24.01.2024న డిమాండ్ నోటీసును జారీ చేశారు, అందులో నిర్దేశించిన సమయంలోపు బకాయిలను చెల్లించాలని మిమ్మల్ని కోరుతున్నారు. నిర్దేశించిన వ్యవధిలోపు మీరు ఆ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి 29.06.2024న సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(4)తో పాటు చదివిన చట్టంలోని సెక్షన్ 13(4) కింద స్థిరాస్తుల ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తిని విక్రయించడం అవసరం అయింది. ఇ-వేలం తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.
అందువల్ల, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని, తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంకు చేసిన ఖర్చులతో పాటు చెల్లిస్తే, ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య తీసుకోబడదు మరియు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.
**ఆస్తి షెడ్యూల్:** తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం & గ్రామపంచాయతీ వద్ద ఉన్న సైట్ నెం. 37/E లోని ఓపెన్ ప్లేస్ 173.77 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న భూమి మరియు భవనం యొక్క మొత్తం భాగం. సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: టి. ప్రసాద్‌కు చెందిన ఆస్తి , తూర్పు: టి. యెల్లేష్ కు చెందిన ఆస్తి , పశ్చిమ: 30 అడుగుల వెడల్పు రోడ్డు.

ప్రదేశం: బైపాస్ రోడ్ సంగారెడ్డి | అధీకృత అధికారి
తేది: 17-02-2025 | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాజీ మంత్రి

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం... మాజీ మంత్రి



సాక్ష్యం న్యూస్ మార్చి 24 తొర్రూరుదంతాలపల్లి ప్రతినిధి సూర్యాపేట జిల్లా చివ్వెంలా మండలం బీబీ గూడెం వద్ద జరిగిన కార్ యాక్సిడెంట్ లో కంటయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్(34), అతని భార్య రేణుక(28), అతని కూతురు రితిక(8)లు మరణించగా సోమవారము వారి పార్థివ దేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కలిపించి అన్ని విధాలా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. వారి వెంట మండల జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## రోడ్డు ప్రమాదానికి కారణమైన లారి పట్టివేత

లారి డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు..



సాక్ష్యం న్యూస్ మార్చి 24 దంతాలపల్లి ప్రతినిధి మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం శివారు ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారి పై రెండు రోజుల క్రితం కూలీలు ప్రయాణిస్తున్న ఆటోను తెల్లవారుజామున ఓ గుర్తు తెలియని లారి ఢీ కొట్టింది.ఆటోలో ఉన్న పలువురికి గాయలవడంతో పాటు, ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది.బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఖమ్మంవరంగల్ ప్రధాన రహదారి వివిధ ప్రాంతంలోని సిసి కెమెరాలను పరిశీలిస్తూ లారీని ఖమ్మం ప్రాంతంలో పట్టుకోవడం జరిగిందని,లారి డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సురేష్ పేర్కొన్నారు.

## ఐకమత్యం మహా బలం...



వరంగల్ సాక్ష్యం న్యూస్: వరంగల్ నగరంలోని దేశాయ్ పేట్ రోడ్ కళ్యాణి నగర్ కాలనీ వాసులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు తమ కాలనీ లోని కుటుంబ సభ్యులంతా ఆరెపల్లి సమీపంలో ఏ ఎన్ ఆర్ గార్డెన్స్ లో కలుసుకొని అట పాటలతో సందడి చేసారు... ఈ సందర్బంగా కళ్యాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి చెన్నారెడ్డి మాట్లాడుతూ ఐకమత్యం తో ఉండడం వాళ్ళ అందరు సంతోషంగా ఉంటారని కాలనీ లో ఆహ్లాదా వాతావరణం ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమం లో పాల్గొన్నా కుటుంబ సభ్యులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమం లో కళ్యాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోలి చెన్న రెడ్డి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి కోశాధికారి మధు సుధన్.. గౌరవ అధ్యక్షులు హరినాథ్ సలహాదారులు చిర్ల మల్ల రెడ్డి కాలనీ వాసులు కొండల్ రావు సంతోష్. తిరుపతి రెడ్డి వెంకట్ రెడ్డి.రామ సుబ్బారెడ్డి .వెంకట్ గౌడ్.రాంరెడ్డి రాజేందర్ రెడ్డి తుమ్మ ప్రభాకర్ రెడ్డి .సూరం ప్రతాప్ రెడ్డి. శివ కుమార్.వసంత్ కుమార్.చంద్ర శేఖర్ జయ పాల్ రెడ్డి పల్లం కుమారస్వామి తుమ్మ శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల సమ్మేళ నం




నల్లగొండ సాక్ష్యం: నల్లగొండ జిల్లాలోని పెద్దవూర జడ్పీహెచ్ఎస్ 1988 89 బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ విజయ విహార్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయులు జ్ఞాపకాలు గుర్తు చేసుకుని గురువులను ఘనంగా సత్కరించారు గురువులు సత్యనారాయణ శర్మ వి కృష్ణారెడ్డి వి నర్సిరెడ్డి సుజాత యాదగిరి లను ఘనంగా సత్కరించారు మా పూర్వ విద్యార్థిని విద్యార్థులకు చాలా సంతోషంగా ఉందని కొని ఆడారు

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పనిముట్లు పంపిణీ



దేవరకొండ; నేరడుగోమ్ము: మార్చ్ 24 (సాక్ష్యం) నేరేడుగోమ్ము మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా 202425 ఆర్థిక సంవత్సరంలో మహిళా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ ఉప మిషన్ పథకం ద్వారా 50% రాయితీపై వ్యవసాయ పనిముట్లకు బడ్జెట్లో కేటాయించడం జరిగింది. 12 యూనిట్ల కు మండల పరిధిలోని రైతుపై అందించనున్నరు. కావున మహిళా రైతులు మార్చి 26 లోపు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ప్రకటించింది

## నేరడుగోమ్ములో ఘనంగా వనవాసం కార్యక్రమం

దేవరకొండ: నేరడుగోమ్ము: మార్చ్ 24 (సాక్ష్యం) నేరడుగోమ్ము మండల కేంద్రంలోని ఘనంగా వనవాసం కార్యక్రమాలు నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద పాల్గొని డబ్బు సప్పులతో డీజే పాటలతో ఉత్సాహంగా గడిపారు. నాగటి హరీష్. మాట్లాడుతూ ఉగాది ముందు రోజు ప్రతి సంవత్సరం వనవాసం వెళ్లడం జరుగుతుంది. వర్షాలు సకాలంలో కురవాలని పంటలు మంచి పండాలని కోరుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువతి యువకులు పాల్గొన్నారు.

## ఇమ్మడి శ్రవణ్‌కు నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి,ఎమ్మెల్యే వేముల



రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేసిన మంత్రి

చిట్యాల మార్చి 24(సాక్ష్యం)చిట్యాల మున్సిపాలిటీలో 12వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అదివారం నాడు ఇమ్మడి శ్రవణ్ అనారోగ్యంతో మరణించగా ఆయన పారదేవదేహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రోడ్డు భవనాల శాఖ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆయన కుటుంబానికి అండదంటగా ఉంటారని కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్, జడల చిన్న మల్లయ్య, పందిరి శ్రీనివాస్,బోడ స్వామి,వనమా వెంకటేశ్వర్లు,ఇమ్మడి వెంకన్న,ఎస్ కే ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సహకార సంఘం ఆర్థిక బలోపేతానికి కృషి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశంలోచైర్మన్ జడ రాములు యాదవ్



వేములపల్లి మార్చి 24 సాక్ష్యం: వేములపల్లి మండల కేంద్రంలో స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో సోమవారం పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సంఘం కార్యకలాపాలు, ఆర్థిక విషయాలు, భవిష్యత్ ప్రణాళికలు మొదలైన అంశాల గురించి చర్చించి, నిర్ణయాలు తీసుకోవడం జరిగిందనిసంఘంలో వివిధ ఎరువుల అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయం మరియు ఖర్చులు గూర్చి వివరించారు అదేవిదంగా వేములపల్లి సహకార సంఘం ఎప్టీవో సంఘంగాను గుర్తించబడిందని దీని ద్వారా స్థానిక రైతులు సంఘంలో 750నుండి 1500 మంది రైతులు 1000 చొప్పున సభ్యత్వం తీసుకోవడం ద్వారా సంఘం అభివృద్ధి చెందడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుండి సభ్యులుగ ఉన్నటువంటి రైతుల అభివృద్ధి కొరకు మూడు కోట్ల వరకు రుణం పొందవచ్చునితద్వారా సభ్యులుగా ఉన్న రైతులు అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని కావున ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ముఖ్య కార్య నిర్వహణ అధికారి బోయినపల్లి రవీందర్రావు,ఉపాధ్యక్షురాలు వల్లపు దాసు పద్మ,డైరెక్టర్లు మాలి శంకర్ రెడ్డి,నారాయణ శ్రీలత,చిర్ర సాంబయ్య,బట్టు మాధవరెడ్డి,బిక్షం, బానావత్ బాలునాయక్,మల్లికంటి పాపయ్య మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకపక్షాల విఫలం




సీపీఎం నాయకులు

చిట్యాల మార్చి 24(సాక్ష్యం);ప్రజా సమస్యలు పరిష్కారించటంలో పాలక పక్షాలు పూర్తిగా విఫలం అయ్యాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు విమర్శించారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలేదని అన్నారు.రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, రైతు భరోసా తోపాటు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వడం లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు సకాలంలో నిర్వహించక పోవడం వల్ల ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయని అన్నారు.ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులకు తగిన ప్రాధాన్యత ఇచ్చి ఆదుకోవాలని కోరారు.పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి ముప్పది వేల రూపాయలు ఇచ్చి, ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పార్టీ సీనియర్ నాయకులు పామును గుళ్ళ అచ్చాలు ,మండల నాయకులు కత్తుల లింగస్వామి, అరూరి శ్రీను,బొబ్బిలి సుధాకర్ రెడ్డి., ఐతరాజు నర్సింహా,పంది నరేష్,లడే రాములు, పంది నరేష్,నాతి వెంకట్రామయ్య, అరూరి శంభయ్య, మామిడి రాములు,దేశబోయిన సరస్వతి, నర్సింహా ,కోనేటి రాములు, సుర్కంటి మోహన్ రెడ్డి, బుచ్చిరెడ్డి,అరూరి శంభయ్య,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీల్లో పన్నులు తగ్గించడానికి చర్యలు తీసుకోండి




* ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్.
* అసెంబ్లీ సెషన్ లో ప్రభుత్వానికి విజ్ఞప్తి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 24 సాక్ష్యం న్యూస్డోర్నకల్ నియోజక వర్గం లోని మరిపెడ, మున్సిపాలిటీ లో పన్నులు తగ్గించాలని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు అసెంబ్లీ సెషన్ లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఆనాటి ప్రజాప్రతినిధుల,రాజకీయ నాయకుల లబ్ది కొరకు చుట్టుపక్కల తండాలను కలిపి నిబంధనలకు విరుద్ధంగా మున్సిపాలిటీలుగా చేసి, కొత్త విధానం తో ప్రజలపై అత్యధిక పన్నుల భారం మోపడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఇట్టి విషయమై ప్రజలు తమ సమస్యలను మాకు విన్నవించుకోవడం జరిగింది. పలుమార్లు ఆందోళన కూడా చేశారు,కావున 3వ గ్రేడ్ మున్సిపాలిటీలైన డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీలలో పన్నులు సవరించి పేద ప్రజలకు మేలు చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్న పేద ప్రజలకు నిబంధనలకు లోబడి ఇంటి నెంబర్ ఇవ్వడం ద్వారా పన్ను వసూలుతో ప్రభుత్వానికి ఆదాయం చేకూరుతుంది కావున ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టి సహకారం అందించవలసిందిగా కోరారు.

## మహిళా రైతుల కు 50% శాతం రాయితీతో వ్యవసాయ పనిముట్లు



చిట్యాల మార్చి 24(సాక్ష్యం);వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా ఎస్.ఎమ్.ఏ.ఎమ్ పథకం ద్వారా మహిళ రైతులకు 50% రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి కలగ రైతులు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాసుబుక్,ఆధార్ కార్డు,ట్రాక్టర్ ఆర్ సి,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు మూడు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు కలిపి సమీప రైతువేదికలో ఇవ్వగలరని ఈ అవకాశము ఈనెల 26 వరకు మాత్రమే ఉన్నదని ముఖ్యంగా 1)బ్యాటరీతో కూడిన చేతిపంపు స్ప్రేయర్ జనరల్ 5,ఎస్సి 1,2) పవర్ ఆఫ్ స్నాక్స్ ఫెయిర్ జనరల్6,ఎస్సి1,3) రోటవేటర్ జనరల్ 3,ఎస్సి1,4) సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్ జనరల్1,ఎస్టీ1,5) డిస్క్ హారో,కల్టివేటర్, ఎమ్ బీ నాగలి కేజ్ వీల్స్ రోటో ఫడ్లర్ జనరల్3,ఎస్సీ1,6) బ్రష్ కట్టర్ జనరల్1,ట్రాక్టర్ సంబంధింత పనిముట్లు మాత్రమే కలవు అని చిట్యాల మండలం వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు తెలిపారు.

## పాపన్నపేట మండల ఆర్యవైశ్య సంఘం కమిటీ ఎన్నిక



సాక్ష్యం (పాపన్నపేట మార్చ్ 24)పాపన్నపేటమండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని సోమవారం పాపన్నపేటలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా.అధ్యక్షులుగా కొత్తలింగాయిపల్లికి చెందిన కొత్త వెంకటేశం,ప్రధాన కార్యదర్శిగా బెజుగం విఠలేశ్వర్, కోశాధికారిగా రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల మహిళా సంఘం కమిటీ అధ్యక్షురాలిగా కొత్త సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా స్వప్న, కోశాధికారిగా జ్యోతి ఎన్నికయ్యారు.సంఘం నాయకులు నూతన కమిటీని సన్మానించారు. అధ్యక్షుడు వెంకటేశం మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.కొత్తపల్లి, పాపన్నపేట,చీకోడ్ సొసైటీ అధ్యక్షులు రమేష్ గుప్త, మల్లేశం,దత్తరాజు, పాపన్నపేట గ్రామ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ గుప్త, సంఘం నాయకులు అశోక్, రాజ్ కుమార్,రవీందర్, శ్రీనివాస్,రాములు, తదితరులున్నారు.

## మల్లన్న స్వామి కళ్యాణం లో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం పద్మదేవేందర్ రెడ్డి



సాక్ష్యం (పాపన్నపేట మార్చ్ 24) పాపన్నపేట మండలం తమ్మాయిపల్లి గ్రామంలో సోమవారం అంగరంగ వైభవంగా నూతనంగా నిర్మించిన మల్లికార్జున స్వామి , కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ లావణ్య రెడ్డి మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు తాడేపు సోములు, ఏడుపాయల దేవస్థానం మాజీ ఛైర్మన్ బాలగౌడ్ , మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పోలీస్ వెంకట్రాంరెడ్డి రెడ్డి, మండల మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు జగన్, మాజీ ఎంపీపీ దుర్గయ్య,తాజా మాజీ సర్పంచ్ లు శ్రీనాథ్ లింగారెడ్డి, మల్లేశం, గ్రామ అధ్యక్షులు సుభాష్ రెడ్డి, నాయకులు అనిల్ రెడ్డి, శ్రీశైలం, సాయిలు, మనోహర్, రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు వరంగల్ ఏసిపి నంది రామ్ నాయక్ కౌన్సిలింగ్



ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్) : వరంగల్ ఏసిపి నంది రామ్ నాయక్ రౌడీ షీటర్లకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.పండగలు సమీపిస్తున్న వేళ నగరంలో శాంతి భద్రతలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది.అందులో భాగంగా సోమవారం నగరంలోని రౌడీషీటర్స్ కు ఏసిపి నందిరాం నాయక్ కౌన్సిలింగ్ నిర్వహించారు. రంజాన్ ,ఉగాది ,శ్రీరామనవమి పండుగలు సమీపిస్తున్న నేపథ్యంలో శాంతి భద్రతలకు ఏలాంటి భంగం కలిగించే విధంగా ఎవరు వ్యవహరించిన చర్యలు కట్టిన తరంగా ఉంటాయని ఏసీపీ నంది రాం నాయక్ హెచ్చరించారు. ముఖ్యంగా రౌడీ షీటర్స్ సత్ప్రవర్తనతో ఎలాంటి అల్లర్లకు పాల్పడకుండా ఉండాలని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మట్టెవాడ సిఐ టీ గోపి, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతికలు

కోదాడ మార్చి 24 (సాక్ష్యం)ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతి కలని వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ షేక్ బషీర్ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబులు అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ పురం కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. హిందూ ముస్లింలు ఐకమత్యతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కాజా, షేక్ మౌలాలి,గౌని శ్రీనివాస్ గౌడ్, ఒంటి పులి శ్రీను, అలవాల వెంకట్, కృష్ణయ్య, రాజన్న, లిక్కీ మోహన్ రావు, సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## పెద్దమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి

సిద్దిపేట ఏసిపి మధు



సిద్దిపేట సాక్ష్యం న్యూస్ : సిద్దిపేట జిల్లా హనుమాన్ నగర్ పెద్దమ్మ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పెద్దమ్మతల్లిని సిద్దిపేట ఏసిపి మధు, టూ టౌన్ సీఐ ఉపేందర్ లు దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎసిపి మధు టూ టౌన్ సిఐ ఉపేందర్లను పెద్దమ్మ దేవాలయం సభ్యులు సన్మానించారు.ఈ సందర్భంగా ఎసిపి మద్దు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీ స్సులతో ప్రజలందరూ సుర్భిక్షంగా ఉం డాలని ,పాడిపంటలతో సుఖ సంతోషా లతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు జెట్టి తిరుపతి జట్టు రాజేష్,బాలయ్య, యాట యాదగిరి యాట రాజేష్, , యమధర్మ రాజు మనోజ్ మహేష్ శ్రీనివాస్ రాకేష్ యాదగిరి,నర్సింగా రావు,కొంతం శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రాణా ప్రతాప్ రెడ్డి ఆర్థిక సహాయం



నర్సంపేట మార్చి24 (సాక్ష్యం న్యూస్ ) : నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపురం మండలం మంగళవారిపేట గ్రామానికి చెందిన అందె సరోజన ఇటీవల అకాల మరణం చెందింది. వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి పది వేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు రాధారపు అశోక్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు , బీజేవైఎం అధ్యక్షులు ఆకుల హేమంత్ , నార్లపురం పాపయ్య కలకోటీ సహదేవ్ ఎర్ర కళ్యాణి షేక్ ఖలీల్ అందె నాగార్జున అందె రాము అందె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల సుందరీకరణలో ప్రజాప్రభుత్వ పట్టుదల

ఎమ్మెల్యే ఆదేశాలమేర సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న..భట్టు నాయక్

సాక్ష్యం న్యూస్ మార్చి 24 దంతాలపల్లి ప్రతినిధి గ్రామాల సుందరీకరణలో భాగంగా పల్లెలు భాగుంటేనే పట్టణాలు భాగుంటాయనే విధంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ పట్టుదలతో అనేక కార్యక్రమాలు చేపట్టినక్రమములో ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ సహకారంతో తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోత్ భట్టు నాయక్ సోమవారము స్థానిక మండల కేంద్రములో గన్న రాజయ్య ఇంటి దగ్గర నుండి ఎల్లు వెంకటరెడ్డి ఇంటి వరకు ఎంజిఆర్ఈజిఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను కొబ్బకాయ కొట్టి ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొమ్మినేని సతీష్ మండల నాయకులు మాజీ సర్పంచ్ దర్శనాల రవీందర్ మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న. పొన్నోటి బాలాజీ,రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్లు శ్రీనివాస్ రెడ్డి.యాకయ్య,వీరన్న.సుతారపు కృష్ణయ్య.సంపత్ రెడ్డి,అనిల్,యాకన్న,సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# పాతకాలం పద్ధతులు పాటించరు గానీ జుట్టు మాత్రం 6 అడుగులు ఉండాలి!

**ఇకనైనా ఈ అమ్మమ్మల టిప్స్ ఫాలోకండి! ఈ ప్యాక్స్‌తో పొడవైన, ఆరోగ్యవంతమైన జుట్టు మీదే!**

ఎంత పొడవాటి కురులుంటే అంత అందంగా భావిస్తారు చాలా మంది మహిళలు. అందుకే తమ అందం, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచే కేశాలను కాపాడుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. అయినా నేటి ఉరుకు పరుగుల జీవితానికి తోడు పోషకాహార లోపం, పని ఒత్తిడి, వాతావరణ కాలుష్యం తదితర సమస్యలతో పొడుగు కురులున్న వాలు జడలు కనిపించడం తగ్గింది. అయితే ఈ పాతకాలం నాటి పద్ధతులు ఫాలో అయితే జుట్టు మీరు నమ్మలేనంత పొడుగు పెరుగుతుందని నిపుణులు అంటున్నారు. మరి ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.అమ్మమ్మలు, నానమ్మల జుట్టు చాలా పొడుగు ఉండేది. అయితే వారి కేశాలు అలా ఉండటానికి ప్రధాన కారణం వాళ్లు పాటించే కొన్ని పద్ధతులే అంటున్నారు నిపుణులు. ఎందుకంటే నేటి కాలంలో యువత కెమికల్స్ కలిగిన హెయిర్ ప్రొడక్ట్స్ వాడుతున్నారు. కానీ ఆ కాలంలో ఇవేమి లేకపోవడం వల్ల కేవలం ఇంట్లో, చుట్టు పక్కల లభించే కొన్ని పదార్థాలనే జుట్టు సంరక్షణ కోసం వాడేవారు. మరి మీ జుట్టు కూడా మోకాలు దాటి కిందకు ఉండాలంటే ఈ పద్ధతులు ఫాలో అవ్వండి.వేపాకులు: ఆయుర్వేదంలో వేప చెట్టు మొదలు నుంచి ఆకుల వరకూ ప్రతి దానికి ప్రాధాన్యత ఉంది. అందుకే చాలా మంది బామ్మలు తమ జుట్టు సంరక్షణకు వేపాకులు వినియోగిస్తుంటారు. వేపాకులు, వేపనూనె ఉపయోగించడం ద్వారా చుండ్రు, జుట్టు రాలే సమస్య నుంచి బయటపడవచ్చని చెబుతున్నారు. అందుకోసం కొన్ని వేపాకులను నీటిలో మరిగించి వడకట్టాలి. తక్కువ గాఢత కలిగిన షాంపూతో తలస్నానం చేసిన తర్వాత ఈ వేప నీటిని జుట్టుకు పట్టించాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే ఫలితం ఉంటుందని అంటున్నారు.కుంకుమపువ్వు: ఖరీదైన సుగంధ ద్రవ్యాల్లో కుంకుమపువ్వు ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది. దీనిలోని పోషకాలు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా జుట్టు రాలే సమస్యతో ఇబ్బందిపడుతున్నవారికి కుంకుమపువ్వు మంచి ఔషధం అని అంటున్నారు. అందుకోసం పాలలో కొద్దిగా కుంకుమ పువ్వు, లికోరైస్ పొడి వేసి మెత్తగా పేస్ట్ చేయాలి. ఈ పేస్ట్‌ను తలస్నానం చేసే ముందు అప్లై చేసి కొద్దిసేపటి తర్వాత వాష్ చేయాలి. ఇలా వారానికి రెండు సార్లు చేయాలంటున్నారు.తేనే: తేనె జుట్టుకు సహజ కండీషనర్గా పనిచేస్తుంది. ఇది జుట్టును మృదువుగా, మెరిసేలా చేస్తుంది. తేనెలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయని అంటున్నారు. అందుకోసం జుట్టును వాష్ చేసుకున్న తర్వాత తేనె, కొబ్బరి నూనె కలిపి కండీషనర్‌గా అప్లై చేయాలి. ఆ తర్వాత మరోసారి షాంపూతో వాష్ చేస్తే సరి అంటున్నారు.హెన్నా: చుండ్రును తగ్గించడంలో కీలక పాత్ర పోషించే హెన్నా, కేశాలకు సహజసిద్ధమైన రంగును అందించడంతో పాటు జుట్టును కండిషనింగ్ కూడా చేస్తుందని అంటున్నారు. అంతేకాకుండా ఇందులోని సహజసిద్ధమైన గుణాలు అందుకోసం హెన్నా పొడిని కొబ్బరి పాలలో కలిపి పేస్ట్‌లాగా చేయాలి. ఆ తర్వాత దానిని జుట్టుకు అప్లై చేసి ఆర్గానిక్ షాంపూతో వాష్ చేసుకుంటే మంచిదంటున్నారు. ఇదే విషయంలో ఎన్ఐహెచ్ వెబ్‌సైట్‌లో ప్రచురితమైంది.ఉసిరి: ఆమ్లాతో ఇమ్యూనిటీనే కాకుండా కేశారోగ్యం కూడా మెరుగుపడుతుందని నిపుణులు అంటున్నారు. అందుకోసం ఉసిరిని చిన్న ముక్కలుగా కట్ చేసి వాటి నుంచి రసం పిండాలి. ఉసిరి రసాన్ని ఫిల్టర్ చేసి, కాస్త నీరు కలిపిన మిశ్రమాన్ని తలకు పట్టించాలి. ఇలా రోజూ చేయడం వల్ల వెంట్రుకల కుదుళ్లు బలపడి జుట్టు త్వరగా ఎదుగుతుందని అంటున్నారు.పెరుగు: ఆరోగ్యానికి మేలు చేసే పెరుగు, జుట్టు పెరుగుదలకు సహాయపడుతుందని అంటున్నారు. అందుకోసం ఓ బౌల్‌లో కొద్దిగా పెరుగు, నిమ్మరసం, తేనే వేసి పేస్ట్‌లాగా చేసుకోవాలి. అనంతరం ఆ పేస్ట్‌ను జుట్టుకు అప్లై చేసి 20 నిమిషాల తర్వాత వాష్ చేసుకోవాలని అంటున్నారు. ఇలా వారానికి రెండు సార్లు పెడితే మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు.




# రాత్రిపూట చాలాసార్లు నిద్రలేస్తున్నారా?

**ఈ ట్రిప్స్ ట్రై చేస్తే బెటర్ అంటున్న నిపుణులు**



రోజుకు మనిషికి ఏడు నుంచి ఎనిమిది గంటల ప్రశాంతమైన నిద్ర కావాలని నిపుణులు చెబుతున్నారు. చాలామంది ఎనిమిది గంటలకు పైగా బెడ్ పైన ఉంటుంటారు. అయితే, వారు ప్రశాంతంగా నిద్రపోతున్నారనుకుంటే పొరపాటే! ఎంత తొందరగా బెడ్ పైకి వెళ్లినప్పటికీ ఎక్కువ సమయం దాకా నిద్రపట్టకపోవడం, ఒకవేళ నిద్రపోయినా రాత్రివేళ మధ్యమధ్యలో మెలకువ వస్తూ ఉంటుంది. ఇలా చాలా సార్లు మేల్కొనడం వల్ల నిద్ర సరిపోదు. ఫలితంగా రోజంతా డల్‌గా ఉంటారు. దీర్ఘకాలంలో ఇతర అనారోగ్య సమస్యలకూ కారణం అవుతుంది. మరి, ఈ పరిస్థితి కారణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.లేట్‌నైట్ స్క్రీన్ సెషన్స్ : చాలా మంది తమ మొబైల్ లేదా ల్యాప్ టాప్ లను ఎక్కువ సమయం చూస్తూ ఉంటారు. ఇది నిద్రకు ప్రధాన అంతరాయమని నిపుణులు పేర్కొంటున్నారు. ఎలక్ట్రానిక్ పరికరాల నుంచి, ముఖ్యంగా మొబైల్ స్క్రీన్ నుంచి బ్లూ లైటింగ్ విడుదలవుతూ ఉంటుంది. చీకట్లో కళ్లు బ్లూలైట్ కు గురైతే, మన మెదడు ఇంకా పగటిపూట ఉందనే భ్రమకు గురవుతుందట. దీంతో నిద్రపోవడం మరింత కష్టంగా మారుతుందట. ఈ సమస్యకు పరిష్కారంగా పడుకునే ముందు ఏదైనా మంచి పుస్తకం చదవడం అలవాటు చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తద్వారా నిద్రలేమికి చెక్ పెట్టవచ్చని సూచిస్తున్నారు. రాత్రి దినచర్య : నిద్రవేళకు ముందు విశ్రాంతినిచ్చే దినచర్యను పాటించడం వల్ల ఉపయోగం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఇంటికి వచ్చిన తర్వాత ఆఫీసు పని గురించి ఆలోచించకూడదు. నిద్రపోయే ముందు గోరు వెచ్చని నీటితో స్నానం చేయాలి. పడుకోవడానికి ముందు నచ్చిన పుస్తకం చదవాలి. మనసును ప్రశాంతంగా ఉంచుకునేందుకు ప్రయత్నించాలని సూచిస్తున్నారు. డిన్నర్ : మీరు లేట్ నైట్ డిన్నర్ చేసేవారైతే సాధ్యమైనంత త్వరగా ఆ అలవాటుకు ఫుల్ స్టాప్ పెట్టాలి. సాధ్యమైనంత వరకు సాయంత్రం 7 గంటల లోపు రాత్రి భోజనం ముగించాలని నిపుణులు సూచిస్తున్నారు. అలా కాకుండా బాగా రాత్రి తర్వాత డిన్నర్ చేస్తే జీర్ణసమస్యలు వస్తాయని చెబుతున్నారు. ఇవి నిద్రాభంగానికి కారణమవుతాయని అంటున్నారు. ఇంకా చక్కెర, కెఫిన్ అధికంగా ఉన్న ఆహారాలు తీసుకోవడం వల్ల కూడా నిద్ర డిస్ట్రబ్ అవుతుందని చెబుతున్నారు.శారీరక శ్రమ : లేడికి లేచిందే పరుగు అన్నట్టుగా.. ఉదయం లేవడం ఆలస్యం పరుగు పరుగున పనులకు వెళ్తుంటారు. తిరిగి రాత్రికి ఏ సమయంలోనో ఇంటికి రావడం పరిపాటిగా మారింది. ఈ కారణంగా చాలా మంది శారీరక శ్రమను నిర్లక్ష్యం చేస్తుంటారు. దీనివల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. అందులో నిద్ర సరిగా పట్టకపోవడం కూడా ఒకటని నిపుణులు చెబుతున్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర నాణ్యత మెరుగుపడుతుందని అధ్యయనాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. వ్యాయామం చేయని వారి కంటే, క్రమం తప్పకుండా చేసే వ్యక్తులు బాగా నిద్రపోతారని నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి.అపరిశుభ్రమైన గది : చాలా మంది తమ బెడ్ రూంలో వస్తువులను చిందరవందరగా ఉంచుకుంటారు. గది ఇలా ఉండటం వల్ల మనస్సు కూడా చిందరవందరగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. రాత్రివేళ ప్రశాంతమైన నిద్ర దూరం కావడానికి ఇది కూడా ఒక కారణంగా చెబుతున్నారు. ఇలా కాకుండా రాత్రంతా మీరు ప్రశాంతంగా నిద్రపోవాలంటే ఎక్కడి వస్తువులు అక్కడ పడేయకుండా నీట్ గా ఉంచుకోవాలని సూచిస్తున్నారు.అతిగా ఆలోచించడం : మీరు ఏ విషయం గురించైనా సరే అతిగా ఆలోచిస్తే నిద్రకు ఇబ్బంది కలుగుతుంది. ఇలా ఆలోచించడం వల్ల మెదడు మరింతగా మేల్కొని ఉంటుంది. కాబట్టి, ఓవర్ థికింగ్ తగ్గించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పాజిటివ్ థింకింగ్ అలవాటు చేసుకోవడం ద్వారా ఈ సమస్య నుంచి బయటపడొచ్చని చెబుతున్నారు. ఫలితం మీద కాకుండా చేసే పని మీద దృష్టిపెట్టి, సిన్సియర్‌గా పనిచేసుకుంటు పోవడం ద్వారా నెగెటివ్ మైండ్ సెట్ నుంచి బయట పడాలని సూచిస్తున్నారు.డైలీ రొటీన్ : ప్రతిరోజూ ఒకే సమయంలో పడుకోవడం, మేల్కొవడం అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇది మీ అంతర్గత గ డియారాన్ని నియంత్రించడంలో సహాయపడుతుందని చెబుతున్నారు. మొదట్లో కాస్త ఇబ్బందిగా ఉ న్నా, క్రమంగా అలవాటు అవుతుందని అంటున్నా రు. ఈ స్థిరత్వం క్రమంగా నాణ్యమైన నిద్రకు, మ రింత స్థిరమైన నిద్రకు దారితీస్తుందని చెబుతున్నారు.

# అరటిపండును ఎప్పుడు తినాలి?



* పరగడుపున తింటే ప్రమాదమా?
* అరటి పండుతో ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా? ఉదయం, సాయంత్రం ఎప్పుడు తినాలి?

సీజన్‌తో సంబంధం లేకుండా ఏడాది మొత్తం అందుబాటులో ఉండే అరటిపండు అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది. ముఖ్యంగా ధర తక్కువగా ఉండడం, రుచికరంగా, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉండడం వల్ల ఎక్కువ మంది తినేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. మరి అరటిపండును ఉదయం తినవచ్చా? రాతిపూట తింటే మంచిదా? అనే అనుమానాలు చాలామందిలో వస్తుంటాయి. ఈ నేపథ్యంలోనే వీటికి సమాధానాలు ఇప్పుడు తెలుసుకుందాం.

## ఉదయం లేదా సాయంత్రం తింటే బెటర్

అరటిపండ్లను ఉదయం లేదా సాయంత్రం తీసుకోవడం చాలా మంచిదని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం అల్పాహారం సమయంలో అరటిపండును తీసుకోవడం మరింత మంచిదని సూచిస్తున్నారు. ఉదయం ఇతర ఆహార పదార్థాలతో కలిపి తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందని వెల్లడిస్తున్నారు.
అయితే, రాత్రి పూట మాత్రం అరటిని తీసుకోవద్దని సలహా ఇస్తున్నారు. రాత్రిపూట జీవక్రియ అత్యల్పంగా ఉంటుందని.. ఇందులోని ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం నిద్రను నియంత్రించే సెరోటోనిన్ అనే పదార్థాన్ని ఉత్పత్తి చేస్తుందని వెల్లడిస్తున్నారు. అలాగే రాత్రి తింటే శ్లేష్మం ఉత్పత్తిని పెంచుతుందని.. అందుకే దగ్గు ఉన్నవారు రాత్రి తీసుకోకూడదని చెబుతున్నారు. అరటిపండును ఉదయం లేదా సాయంత్రం తీసుకుంటేనే ఎక్కువ లాభాల ఉంటాయని వివరిస్తున్నారు.

## పరగడుపున తినకూడదు

అయితే కొంతమంది పరగడుపున లేదా ఎలాంటి ఆహారం తీసుకోకముందు అరటిపండును తింటారు. అయితే, ఇలా తినడం మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. అరటిలో ఆమ్ల స్వభావం కలిగి ఉంటుందని.. ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల జీర్ణక్రియపై ఒత్తిడిని కలిగిస్తాయని వివరిస్తున్నారు. అందుకే ఇతర ఆహార పదార్థాలతో కలిపి తీసుకుంటే మంచిదని సలహా ఇస్తున్నారు.

## అరటిపండు వల్ల ఉపయోగాలెన్నో

అరటిపండులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, మెగ్నీషియం, అమినో యాసిడ్, ట్రిప్టోపాన్ గుణాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఇవి సెరోటోనిన్ అనే రసాయనాన్ని విడుదల చేసి... ఆందోళనను తగ్గించే యాంటీ డిప్రెసెంట్గా పనిచేస్తాయని వెల్లడిస్తున్నారు. బరువు తగ్గడం, గుండె, కిడ్నీ ఆరోగ్యం, జీర్ణక్రియను మెరుగుపర్చడంలో ఇవి ఎంతగానో సహాయపడతాయని తెలిపారు. ముఖ్యంగా బాగా పండిన అరటిపండులో స్టార్చ్ పూర్తిగా విరిగిపోయి తీపి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వీటిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తిని శరీరానికి అందుతుందని వెల్లడిస్తున్నారు.

# హార్ట్ పేషెంట్స్‌కు నడక మంచిదేనా?

**హార్ట్ పేషెంట్స్ కు నడక ఎంతో మేలు అంటున్న నిపుణులు**

**ఈ రోజుల్లో చాలా మంది ఒబెసిటీ, డయాబెటిస్, పీసీఓఎస్ వంటి పలు రకాల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. జీవనశైలి మార్పులు, శారీరక శ్రమ తగ్గడం వల్లే ఇలాంటి సమస్యలు చుట్టుముడుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే వీటికి దూరంగా ఉండడానికి చాలా మంది నడకను తమ దినచర్యలో భాగం చేసుకుంటున్నారు. ఇక గుండె జబ్బులతో బాధపడుతున్న వారికి నడకకు మించిన వ్యాయామం మరొకటి లేదంటారు నిపుణులు. రోజు ఉదయమో, సాయంత్రమో ఎప్పుడూ వీలు చిక్కితే అప్పుడు కనీసం ఒక అరగంట వాకింగ్ చేస్తే హృద్రోగులు తమ ఆరోగ్యాన్ని నియంత్రణలో ఉంచుకోవచ్చున్ని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే గుండె జబ్బు బాధితులకు నడక ఎందుకు మంచిదో, దీంతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం?**

మందులు, ఆహారంతో పాటు : వాకింగ్ చాలా తేలిక, చవకైన, అందరికి అందుబాటులో ఉండే వ్యాయామం. దీన్ని ఎవరైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా చేసుకోవచ్చు. ఇప్పటికే గుండె జబ్బులతో బాధపడుతున్న వారికి మరీ మంచిదని డాక్టర్లు అంటున్నారు. గుండె జబ్బు బారిన పడిన వారిలో చాలా మంది వ్యాయామానికి దూరం అవుతూ ఉంటారు. మందులు, ఆహారపరమైన జాగ్రత్తలతోనే సరిపెట్టుకుంటున్నారు. వ్యాయామం చేస్తే అలసిపోతామని, గుండెపై భారం పడుతుందని అనుకుంటున్నారు. దీంతో పాటు గుండె దడ వస్తుందని, నీరసం ముంచుకు వస్తుందని ఇలా అనేక సందేహాలతో వ్యాయామన్ని ఆపివేస్తుంటారు. కానీ గుండె సంబంధిత వారికి నడక దివ్యఔషధమని డాక్టర్లు చెబుతున్నారు.


'హార్ట్ పేషెంట్లు వాకింగ్ చేయడం బెస్ట్ అని చెబుతుంటాం. గుండెను హెల్దీగా ఉంచడానికి మనం దానిపై మీద ఒత్తిడి పెడుతున్నామా లేదా అనేది చూడాలి. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే హర్ట్ రేటు సాధారణంగా ఉండేలా చూసుకోవాలి. వాకింగ్ వల్ల గుండె బలపడడమే కాకుండా రక్త ప్రసరణ కూడా సజావుగా సాగుతుంది. హర్ట్ రేటును పెంచే ఏ చర్య అయినా గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. వాకింగ్ చేసినప్పుడు కొంత మందికి ఛాతిలో నొప్పి రావడం, అయాసం, కళ్లు తిరగడం లాంటి సమస్యలు వస్తే ఆపేడం మంచిది

డాక్టర్ ప్రణీత్ పొలమూరి,కార్డియాలజిస్ట్

నడకతో బోలెడన్ని లాభాలు : గుండె జబ్బుతో బాధపడుతున్న వారికి నడక మంచి వ్యాయామమని, దీని వల్ల అనేక ప్రయోజనాలు కలిగి ఉన్నాయని డాక్టర్ ప్రణీత్ పొలమూరి తెలిపారు. వాకింగ్ వల్ల గుండె వేగం, శ్వాసరేటు పెరిగేలా చేసి, రక్తంలో ఆక్సిన్ స్థాయిని పెంచుతుందని చెబుతున్నారు. ఫలితంగా గుండె, ఊపిరితిత్తులు బలోపేతమవుతాయని వెల్లడించారు. నడకను ఒక వ్యాయామంగా సాధన చేయడం వల్ల అధిక రక్తపోటు తగ్గడంతో పాటు, రక్తంలో గ్లూకోజ్ అదుపులో ఉంటుందని వివరించారు. నడకతో కొలెస్ట్రాల్ తగ్గడంతో పాటు కండరాల సామర్థ్యం మెరుగవుతుందని పేర్కొన్నారు.

తక్కువ వేగంతో ఎక్కువ దూరం : గుండెను ఆరోగ్యంగా ఉంచుకునేందుకు ఒకవైపు మందులు, మరోవైపు ఆహార నియమాలు పాటించాల్సిందని డా. ప్రణీత్ పొలమూరి పేర్కొన్నారు. ఈ జాగ్రత్తలతో పాటు రోజూ కాస్త నడవడం కూడా అవసరమే అని వైద్యులు తెలిపారు. గుండె జబ్బులతో బాధపడేవారు ఎక్కువ వేగంతో తక్కువ దూరం నడవడం కంటే, తక్కువ వేగంతో ఎక్కువ దూరం నడవడం మేలని వైద్యులు సూచిస్తున్నారు. కడుపు నిండా ఆహారం తీసుకొని వాకింగ్ చేయడం హృద్రోగులకు అంత మంచిది కాదని డాక్టర్లు సలహా ఇస్తున్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి : వాకింగ్ చేసేటప్పుడు హృద్రోగులు తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. పాలిస్టర్స్ దుస్తులు చెమటను బయటకు పోనియావని, అందుకే నడిచేటప్పుడు ఇలాంటి దుస్తులు ధరించకూడదని సలహా ఇస్తున్నారు. మొదటి 5 నిమిషాలు చాలా నెమ్మదిగా నడవాలని,. దీంతో శరీరం వ్యాయామం చేయడానికి చాలా అనువుగా తయారవుతుందన్నారు. ఇలా కాకుండా ఒకసారి వేగంగా నడవడం మొదలు పెడితే కండరాలు పెట్టేడం, కీళ్లు నొప్పులు ఇబ్బంది పెడతాయని హెచ్చరిస్తున్నారు. మొదట నడకను నినాదంగా మొదలు పెట్టిన తరువాత వేగం పెంచుకుంటూ పోవాలని, ఒకసారి వేగం పెంచిన తరవాత నెమ్మదిగా తగ్గించుకుంటూ పోవాలని తెలిపారు. ఇలా ఒకేసారి నడక వేగాన్ని తగ్గిస్తే తలతిరగడం లాంటి సమస్యలు ఎదురవుతాయని వివరిస్తున్నారు.





# హాట్ సమ్మర్‌లో కూల్ కూల్ డ్రింక్స్ ఇవి తాగితే డీహైడ్రేషన్‌కు చెక్!

ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందాలనుకుంటున్నారా? ఇవి ట్రై చేస్తే బెటర్ అంటున్న నిపుణులు

భానుడి ప్రతాపం రోజురోజుకీ పెరిగిపోతుంది. సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు అడుగు బయట పెట్టాలంటే ప్రజలు జంకుతున్నారు. ఈ నేపథ్యంలోనే తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినవారు ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందటానికి రకారకాల పండ్ల రసాలు తాగుతుంటారు. అయితే ప్రస్తుతం మండుతున్న ఎండలను ఎదుర్కోవడానికి, తక్షణ శక్తిని పొందేందుకు ఈ పానీయాలను ట్రై చేయండి!

తక్షణ శక్తి : ఎండలో బయటకు వెళ్లి ఇంటికి వచ్చిన తరువాత ఎన్ని నీళ్లు తాగిన దప్పిక తీరదు. ఇలాంటి సమయంలో ఎండవేడి నుంచి ఉపశమనం పొందలన్నా, తక్షణ శక్తి కావాలన్నా పెరుగులో కొద్దిగా జీలకర్ర, కొత్తిమీర తరుగు, పుదీనా కలిపి మజ్జిగ చేసి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

శరీరానికి చలవ : ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు శరీరానికి చలవ అందించేందుకు సబ్జా గింజలు ఎంతగానో తోడ్పడతాయట. సబ్జాల ద్వారా చల్లదనమే కాకుండా మరెన్నో ఆరోగ్యపరమైన లాభాలు ఉన్నాయని అంటున్నారు. మండుతున్న ఎండలు కారణంగా బాడీ డీ హైడ్రేషన్‌కు గురి అవుతుంది. దాన్ని నుంచి ఉపశమనం పొందాలంటే సబ్జా గింజలను నానబెట్టిన నీళ్లల్లో తేనె, నిమ్మరసం కలిపి తీసుకుంటే శరీరానికి చలవ చేసి బాడీ డీహైడ్రేషన్‌కు గురి కాకుండా ఉంటుందని తెలిపారు.

సబ్జా నీరు.

వడదెబ్బ తగలకుండా: ముఖ్యంగా ఎండలో ఎక్కువసేపు తిరిగితే వడదెబ్బ తాకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీని బారిన పడకుండా ఉండాలంటే శరీరానికి అధిక మోతాదులో ఎలక్ట్రోలైట్ల కలిగి ఉన్న కొబ్బరి నీళ్లు తాగాలని అంటున్నారు. వీటిలో ఉండే మెగ్నీషియం, సోడియం వడదెబ్బ నుంచి తట్టుకోవడానికి కావాల్సిన శక్తిని సమకూరుస్తాయి.

వేడిమి నుంచి రక్షణ : ఎండాకాలంలో చల్లచల్లగా పండ్ల రసాలు తాగుతూ ఉంటాం. మామిడి, కర్బూజ, ద్రాక్ష, యాపిల్, అరటి, సపోటా లాంటి రకరకాల పండ్లను అప్పటికప్పుడు జ్యూస్ చేసుకుంటూ ఉంటారు. పండ్ల రసాలు శక్తిని అందించడంతో పాటు ఎండ వేడిమి నుంచి తట్టుకునేందుకు సాయపడతాయని అంటున్నారు. చక్కెర లేకుండా చేసిన జ్యూస్‌లను తీసుకోవడం ఉత్తమమని సూచిస్తున్నారు.

జ్యూస్

శరీరం చల్లబడేలా : ఇంకా లస్సీ తాగడం వల్ల శరీరాన్ని వేగంగా చల్లబరుస్తుందని అంటున్నారు. తేనె, జీలకర్ర, యాలకులు కలిపి చిలికిన లస్సీని తీసుకుంటే ఎండ వల్ల కలిగే ఇబ్బంది తగ్గుతుందని చెబుతున్నారు.

నిమ్మ షర్బత్ : రోగనిరోధక శక్తిని వేగంగా పెంచి తక్షణ శక్తిని అందించే నిమ్మకాయను తేనె కలిపి తీసుకోవాలి. దీంట్లో నానబెట్టిన సబ్జా గింజలనూ కలపొచ్చు. ఈ షర్బత్ వడదెబ్బ నుంచి సంరక్షిస్తుంది. అంతే కాకుండా శరీరంలో వేడిని తగ్గించడానికి లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. నిమ్మకాయ నీటిని రోజు తాగడం వల్ల బాడీ ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉండటంతో పాటు హనికరమైన టాక్సిన్ల నుంచి కూడా తప్పించుకోవచ్చు.

నిమ్మ షర్బత్

పుల్లగా తియ్యగా : పచ్చి మామిడిని ఉడకబెట్టి రసం తీసి పంచదార, జీలకర్ర, నల్ల ఉప్పు, పుదీనా కలిపి పానీయం తయారు చేస్తారు. ఇది పుల్లగా తియ్యగా ఉంటుందని.. పంచదార ఇష్టం లేని వారు తేనె వాడొచ్చని సూచిస్తున్నారు.



# మాతృత్వాన్ని ఆస్వాదించాలంటే..

'జెన్‌జెడ్' అంటేనే.. హడావుడి జీవితం! అస్తవ్యస్తమైన జీవన విధానం! ఉద్యోగాల్లో నైట్ షిఫ్టు.. అర్ధరాత్రి పార్టీలు.. నిద్రలేని రాత్రులు.. అన్నీ కలిసి ఈ తరానికి శాపంగా మారుతున్నాయి. వారిని సంతానానికి దూరం చేస్తున్నాయి. ఈ క్రమంలో.. నేటి యువతరం జీవనశైలిలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉన్నది.



### ఆలస్యం.. విషం!

సంతానోత్పత్తిలో వయసుదే కీలక పాత్ర! కానీ, ఉన్నత చదువులు, ఉద్యోగ లక్ష్యాలు.. ఇలా అనేక కారణాలతో 'జెన్‌జెడ్'లో చాలామంది పెళ్లిని, ఆ తర్వాత పిల్లల్ని వాయిదా వేస్తున్నారు. అయితే, ఒక నిర్దిష్ట వయసు తర్వాత సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గుతూ వస్తుంది. మహిళల్లో 35 ఏళ్లు దాటితే.. ఆకస్మిక గర్భస్రావాలు, ఇతర సమస్యలు, పిల్లల్లో జన్యుపరమైన రుగ్మతలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇలాంటివారు ముందుగానే ఆధునిక పద్ధతుల్లో అండాలను సంరక్షించుకోవాల్సిందే!

### అధిక బరువుతో అనర్థం!

నేటి తీరికలేని జీవనశైలితో చాలామంది ఊబకాయం బారినపడుతున్నారు. మరికొందరు సైజ్ జీరో అంటూ.. కడుపు కట్టుకొని సన్నబడిపోతున్నారు. ఈ రెండూ సంతాన సాఫల్యతపై దుష్ప్రభావం చూపేవే! తక్కువ బరువు.. అండాశయాల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. నెలలు నిండకుండానే ప్రసవమయ్యే ప్రమాదం ఉంటుంది. ఇక ఎక్కువ బరువుంటే.. రుతుచక్రం దెబ్బతింటుంది. గర్భస్రావం అయ్యే అవకాశం ఉంటుంది. సంతాన సాఫల్యత కోసం బరువును అదుపులో ఉంచుకోవాల్సిందే!

### ఆహారం.. హాహాకారం!

ఇంటివంట అంతగా రుచించని తరం. 'టిఫిన్ బాక్స్' అంటేనే.. అదేదో వింత వస్తువు అన్నట్టు చూసే జనం. బయటికెళ్లారంటే.. బయటి ఫుడ్ తినాల్సిందే అనేరకం! కానీ, జంక్‌ఫుడ్లో ఉండే చెడు కొవ్వులు.. మహిళల రుతుచక్రానికి అంతరాయం కలిగిస్తాయి. పునరుత్పత్తి హార్మోన్లపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి. అయితే, సంతానోత్పత్తి మెరుగుపడాలంటే.. ఆహారంలో తృణధాన్యాలు, చేపలు, కూరగాయలను భాగం చేసుకోవాల్సిందే!

### నిద్రాభంగం!

ఉద్యోగులకు నైట్ షిఫ్టు, యువతకు లేట్‌నైట్ పార్టీలు.. కారణాలు ఏవైతేనేం, ఈతరం కుర్రకారుకి రాత్రినిద్ర కరువైపోతున్నది. నిద్రలేమి.. సంతానోత్పత్తిపై దుష్ప్రభావం చూపుతుంది. హార్మోన్ల అసమతుల్యతకు దారితీసి.. వంధ్యత్వానికి కారణం అవుతున్నది. మెరుగైన సంతానం కావాలంటే.. ప్రతిరోజూ 7 నుంచి 8 గంటల నిద్రపోవాల్సిందే!

### ఇతర అలవాట్లూ..

పొగతాగడం వల్ల ఆడవాళ్లలో సంతానోత్పత్తి సామర్థ్యం తగ్గుతుంది. ఎక్కువగా కాఫీలు తాగినా.. పునరుత్పత్తి వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. రోజుకు 100 ఎంజీ కంటే ఎక్కువగా కెఫీన్ తీసుకునేవారికి గర్భస్రావం అయ్యే అవకాశం ఉంటుందని పలు అధ్యయనాల్లో తేలింది.


ఇక ధూమపానం చేసే మహిళల్లో అండాశయ నిల్వలు తగ్గుతాయి. మానసిక, శారీరక ఒత్తిడితోపాటు వాతావరణ కాలుష్యం, సెల్ఫోన్ల అతివాడకం కూడా.. సంతానోత్పత్తిపై ప్రభావం చూపుతుందని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పండంటి బిడ్డను పొందాలంటే.. ఈ అలవాట్లను దూరం పెట్టాల్సిందే!

# నీళ్లు మాత్రమే సరిపోవు

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. సూర్యతాపానికి శరీరంలో ఉన్న నీళ్లు అమాంతం హరించుకుపోతాయి. తగినన్ని నీళ్లు తాగకపోతే డీహైడ్రేషన్ కారణంగా ఆరోగ్యంపై దుష్ప్రభావం పడే ప్రమాదం ఉంటుంది. చాలామందికి నీళ్లు తగినన్ని తాగాలనే విషయం తెలుసు. దీంతో దాహంగా అనిపించిన వెంటనే నీళ్లు తాగేస్తుంటారు. కానీ, పోషకాహార నిపుణుల అభిప్రాయంలో బాగా దాహంగా ఉన్నప్పుడు నీళ్లు తాగడం ఒక్కటి మాత్రమే సరిపోదట. ఇక శరీరంలో నీటి శాతం బాగా పడిపోయినప్పుడు దాహంగా అనిపిస్తుంది. డీహైడ్రేషన్ అంటే ఇదే! దీని కారణంగా తలనొప్పి, కండరాలు పట్టేయడం (మజిల్ క్రాంప్స్), మగత, బ్రెయిన్ ఫాగ్ (తల తిప్పడం), పని చేసే శక్తి తగ్గడం లాంటివి తలెత్తుతాయి. కాబట్టి శరీరం తగినంత హైడ్రేటెడ్గా ఉండాలంటే కొన్ని చిట్కాలను పాటించాలి.

పొద్దున నిద్ర లేవగానే నీళ్లు తాగాలి. రాత్రంతా నిద్రిస్తాం కాబట్టి, ఇలా చేయడం వల్ల శరీరం మళ్లీ రీహైడ్రేట్ అయిపోతుంది. తాజాగా అనిపిస్తుంది.రోజుకు దాదాపు 12 నుంచి 15 గ్లాసుల నీళ్లు తాగే ప్రయత్నం చేయాలి. దీనికోసం హెచ్చరించడానికి అలారం లాంటిది ఏర్పాటు చేసుకుంటే మంచిది.నీళ్లకు అదనంగా కీరదోస, సెలెరీ (కొత్తిమీరను పోలిన ఆకు), పుచ్చపండు లాంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి.మూత్రం రంగును గమనిస్తూ ఉండాలి. శరీరంలో హైడ్రేషన్ స్థాయులకు సంబంధించి ఇది ఓ సంకేతంలా పని చేస్తుంది.మూత్రం లేత పసుపు రంగులో కానీ, స్వచ్ఛంగా కానీ ఉంటే శరీరంలో తగినంత హైడ్రేషన్ ఉన్నట్టు. గాఢమైన పసుపు, నారింజ రంగులో ఉంటే డీహైడ్రేషన్గా పరిగణించాలి.ఇక శరీరంలో తగినంత హైడ్రేషన్ కోసం తాగే నీళ్లలో కరిగిపోయే ఎలక్ట్రోలైట్ ఎఫర్వెసెంట్ గోలీలు వేసుకోవచ్చు. అయితే, వీటిని వాడటానికి ముందు డాక్టర్ సలహా తప్పనిసరి.

ఇవీ& ప్రయోజనాలుశరీరాన్ని హైడ్రేటెడ్గా ఉంచుకోవడం వల్ల ఎన్నో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.తగినంత హైడ్రేషన్ ఉంటే చక్కెర మీదకు నాలుక గుంజదు. దీంతో బరువు పెరిగే ప్రమాదం తగ్గుతుంది.జ్ఞాపకశక్తి సామర్థ్యం పెరుగుతుంది.ఆందోళన అదుపులో ఉంటుంది.మూత్ర సంబంధ ఇన్ఫెక్షన్లు, కిడ్నీల్లో రాళ్ల సమస్యను నివారిస్తుంది.మలబద్ధకాన్ని నివారించడంలో ఉపకరిస్తుంది.అందువల్ల ఒక్క దాహం తీర్చుకోవడం గురించి మాత్రమే ఆలోచించకుండా మీ శరీర, మానసిక ఆరోగ్యానికి తగినన్ని పోషకాలు అందించడం పైనా మనసు పెట్టాలి.



# పొట్ట చెత్తబుట్ట కాదు.. నిర్లక్ష్యం చేస్తే వ్యాధులు దాడిచేస్తాయ్!

మీ పొట్ట చెత్తబుట్ట కాదు. అడ్డమైన చెత్త పదార్థాలతో దాన్ని నింపేయకండి. అది ఒక దేవాలయం లాంటిది. బతుకు చక్రం నడవడానికి కావాల్సిన శక్తి అక్కడ ఉత్పత్తి అవుతుంది. ఆ రహస్యాన్ని అర్థం చేసుకోండి. దాని ప్రయోజనాలను గుర్తించండి. ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేశారంటే వ్యాధులు దాడిచేస్తాయి. అప్పుడు మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుర్గతి పడుతుంది. అందుకే.. 'ఏం తింటున్నాం? ఎంత తింటున్నాం' అన్న స్పృహతో ఉండాలి. మన పెద్దలు చెప్పిన ఆహార నియమాలను పాటించాలి. పౌష్టికాహార నిపుణుల సూచనలతో ముందుకు సాగాలి. జీవిత రథయాత్ర సాఫీగా సాగిపోవడానికి అనుసరించాల్సిన ఆహార నియమాల గురించి అవగాహన ఉండాలి.

డా. పార్థసారథి చిరువోలు

దీపూ, ఎలా ఉన్నావు?

బానే ఉన్నాను డాక్టర్.

నేను చెప్పినట్టు చేశావా? ఉదయం నాలుగు చపాతీలు, సాయంత్రం నాలుగు చపాతీలు తీసుకోమన్నాను. తీసుకున్నావా? అలాగే తాజా పండ్ల రసం ఒక గ్లాసు తీసుకోమన్నాను. దాంతోపాటు రోజుకు కనీసం నాలుగు లీటర్ల నీళ్లు మరిచిపోకుండా తాగమన్నాను. నేను చెప్పిన ఆరోగ్యసూత్రాలను పాటించావా?

ఆ.. పాటించాను డాక్టర్...

వారం దాటిందనుకుంటాను. నువ్వు ఏమైనా బరువు తగ్గావా?

లేదు డాక్టర్..

అదేంటి?

లేదు డాక్టర్. మరి కాస్త పెరిగాను. ఇప్పుడు నేను.. తను పెరిగిన బరువు గురించి చెప్పింది దీపు.

అదెలా? చాలామందికి ఇదే సిఫారసు చేశాను. మంచి రిజల్ట్తో తిరిగి వచ్చారు. ఇంతకూ నేను చెప్పిన ప్రణాళికను అమలుచేశావా?

ఆ డాక్టర్& ఉదయం నాలుగు చపాతీలు, రాత్రి నాలుగు చపాతీలు తీసుకోమన్నారు. దానితో లంచ్కి ముందు ఒకసారి, డిన్నర్ తర్వాత ఇంకోసారి తీసుకున్నాను. స్విగ్గీలో ఆర్డర్ పెట్టాను. టైమ్కి వచ్చేసేవి.

ఈ మాటలకు స్పృహ తప్పి పడిపోవటం డాక్టర్ వంతయ్యింది.

ఇది సరదాకు అల్లిన కథయినా చాలామంది వ్యక్తులు ఇలాగే ప్రవర్తిస్తున్నారు. తగిన ఆహార నియమాలను పాటించటం లేదు. శరీరాన్ని క్రమబద్ధంగా ఉంచుకోవటం లేదు. డైటింగ్లు, ఉపవాసాలు అంటున్నారు. అవైనా సరిగ్గా చేస్తున్నారా అంటే సంతృప్తికరమైన సమాధానం కనిపించదు.

ప్రజలు తమ వ్యక్తిగత అభిరుచుల మేరకు వివిధ ఆహారాలను ఇష్టపడతారు. కొంతమంది రోజువారీ ఆహారాన్ని ఎక్కువ తీసుకుంటే, మరికొంతమంది ఆహారం తక్కువ తీసుకుని చిరుతిళ్లు ఎక్కువ తింటారు. బరువు పెరిగిపోతామన్న భయంతో ముద్ద ముద్ద లెక్కపెట్టుకుని తినే వాళ్లూ ఉంటారు. కొంతమంది గిర్నీలో మాదిరిగా నోట్లో ఏదో ఒకటి వేసుకుని ఎప్పుడూ నములుతూ కనిపిస్తారు. తినే పదార్థం ఏమిటనే అంశంపైన వాళ్లకు పెద్దగా పట్టింపు ఉండదు.

కానీ, ఎవరైనా తాము తినే పదార్థాన్ని ఎంచుకోవటంలోనూ, దాన్ని సరిగ్గా తినటంలోనూ ఓ పద్ధతిని, మర్యాదని పాటిస్తే ఆరోగ్యానికి పూచీ లభిస్తుంది.

ఎంత తింటున్నామనే కంటే ఏం తింటున్నామనేది ముఖ్యం. ఇది నిపుణులు మనకు చేస్తున్న సూచన కాదు. హెచ్చరిక! కొంతమంది జీవించటానికి తింటే, తినటం కోసమే జీవించే వాళ్లు ఉన్నారు. కొంతమంది ఏది తిన్నా బాగా ఇష్టంగా తింటారు. దాంతో అది వారికి బాగా వంటపడుతుంది. రకరకాల హోటళ్లు, రెస్టారెంట్లతో మార్కెట్లో కొత్త కొత్త రుచులు ప్రవేశిస్తున్నాయి. ఇందులో ఆరోగ్యానికి మేలుచేసే వాటికంటే రకరకాల మసాలాలతో కూడి ఆరోగ్యానికి చేటు చేసేవే ఎక్కువ. ఈ మధ్య కాలంలో యూట్యూబర్లు రకరకాల ఆహార పదార్థాలపై విశ్లేషణలు చేస్తూ ప్రజల జిహ్వాకు సవాలు విసురుతున్నారు.

### చిన్న చిన్న భోజనాలు

శరీరం సమతుల్యంగా ఉండటానికి అందులో కార్బొహైడ్రేట్లు, కొవ్వులు, ప్రొటీన్లు, మినరల్స్, లవణాలు, విటమిన్లు అనే ఐదు భాగాలు సరైన మొత్తంలో ఉండాలి. ఒక వ్యక్తి ఎంత ఆహారం తీసుకోవాలనేది ఆ వ్యక్తి బరువు, ఎత్తు, జెండర్, అతను చేసే పనిపైన ఆధారపడి ఉంటుంది. శారీరక శ్రమ చేసేవాళ్లు కొంచెం అధికంగా ఆహారం తీసుకుంటారు. సాధారణమైన అంచనాల ప్రకారం రోజూ పురుషులు 2,500 క్యాలరీలు, స్త్రీలు 2,000 క్యాలరీలు, పిల్లలు 1200 నుంచి 1400 క్యాలరీల ఆహారం తీసుకోవాలి. ఒకేసారి భారీగా తినటం కంటే చిన్న చిన్న భోజనాలు రోజులో ఎక్కువసార్లు తినటం వల్ల శరీరంలో కొవ్వు పెరగకుండా ఉంటుంది. అలాగే మధ్యాహ్నం, రాత్రి భోజనాల మధ్య ఆరుగంటల విరామం ఉండేలా చూసుకోవాలి. ఇలా చేయటం వల్ల ఆహారం జీర్ణం కావటానికి తగినంత సమయం దొరుకుతుంది.

### సంప్రదాయ విధానాలు

గతంలో ఆహారం తినటానికి అరటి ఆకులను, తామర ఆకులను, మోదుగు ఆకులను వాడేవాళ్లు. ఈ ఆకుల్లో తినటం వల్ల అవి పరోక్షంగా లాలాజాలాన్ని ఉత్పత్తి చేసేవి. ఫలితంగా జీర్ణక్రియ వృద్ధి అయ్యేది. అలాగే ఇప్పటి మాదిరిగా డైనింగ్ టేబుల్ మీద కూర్చుని భోజనం చేయటం ఉండేది కాదు. అందరూ హాయిగా నేల మీద కూర్చుని భోజనం చేసేవాళ్లు. దీనివల్ల పొట్టలో మూడింట రెండు వంతుల భాగం వంగుతుంది. ఫలితంగా మన ఉదరం నాలుగు లీటర్ల నీటిని తనలో ఇముడ్చుకోగలుగుతుంది. ఉష్ణగతికశాస్త్రం.. అంటే లా ఆఫ్ థెర్మోడైనమిక్స్ ఇక్కడ పనిచేస్తుంది. అది అద్భుతాలను చేస్తుంది. దానివల్ల కొవ్వు దూరమవుతుంది. ఊబకాయం తగ్గుతుంది. కాబట్టి, పద్మాసనం వేసుకుని భోజనం చేయాలి.



### ఏడు తెల్లటి పదార్థాలకు దూరం

రకరకాల కాయగూరలతో ఆహారాన్ని రంగుల మయంగా చేసుకోవాలి. అన్నట్టు ఏడు రకాలైన తెల్లటి పదార్థాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మనం దూరం పెట్టాల్సిన ఆ ఏడు తెల్లటి పదార్థాలు ఏవంటే.. చక్కెర, ఉప్పు, పాస్తా, మైదా, చక్కెరలు జోడించిన పాల పదార్థాలు, బాగా మరపట్టిన బియ్యం, ఆలుగడ్డ చిప్స్. ప్రముఖ క్రీడాకారులు, సినిమా నటులు, ఇతర సెలబ్రిటీలు ఎక్కువ కార్బొహైడ్రేట్లు కలిగిన పాలిష్డ్ బియ్యానికి దూరంగా ఉంటారు. ఉదాహరణకు ప్రముఖ క్రికెటర్ విరాట్ కోహ్లీ ఎక్కువగా కూరగాయలు, కినోవా, పాలకూర ఉన్న ఆహారం తింటాడు. ఉడికించి, ఆవిరిలో వండిన మిరియాలపొడి, ఉప్పు, నిమ్మరసంతో కూడిన ఆహారం ఎక్కువగా తింటాడు.

### మొలకలు మంచివేనా?

గోధుమలు, మక్కజొన్న, రాగి, ఇతర రకాల పప్పులు, తృణధాన్యాలు, బార్లీ, పెసర, శనగ, పల్లీ, బటానీ, సోయాబీన్ వంటి వాటిని మొలకలుగా ఉపయోగించుకోవచ్చు. ఆల్ఫాల్ఫాను మొలకలన్నిటిలో రారాజుగా చెప్పుకోవచ్చు. ఇందులో అత్యధిక స్థాయిలో ఖనిజాలు, ఎ, బి, సి, ఇ, కె విటమిన్లు, అమైనో ఆమ్లాలు ఉంటాయి. మొలకలు తయారు చేసుకోవడం చాలా సులువైన ప్రక్రియ. మనం ఎంచుకున్న గింజలను శుభ్రమైన నీరున్న పాత్రలో నానబెట్టాలి. తగినంత గాలి పోయే విధంగా ఏర్పాటుచేసి మూతపెట్టాలి. దాదాపు 8 నుంచి 12 గంటల తర్వాత, నీటిని మొత్తం తొలగించాలి. అంతే మొలకలు సిద్ధం. పోషక విలువలు యథాతథంగా అందాలంటే మొలకలను పచ్చిగానే తీసుకోవాలి.

### రోజుల్లో కిలోలు కరుగుతాయా?

పదిహేను రోజుల్లో 2 నుంచి 5 కిలోల బరువు తగ్గే చిట్కా ఉంది. 'ఇది శాస్త్రీయమా? ఆయుర్వేదం లేదా అలోపతి వైద్యవిధానాలు సిఫారసు చేశాయా?' అనే ప్రశ్నలు తలెత్తడం సహజం. అయితే, దీని వెనక ప్రాచీన భారతీయ సంప్రదాయ రుజువులు ఉన్నాయి. కొన్ని తరాల వారు దాన్ని ఆచరించి మంచి ఫలితాలను అందుకున్నారు. అవసరమైన వాళ్లు ప్రయత్నించి చూడొచ్చు. ప్రకృతి మనకు 32 దంతాల అమరికను ఊరకే ఇవ్వలేదు. కానీ, మనం దాని ప్రయోజనాన్ని విస్మరిస్తున్నాం. జంతువులా ఆహారాన్ని గబుక్కున మింగేస్తున్నాం. దానివల్ల అది అరగటానికి ఎక్కువ శక్తిని వెచ్చిస్తున్నాం. జంతువులకు నెమరువేసుకునే వెసులుబాటు ఉంది. మనుషులకు ఆ సౌలభ్యం లేదు. కానీ ఆహారాన్ని బాగా నమిలి తింటే అది బరువు తగ్గటానికి ఉపకరించే ప్రక్రియగా మారుతుంది. మీరు నోట్లో పెట్టుకునే ప్రతి ముద్దనూ దవడలకు రెండు వైపులకీ తీసికెళ్లి 32 సార్లు నమలాలి. ఆ తర్వాతే ఆహారాన్ని ఒక్క గుటకలో మింగేయాలి.

### ఊబకాయం తగ్గించుకోవచ్చా?

మనం తినే ఆహారంపైన పరిమితి విధించుకునే సందర్భంలో మన మనసు దానికి అంగీకరించదు. అయితే, మన బుద్ధి పూర్తిగా సహకరించకపోతే మనం పనీ చేయలేం. అందుకే చాలామంది బరువు తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరుగుతారు. కొన్ని సందర్భాల్లో మునుపటి కంటే ఎక్కువ కొవ్వు వాళ్లలో చేరుతుంది. అందుకే మన స్ఫూర్తిగా ఆహార నియంత్రణ పాటించటానికి సిద్ధం కావాలి. డైటింగ్ చేస్తున్న సమయంలో మనసులో ఆయా ఆహారపదార్థాల గురించిన చింతనను పక్కన పెట్టాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని గుర్తించాలి.

### ఎలాంటివి తినాలి?

గతంలో అతిథులను ఇంటికి ఆహ్వానించినప్పుడు వారికి షడ్రసోపేతమైన విందు ఇచ్చామని చెప్పుకొనేవారు. అంటే, షడ్రుచులతో కూడిన భోజనం వారికి అందించారని దీని అర్థం. అసలు షడ్రుచులు అంటే ఏమిటి? తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటువు), చేదు (తిక్తం), వగరు (కషాయం). తరతరాలుగా ఆయుర్వేద నిపుణులు పోషకవిలువలను కాపాడుకునేలా ఆహారపదార్థాలను స్వీకరించాలని, జీర్ణప్రక్రియని ఉత్తేజపరిచేలా శిక్షణ ఇవ్వాలని చెబుతూ వస్తున్నారు. అందుకు వారంలో కనీసం ఒక రోజైనా మీ భోజనంలో ఈ ఆరు రుచులు ఉండేలా చూసుకోవాలి.

ఈ ఆరు రుచులు అదనంగా ఉండే వాత, కఫ, పిత్తాలను తొలగించటానికి పరిష్కారం చూపుతాయి. ప్రతి మనిషి శరీరం వాత, కఫ, పిత్తాల సమాహారం. కాబట్టి, మీ శరీర తత్వానికి అనుగుణంగా ఆహారంలో మార్పులు చేసుకోవాలి.

### 32 సార్లు నమిలితే&

దవడలు రెండు వైపులా ఆహారాన్ని నములుతున్నప్పుడు, ఎడమ భాగం మెదడులో కుడివైపుని, కుడి భాగం మెదడులో ఎడమవైపుని చైతన్యపరుస్తాయి. అంటే.. మెదడు రెండు వైపులా చైతన్యానికి గురవుతుంది. మరే సందర్భంలోనూ ఇది సాధ్యం కాదు. 32 సార్లు నమలకుండా ఏ ఒక్క చిన్న భాగం లోపలకు వెళ్లకూడదన్న విధానం వల్ల మొత్తం ఆహారం అంతా గుజ్జు మాదిరిగా తయారవుతుంది. దానికి లాలాజలం కూడా జత కూడుతుంది. లాలాజలంలో జీర్ణశక్తిని పెంచే 'టయలిన్' అనే ఎంజైమ్ ఉంటుంది. ఇలా చేయడం వల్ల మనకు తెలియకుండానే తిన్న ఆహారం 30 శాతానికి వచ్చేస్తుంది. దాంతోపాటు 200 మిల్లీ లీటర్ల లాలాజలంతో కూడి ఆహారం పొట్టలోకి వెళుతుంది. జీర్ణప్రక్రియ తేలికగా, తక్కువ శక్తితో పూర్తవుతుంది. దీనివల్ల మలబద్ధకం అన్న సమస్య ఉత్పన్నం కాదు.

### మొబైళ్లు, టీవీలకు దూరంగా&

భోజనం చేసే సమయంలో దిక్కులు చూడటం, ఇతరులతో మాట్లాడటం, చదవటం, వినటం లాంటివి చేయకూడదు. వీడియోలు, ఆడియోల ద్వారా వినోదం పొందాలని చూడొద్దు. భోజనం చేయటానికి ముందు మనసును పూర్తిగా దానిపైనే లగ్నం చేయాలి. లక్షలాది మంది తినటానికి తిండి లేక పస్తులు ఉంటున్న పరిస్థితిలో మనకు ఆహారం వండి, వడ్డించిన వ్యక్తులకు కృతజ్ఞత చూపాలి. భారతీయ సంస్కృతి కూడా 'అన్నదాతా సుఖీభవ' అని దీవిస్తుంది. అలాగే తినేటప్పుడు మంచి నీళ్లు తాగే అలవాటును పూర్తిగా పక్కన పెట్టాలి. భోజనం అయ్యాక ఓ అరగంట తర్వాత నీరు సేవించండి. అప్పుడే మన శరీరం ఆహారాన్ని వేగంగా శోషించుకుంటుంది.

### ఉపవాసం ప్రయోజనం

జంక్ ఫుడ్ విపరీతంగా తినడం, వేళాపాళా లేని ఆహారపు అలవాట్లు అనారోగ్యకారకాలు. వారానికి ఓసారి ఉపవాసం ఉండటం మంచిదే. అప్పుడప్పుడు కడుపును ఖాళీ చేయటానికి మన పెద్దవాళ్లు ఉపవాసాన్ని సిఫారసు చేసేవారు. పాత రోజుల్లో చంటి పిల్లలతో ఆముదం తాగించటం ఇందులో భాగమే. ఉపవాసం పేరుతో భోజనం చేయకుండా ఇష్టమైన ఫలహారాలను దండిగా లాగించటం మంచి పద్ధతి కాదు. ఉపవాసం.. అంటే దైవానికి సమీపంగా ఉండటం. తక్కువ తిని మనసును భగవంతునిపైన లగ్నం చేయటానికి ఇదో మార్గం.

### పండ్లరసాల చికిత్స

జ్యూస్ థెరపీగా పిలిచే ఈ విధానంలో వారానికి ఓసారి ఆయా వ్యక్తులకు అనుకూలంగా ఉండే విధంగా, ఆహారం స్వీకరించకుండా పొట్టకు పూర్తి విశ్రాంతి ఇవ్వాలి. అది దాని శక్తిని కోల్పోకుండా పండ్లరసాలను అందించాలి. 24 గంటల జ్యూస్ థెరపీలో, నిద్రపోయే సమయాన్ని పక్కన పెట్టి.. ప్రతి రెండు గంటలకోసారి వివిధ రకాల పండ్లరసాలను స్వీకరించాలి. ఎవరికి వారు స్వయంగా దీనిపైన నిర్ణయాలు తీసుకోవటం కాకుండా, వారివారి ఆరోగ్య పరిస్థితి ప్రకారం తగిన వైద్య సలహాలను పొందిన తర్వాతే జ్యూస్ థెరపీ ఆచరించటానికి సిద్ధం కావాలి.

### పోషకాల సలాడ్

సంపూర్ణ పోషకాలతో ఉండే సలాడ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ఆహార నిపుణుల మాట. ఇందుకు సంబంధించిన వివరాలు మీకు ఆన్లైన్లో ఎక్కడైనా లభిస్తాయి. సలాడ్ తయారీకి అవసరమైన పదార్థాలు& మిరియాలు, పల్లీలు, తురిమిన క్యాబేజీ ఆకులు, కొత్తిమీర, కరివేపాకు, దానిమ్మ, నిమ్మ, తేనె, ఎండుద్రాక్ష, శొంఠి, పచ్చిమిర్చి, పిస్తాపప్పు, ఖర్జూరం, తురిమిన కొబ్బరి, వాల్నట్, బాదం మొదలైనవి. మరో రకం సలాడ్కి అవసరమైన పదార్థాలు& తాజా కీరదోసకాయ, పెద్ద ఉల్లిపాయ, పల్లీలు, మొలకెత్తిన పెసలు, శొంఠి, కాప్సికం (ఎరుపు/ఆకుపచ్చ), ఆలివ్ ఆయిల్.

తినే ఆహారాన్ని ఔషధంలా భావించాలి. సరైన పోషక విలువలతో కూడిన పదార్థాలను స్వీకరించాలి. అప్పుడే మనకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుంది. మందులనే ఆహారంగా తీసుకోవలసిన దుస్థితి నుంచి బయట పడతాం. ఆ సత్యాన్ని గ్రహించి ఆహారంలో తగిన మార్పులు చేర్పులు చేసుకోవాలి.

### పెద్దలు చెప్పిన ఆహార సూత్రాలు

1 సరైన సమయంలో తినాలి. ఎక్కువగా పండ్లు, తాజా కూరగాయలు తీసుకోవాలి. చిరుతిండ్లు వద్దు.

2 ఆకలి వేసినప్పుడే భోజనం చేయాలి. అలాగని తప్పనిసరి తంతుగా ఏదో మొక్కుబడిగా మెక్కకూడదు.

3 ఆహారాన్ని దుర్వినియోగం చేయొద్దు. అవసరమైన మేరకే తినాలి. అదనపు ఆహారాన్ని పొట్టలోకి నెట్టకండి.

4 వారంలో ఒక్క రోజైనా తప్పనిసరిగా ఉపవాసం ఉండాలనే నియమాన్ని ఆచరించాలి.

5 డైటింగ్ను పాటించాలని అనుకుంటే పౌష్టికాహార నిపుణుడిని, వైద్యుడిని సంప్రదించాలి.

6 ప్రతిరోజూ ఉదయం నిద్ర లేచిన వెంటనే కాలకృత్యాలు తీర్చుకుని అర లీటరు నీళ్లు, లేదా నిమ్మరసం కలిపిన నీటిని తాగాలి.

7 భోజనం సమయంలో మీ ఆలోచలనలన్నీ తినటంపైనే కేంద్రీకరించాలి.

8 రోజూ భోజనం పూర్తయ్యాక కనీసం ఒక పండైనా తినటానికి ప్రయత్నించాలి.

9 పడుకోవటానికి కనీసం రెండు గంటల ముందే భోజనం ముగించాలి.

10 తినే సమయంలో మీ ఒత్తిళ్లను, విచారాలను దూరంగా పెట్టాలి. అవి తిండిపైన ప్రభావం చూపకూడదు.

11 రాత్రి సమయంలో మాంసాహారానికి దూరంగా ఉండాలి.

### మొలకలు చేసే మేలు ఎంత?

శక్తి తగ్గుదల 5 %

కార్బొహైడ్రేట్ల తగ్గుదల 5 %

ప్రొటీన్ల పెరుగుదల 30 %

క్యాల్షియం పెరుగుదల 35%

పొటాషియం పెరుగుదల 80 %

సోడియం పెరుగుదల 700%

ఐరన్ పెరుగుదల 40%

ఫాస్ఫరస్ పెరుగుదల 55 %

విటమిన్ఎ పెరుగుదల 300 %

థయమిన్ (విటమిన్బి1) పెరుగుదల 200 %

రిబోఫ్లోవిన్ (విటమిన్ బి2) పెరుగుదల 500 %

నియాసిన్ (విటమిన్ బి3) పెరుగుదల 250 %

ఎస్కార్బిక్ యాసిడ్ (విటమిన్ సి) పెరుగుదల చాలా ఎక్కువ

### ఊబకాయం శాకాహారం

ప్రపంచ చరిత్రలో ప్రసిద్ధ వ్యక్తులైన పైథాగరస్, సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్, లియానార్డో డా విన్సీ, ఐజాక్ న్యూటన్, వోల్టేర్, హెన్రీ డేవిడ్ థోరో, జార్జి బెర్నార్డ్ షా, బెంజమిన్ ఫ్రాంక్లిన్, థామస్ ఆల్వా ఎడిసన్, డాక్టర్ ఆల్బర్ట్ ష్వాట్జర్, మహాత్మా గాంధీ వీళ్లందరిలో ఉమ్మడిగా కనిపించే లక్షణం ఒకటి ఉంది. వాళ్లంతా శాకాహారులు. వాళ్లందరినీ ప్రపంచం ఆదర్శవ్యక్తులుగా కొలుస్తుంది. ఊబకాయం తగ్గాలనుకునే వారు శాకాహారం తినడం వల్ల కొంతమేరకు ప్రయోజనం పొందుతారు.

## ఢిల్లీకి బయలుదేరిన యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకులు...

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా,నూత నంగా తెచ్చిన యూనివర్సిటీ గైడ్లైన్స్ (యూజిసి) కి వ్యతిరేకంగా దేశ రాజ ధాని ఢిల్లీ గడ్డ పైన నిర్వహించబోయే కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా యుఎస్ ఎఫ్ఐ నాయకులు బయలుదేరారు.
ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ సిద్ది పేట జిల్లా అధ్యక్షకార్యదర్శులు గుడి కందుల రవి,చంద్లాపురం మధు లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యను ప్రైవేటీకరణ చేసే కుట్ర జరుగుతుం దని దీనిని తిప్పి కొట్టే దిశగా విద్యార్థు లు ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా ఉమ్మ డి జాబితాలో ఉన్నటువంటి విద్యను కేంద్రీకరణ దిశగా తీసుకువెళ్లే



ప్రయ త్నం జరుగుతుందని, దేశవ్యాప్తంగా నూతన విద్యా విధానంలో భాగంగా తీసుకొస్తున్న ప్రతిపాదనలు ప్రాథమిక సూత్రాలను ఉ ల్లంగించటమేనని,దేశ వ్యాప్తంగా యూనివర్సిటీలలో వైస్ ఛాన్సలర్ నియామకాన్ని కేంద్రీకరించే దిశగా చేసే నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమైన చర్య అని ఇది రాజ్యాం గం రాష్ట్రాలకు కల్పించిన హక్కులను కాలరాయటమే అని రాజ్యాంగ హక్కు లను హరించే దిశగా యూనివర్సిటీల ను కాషాయీకరణ వైపు తీసుకెళ్లడ మేనని అన్నారు.వీటన్నిటిని వ్యతిరే కిస్తే కేంద్ర ప్రభుత్వం వైఖరికి మరియు తీసుకురావాలని చూస్తున్న విధానాల కు వ్యతిరేకంగా మార్చి 27న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి కేంద్ర కమిటీ పిలు పునిచ్చిందని అన్నారు.మార్చి 27న జరగబోయే ఢిల్లీ కార్యక్రమానికి యుఎ స్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా నాయకులు శేఖర్,ప్రవీణ్,కర్ణాకర్,వికాస్ తదిత రులతో కలిసి బయలుదేరారు.

## విజేతలకు బహుమతి అందజేత

**- క్రీడలు మనోధైర్యాన్ని సత్సంబంధాల ను పెంచుతాయి**
**-జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**

చిన్నకోదూర్/సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
క్రీడలు అనేటివి యువతకు మానసిక ఉల్లాసంతో పాటుగా శారీరక దారుఢ్యా ని అదేవిధంగా యువతలో సత్సంబం ధాల్ని పెంచుతాయని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ గారు అన్నారు.మిట్టపల్లి బైండ్ల మల్లవ్వ రాజ్యుల జ్ఞాపకార్థం వారి మనవడు మిట్టపల్లి గణేష్ నిర్వ హించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు రోజున విజేతలైన జట్లకు బహుమతి ప్రధానం చేయడానికి వచ్చిన జంగిటి



శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ క్రీడ అనేది కసితో ఆడేది కాదని కోపతాపా లకు పోయేది కాదని ఆటను ఆట వి ధంగా ఆడితే విజయం తన బానిస అవుతుందని యువతలో సంబంధా లు పెంపొందిస్తుందని మరి యువత పెడదారి పట్టకుండా మంచిని అలవా రుస్తుందని ఆయన అన్నారు.ఈ కార్య క్రమం లో తాజా మాజీ ఉపసర్పంచ్ బొల్లం కుమార్,ఎంఎస్పి జిల్లా ఉపా ధ్యక్షులు జెరుపోతుల లక్ష్మణ్, గ్రామ శాఖ బిఆర్ఎస్ అధ్యక్షులు పంతం శ్రీనివాస్,గ్రామ యువకులు ఆకుల శివకుమార్,పంతం సాయికిశోర్,క ట్కూరి శ్రీనివాస్,మరియు కుల సంఘా ల నాయకులు,గ్రామ యూవత, క్రీడా కారులు తదితరులు పాలుగోన్నారు.

## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహదపడుతుంది

-కలెక్టర్ ఎం మను చౌదరి

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అన్నారు.సో మవారం సమీకృత జిల్లా



కార్యాలయ సముదాయంలోని సమావేశ మంది రంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవా ల్,అబ్దుల్ హమీద్ లతో కలిసి ఫిర్యా దుదారుల నుంచి దరఖాస్తులను స్వీక రించారు.వారితో మాట్లాడి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. బాధితుల కు సత్వరమే న్యాయం చేయాలని జి ల్లా అధికారులను ఆదేశించారు.జిల్లా నలుమూలల నుంచి పలువురు అర్జి దారుల నుండి ఫిర్యాదులు స్వీకరిం చారు.ప్రజావాణిలో భూ సంబంధిత, హౌ సింగ్,ఆసరా పింఛన్ల మరియు ఇతర అర్జిలు మొత్తం 71 వచ్చాయి. అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్య క్రమంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

### మండల ప్రత్యేక అధికారులు సంక్షేమ వసతి గృహాలు తనిఖీ చేయాలి
### ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
### మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
మార్చి 24 సాక్ష్యం న్యూస్
జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో , (రెవెన్యూ) కె.వీర బ్రహ్మచారి లతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. సిరోలు మండలం సీట్ల తండాకు చెందిన ఆంగోతు లచ్చు, వ్యవసాయ పెట్టుబడి సహాయం రైతు భరోసా డబ్బులు ఇప్పించగలరని దరఖాస్తు చేశారు. గార్ల మండలం పోచారం గ్రామానికి చెందిన మరికంటి రామయ్య, తాను ఆర్థికంగా చాలా నష్టపోయానని ప్రభుత్వపరంగా ఆదుకోవాల్సిందిగా దరఖాస్తు చేశారు. తొర్రూరు మండలం నాంచారి మడూరు గ్రామానికి చెందిన బండారి వెంకటమల్లు, తన తండ్రి యొక్క ఆస్తినీ తన పేరు మీదికి మార్చిడి చేయుటకు దరఖాస్తు చేసుకున్నారు. కొత్తగూడ మండలం చింతగట్టు



తండా, రైతు గూడెం గ్రామంకు చెందిన కుమార్ , నవీన్ తదితరులు కొత్తగూడ నుండి రైతుగూడెంకు రోడ్డు , చింతగట్టు తండా గ్రామాలకు వంతెన నిర్మాణము రోడ్డు సౌకర్యాలు కల్పించుటకు దరఖాస్తు చేసియున్నారు. నెల్లికుదురు మండలం, దుర్గ భవాని తండాకు చెందిన గుగులోతు నరేందర్, తన యొక్క వర్క్ బిల్లులను ఇప్పించుటకు దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా కలెక్టరేట్ (10) ,రెవెన్యూ విభాగంకు చెందినవి (27) డిఆర్డిఓ (5), డిపిఓ (3), ఇలా తదితర విభాగాలకు చెందిన మొత్తం (84) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశామని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలలో అన్ని వసతి గృహాలను తనిఖీ చేసి డైట్ మెనూ, సానిటేషన్, పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల యొక్క స్థితిగతులు వారికి అందిస్తున్న సౌకర్యాలు ఉత్తమ ఫలితాలు సాధించుటకు తీసుకుంటున్న చర్యలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య తగిన ఏర్పాట్లను సమకూర్చాలని అన్నారు. ప్లాస్టిక్ రహిత కార్యాలయాలు, (సమాజం) కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కలెక్టరేట్ లాబీలో డిఆర్డిఓ, మెప్మా మహిళా స్వయం సహాయక బృందాల చే ఏర్పాటుచేసిన స్టీల్ వాటర్ బాటిల్స్, జ్యూట్ బ్యాగులు , చేనేత వస్త్రాలు, జిల్లాలోని దుర్గాభవాని, మహిళ పొదుపు సంఘం, భవాని స్వయం సహాయక సంఘాలు తయారుచేసిన వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలు ఉద్యోగుల గృహాలలో సాధ్యమైనంతవరకు ప్లాస్టిక్ రహితంగా మార్చడం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డిసిఓ వెంకటేశ్వర్లు, బిసి వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, ఆర్ అండ్ బి ఈ ఈ భీమ్లా నాయక్, డి వి హెచ్ ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఏ డి ఎస్ ఎల్ ఆర్ నరసింహమూర్తి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి దేశి రామ్ నాయక్, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డి డబ్ల్యు ఓ ధనమ్మ, జిఎం ఇండస్ట్రీస్ శ్రీమన్నారాయణ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఏపీడిఆర్డిఓ జయశ్రీ, మెప్మా పీడీ విజయ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం.. అవగాహన సదస్సు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
మార్చి 24 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలోవైద్య సిబ్బంది తో




ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 24 మార్చి, 2025 %-%ర్యాలీ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ప్రపంచ క్షయ వ్యాధి థీమ్ ప్రాముఖ్యత గురించిమాట్లాడుతూ ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం అనేది 1982 నుండి ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకునే ప్రపంచ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం , ఇది క్షయవ్యాధి (టిబి) నియంత్రణలో సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడానికి , గౌరవించడానికి ఉద్దేశించబడింది. క్షయవ్యాధి , దాని యాంటీమైక్రోబయల్ నిరోధకతను వీలైనంత వరకు నిర్మూలించడానికి నిరంతరం పెరుగుతున్న ఉద్యమంలో చేరాలని కూడా ఇది ప్రతి ఒక్కరినీ ప్రోత్సహిస్తుంది. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం ప్రపంచానికి మరణానికి కారణమయ్యే అంటు వ్యాధులలో క్షయవ్యాధి ఇప్పటికీ ప్రథమ హంతకుడిగా ఉందని గుర్తు చేస్తుంది. క్షయవ్యాధి నయం చేయగల , నివారించగల వ్యాధి అయినప్పటికీ, క్షయవ్యాధి నియంత్రణకు అత్యంత ఖర్చుతో కూడుకున్నది క్షయ అనేది బాక్టీరియల్ ఇన్ఫెక్షన్, ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. క్షయ వ్యాధి దగ్గు, తుమ్ము , ఉమ్మివేయడం ద్వారా గాలి ద్వారా వ్యాపిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా జనాభాలో నాలుగో వంతు మందికి క్షయ వ్యాధి సోకిందని పరిశోదనలు తెలియజేస్తున్నాయి తక్కువ , మధ్యతరగతి ఆదాయ దేశాలను టీవీ అధికంగా ప్రభావితం చేస్తున్నప్పటికీ, ప్రపంచవ్యాప్తంగా క్షయవ్యాధితో బాధపడుతున్న రోగుల జనాభా 170 కోట్లు, వీరిలో 58.7 కోట్లు ఆగ్నేయాసియాలో నివసిస్తున్నారు. ప్రతి సంవత్సరం 4000 కంటే ఎక్కువ మంది యూరోపియన్లు ఈ అనారోగ్యంతో మరణిస్తున్నారు. భారతదేశంలో, దాదాపు 25,90,000 మంది క్షయవ్యాధితో బాధపడుతున్నారు, అంటే లక్ష మంది భారతీయ జనాభాలో ప్రతి 188 మందికి వ్యాధి సోకింది. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 2025 థీమ్ ఈ సంవత్సరం ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం 2025 యొక్క థీమ్ “ అవును! మనం టిబి ని అంతం చేయగలం: కట్టుబడి, పెట్టుబడి పెట్టండి, పంపిణీ చేయండి. “ ఈ థీమ్ ప్రపంచ నిబద్ధత, పెరిగిన నిధులు ప్రజారోగ్య ప్రమాదంగా క్షయవ్యాధిని అంతం చేయడానికి తక్షణ చర్య యొక్క అత్యవసర అవసరాన్ని హైలైట్ చేస్తుంది. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం యొక్క ప్రాముఖ్యత క్షయవ్యాధి ఇప్పటికీ ప్రపంచంలోని అత్యంత ప్రాణాంతక అంటువ్యాధి హంతకులలో ఒకటి. ప్రతిరోజు 4,400 మందికి పైగా క్షయవ్యాధి కారణంగా మరణిస్తున్నారు. మరో 30,000 మంది ఈ నివారించదగిన, నయం చేయగల వ్యాధి బారిన పడుతున్నారు. గత దశాబ్ద కాలంలో మొదటిసారిగా టిబి సంభవం, మరణాలు పెరిగాయని డబ్ల్యూహెచ్ఓతన ఇటీవలి గ్లోబల్ ట్యూబర్క్యులోసిస్ నివేదికలో హైలైట్ చేసింది. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం చరిత్ర క్షయవ్యాధికి కారణమయ్యే బాక్టీరియా (మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్)ను కనుగొనడంలో డాక్టర్ కోచ్ కనుగొన్న శతాబ్ది వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, వ్యాధి నిర్ధారణ, చికిత్సకు మార్గం సుగమం చేస్తూ, డబ్ల్యూహెచ్ఓ1982 నుండి ప్రతి



సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఈ రోజున కార్యక్రమాలు , వివిధ కార్యకలాపాలను నిర్వహించడం ద్వారా, ప్రపంచంలోని అత్యంత ప్రాణాంతక అంటువ్యాధి హంతకులలో ఒకదాని నివారణ జ్ఞానం గురించి ప్రజలలో అవగాహన , వ్యాప్తిని పెంచే లక్ష్యాన్ని సాధించవచ్చు. క్షయవ్యాధి ఉన్న వ్యక్తి ముఖ్యంగా దగ్గు సమయంలో దానిని గాలి ద్వారా వ్యాపిస్తాడు. ఫలితంగా, చురుకైన క్షయవ్యాధి ఉన్న వ్యక్తులు ఇంట్లోనే ఉండాలని , వారు ఇకపై అంటువ్యాధి నుండి బయటపడే వరకు వీలైనంత వరకు ఇతరులకు దూరంగా ఉండాలని వైద్యులు కోరుతున్నారు. గుర్తించడానికి టిబి యొక్క సాధారణ లక్షణాలు క్రింది విధంగా ఉన్నాయి: మూడు వారాల కంటే ఎక్కువ లేదా అంతకంటే ఎక్కువ కాలం దగ్గు ఉండటం రక్తం లేదా శ్లేష్మంతో సంబంధం ఉన్న దగ్గు ఛాతీ నొప్పి, లేదా శ్వాస తీసుకునేటప్పుడు లేదా దగ్గుతున్నప్పుడు నొప్పి అనుకోకుండా బరువు తగ్గడం అలసట (సాధారణ బలహీనత) జ్వరం (సాధారణంగా 60–85% మంది రోగులలో) రాత్రిపూట చెమటలు (నిద్రలో అధికంగా చెమట పట్టడం) చలి (తీవ్రంగా వణుకు)వంటి లక్షణాలు ఉంటాయి.ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, హెల్త్ సూపెర్వైసోర్ సుదర్శన్, ఆచార్యులు,లక్ష్మి కుమారి, సిరి, సాయి శ్రీ, ఝాన్సీ, ఉపేంద్ర, తరణి, ఏ ఎన్ ఎం ఎస్ తదితరులు పాల్గొన్నారు

## గంజాయి ఇతర మత్తు పదార్థాల రహి త జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

### యాంటీ డ్రగ్స్ సోల్జర్స్ యొక్క సేవ లు వినియోగించుకోవాలి

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
తెలంగాణ నార్కోటిక్ డ్రగ్ యాంటీ నా ర్కోటిక్ సోల్జర్ గా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన మంద జనార్ధన్,వడ్ల శ్రీనివాస్ సిద్దిపేట జిల్లా నుండి ఇరువు రు శిక్షణ పూర్తి చేసుకుని వచ్చి సోమ వారం రోజు పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ ని మర్యాదపూర్వ కంగా కలిసినారు.ఈ సందర్భంగా అభినం దించి స్కూల్ లలో కాలేజీలలో ఇతర మాస్ ప్రదేశాలలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని కొన్ని ముఖ్య మైన కార్యక్రమాలలో పోలీసులతో క లిసి పాల్గొనాలని సూచించారు.గంజా యి ఇతర మత్తు పదార్థాల రహిత జి ల్లాగా చేయడానికి ప్రజలు ప్రజాప్రతిని ధుల భాగస్వామ్యం చాలా ముఖ్యమ ని తెలిపారు.గంజాయి రహిత జిల్లాకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచిం చారు.గంజాయి ఇతర మత్తు పదార్థా లు కలిగివున్న విక్రయించిన వెంటనే డయల్ 100 సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమా చారం అందించాలని సూచించారు.



## క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

**- ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకొండి**
**- బెట్టింగ్స్ పెట్టి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోకండి**
**-పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అను రాధ**



సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్ర స్తుతం నడుస్తున్న ఐపీఎల్ క్రికెట్ టోర్న మెంట్ లో చాలామంది యువత ఈజీ గా డబ్బులు సంపాదించడం కోసం క్రికె ట్ బెట్టింగ్ కు పాల్పడటం జరుగుతుం ది.యువత బెట్టింగ్స్ వేసి డబ్బులు న ష్టపోయి జీవితాలు నాశనం చేసుకో వద్దని సూచించారు.క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివ రికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పో యే అవకాశం ఉందని,తమ కుటుం బాలు రోడ్డున పడతాయని తెలిపారు. యువత ఆలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.ఆన్లైన్ బెట్టింగ్ పై ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరి గిందని తెలిపారు.ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన నిఘా ఏర్పాటు చేయాలని పిల్లలు ప్రతి రోజూ వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయా లని సూచించారు పిల్లలు యువకులు ఎక్కడికి వెళ్తు తున్నారు ఏం చేస్తున్నా రు.తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి క్రికెట్ మ్యాచ్ ప్రారంభమైన తర్వాత పిల్లల్లో ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాల ని తెలిపారు.యువకులు క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని జీవితాలు నాశ నం చేసుకోవద్దని సూచించారు.క్రికెట్ బెట్టింగ్ పాల్పడం కూడా అత్యంత ప్రమాదకరం,నేరం అని వినోదం కొరకు ఆడే ఆటను వినోదముగానే చూడాల నీ,అంతే కాని ఇలాంటి వాటిలో ఇరు క్కొని యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు.క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్,బెట్టింగ్ యాప్స్ పట్ల, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా నిర్వహించిన,కార్యక్రమాలకు పాల్పడి న వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 87126 67100 సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## టీబీ అంతం మనందరి పంతం కావాలి

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి

నర్సంపేట మార్చి 24 ( సాక్ష్యం న్యూస్ ) :
హోటీబీ అంతం మనందరి పంతం కావాలనిహోహోక్షయ వ్యాధి నిర్మూలనను అందరూ భాగస్వామ్యం కావాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి పిలుపునిచ్చారు.ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం వరల్డ్ టీబి డే



సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి అధ్యక్షతన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ అవగాహన సదస్సు ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటారని ఈ దినోత్సవం ద్వారా టీబీ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించి దానిని అంతం చేయడానికి ప్రోత్సహిస్తారనిహో తెలిపారు.హోటీబీ వ్యాధి ఊపిరితిత్తుల టీబి ఉన్నవారు దగ్గినప్పుడు తుమ్మినప్పుడు ఉమ్మి వేసినప్పుడు తుంపర్ల ద్వారా వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్నవారికి పోషకాహార లోపం ఉన్నవారికి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని వివరించారు. టీబీ వ్యాధి కూడా ఇతర వ్యాధుల లాగా మందులతో నయం అవుతుందని భయపడాల్సిన దాచుకోవాల్సిన అవసరం లేదని చెప్పారు. కాకపోతే ఆరు నెలల వరకు మందులు వాడాల్సి ఉంటుందని తెలిపారు.రెండు వారాలకు మించి దగ్గు జ్వరం, బరువు తక్కువ కావడం దగ్గులో తెమడ పడటం టీబి లక్షణాలుగా ఉంటాయన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారని అవసరమైతే ఎక్స్ రే కూడా ఉచితంగానే తీస్తారని వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగా మందులు అందజేస్తారన్నారు. ఆరు నెలలు పూర్తిగా వాడితే జబ్బు నయమవుతుందన్నారు. ఆరు నెలలకు నెలకు వెయ్యి చొప్పున పోషణ భత్యం ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. లక్షణాలున్న వారిని వైద్య సిబ్బంది ,అంగన్ వాడి టీచర్స్ ఎవరైనా ప్రోత్సహించి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షల కోసం పంపించాలన్నారు. ఈసందర్భంగా టీబి ప్రతిజ్ఞహో చేయించారు. ఈకార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య సూపర్ వైజర్ దామోదర్ రెడ్డి ఫార్మసిస్టు శ్రీనివాసచారి హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్హోరాంప్రసాద్ రెడ్డిహోబద్రు నాయక్హోసునీత అంగన్ వాడి సూపర్ వైజర్ అంగన్ వాడీ టీచర్స్హోఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 37వ సారీ రక్తదానం చేసినహో కానిస్టేబుల్ కన్నె రాజు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో ( సాక్ష్యం న్యూస్ ) :
బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్హోకానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్హో రాజు ) 37వ సారీ రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి – రామనీల దంపతులు పెద్ద కుమారుడుహోవరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్హోరాజు)బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ గా ఎన్నో స్వచ్ఛంద



,సామాజీక కార్యక్రమాలు నిర్వహించారు.రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూహోస్వతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన – 2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 23, 2025హో ఆదివారంహో యం.జి.యం హాస్పిటల్ వరంగల్ లో మెగా రక్తదాన శిబిరం లోహో37వ సారి (స్విమ్మర్హోరాజు) రక్తదానం చేశారు. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ ఆలకిద్దాం , ఆలోచిద్దాం , ఆచరిద్దాం , ఆదుకుందాం , జీవిస్తూ , రక్తదానం చేద్దాంహోహోప్రాణదానం కల్పిద్దాంహో , మరణిస్తూ , నేత్రదానం చేద్దాం , ఇద్దరి అందులకు చూపునిద్దాం , శరీరదానం చేద్దాం , వైద్య విద్యకు తోడ్పడుదాం ,హోబ్రెయిన్ డెడ్ తో అవయవదానం చేసి అభాగ్యులకు ప్రాణం పోద్దాం , రక్తదానం చెయ్యండి , ప్రాణదాతలు అవ్వండిహోనేను చేస్తున్న ఈ రక్తదాన చైతన్య యుద్ధ కార్యక్రమంలో భాగంగా మీ అందరి సహాయ సహకారాలతోహోగత 20 సంవత్సరాలు నుండి నేను స్వయంగా 37 సార్లు రక్తదానం చేయడం జరిగింది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక , ఢిల్లీ హర్యానా ఈ 5 రాష్ట్రాలలో 1,00,000 మందికి పైగా రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. నేను ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారి కోసం, తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటివరకు 69 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ అత్యవసర సమయంలో ఉన్న వారికి రక్తదాతల అందరి సహకారంతో 18,035 మంది కీ ఉచితంగా రక్తం అందించడం జరిగింది. అదేవిధంగా (కోవిడ్ – 19) కరోన వ్యాధి సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి, కరోన బారిన పడిన వారికి 235 మందికి ఉచితంగా ప్లాస్మా అందించడం జరిగింది. ఇప్పటి వరకు అవయవదానం పై 3 అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది. నేను 37 సార్లు రక్తదానం చేసినందుకు గాను నా యొక్క గురువులు, వరంగల్ పోలీసు ఉన్నత అధికారులు,హోరాగంపేట గ్రామ ప్రజలు, నా యొక్క మిత్రులు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, వరంగల్ పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులకు, నా యొక్క గురువులకు,హోనా యొక్క యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు , రక్తదాతలకు , మిత్రులందరికీహో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# మండలం మారిన..మార్పు రాకపోతే ఎలా..?

**కలెక్షన్ బాబు అండ ఉ ఒడగా..నాకు భయమా..?**

**నిన్న కలెక్షన్ కోసం కరప్షన్ పంచాయతీ కార్యదర్శి కాపాడినట్లే..నన్ను కూడా..?**

**మొన్న కలెక్షన్ కోసం తల్లిని చంపిన మంగళవారాన్ని కాపాడలే..?**

**రీసైక్లింగ్ మాఫియాను కన్నతల్లి వలె కాపాడుతున్నట్లుగా..నన్ను కూడా..?**

**తెల్లరేషన్ కార్డు లేకపోయినా ఉపాధి మేట్ గా**

**అద్భుతం చేస్తున్నట్లే..నన్ను కూడా..?**

**గోడమీద పిల్లి వలె కలెక్షన్ ముఠాలో నేనే సూత్రధారిని..?**

**మండలంలో నేను చెప్పిందే ఫైనల్ చేస్తాడు కలెక్షన్ బాబు..?**


**బాబుతో పెట్టుకుంటే రమణ,జామాయిల్ ,అంజయ్య గతే ఎవరికైనా..?**

**ఫైనల్ గా బాబు చెప్పిందే చట్టం..?కరప్షనే మా చుట్టం..?**

బ్యూరో ఇంచార్జీ, సాక్ష్యం:
కలెక్షన్ నేతల కన్నుపడిందంటే..విలువైన ప్రభుత్వ,ప్రైవేటు భూములు,కొండలు, చెరువులు,చివరకు రోడ్లు కూడా స్వాహా..? అంతే కాదండి బాబు..!ప్రకృతి వనరులు ఇసుక,ముగ్గురాళ్ళ గనులు దోపిడీ,రేషన్ మాఫియా,రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కాంట్రాక్టర్ల నుంచి ముడుపులు,ఉద్యోగులకు పోస్టింగ్‌లు కావాలంటే లంచాలు,ఇక సెటిల్మెంట్లు,బెదిరింపులు,దౌర్జన్యాలు, దాడులు,ఎవరైనా ఎదిరిస్తే అక్రమ కేసులను బనాయింపుల పాత్రలో కలెక్షన్ బాబు నమ్మినబంటుని,మండల స్థాయి అధికారిని నేనే అంటూ బరితెగించిన అరముక్క లవంగం అవినీతి

> **ఎవరైనా దౌర్జన్యాలు,అక్రమాలకు పాల్పడితే పోలీసులు,సంబంధిత అధికారులకు బాధితులు ఫిర్యాదు చేస్తారు.అవసరమైతే ప్రజాప్రతినిధులనూ కలసి మొరపెట్టుకుంటారు.అలాంటిది..అధికార పార్టీ నేతలే కొందరు దాదాగిరి చేస్తే..? వారికి అధికారులూ వత్తాసు పలికితే..?బాధితులు ఎవరికి చెప్పుకోవాలి..? అంతులేని దందాల కథ ఇది..!సినిమాలుగా తీస్తే పది సీక్వెల్‌లు అవుతాయి..! సీరియల్‌గా తీస్తే వందల ఎపిసోడ్లు కావాల్సిందే..?గడిచిన 8 నెలల పాలనలో ఎర్రగొండపాలెంలో ఇదే పరిస్థితి.అంతా మాఫియా కలెక్షన్ గా మారిపోయింది.**

నీలినీడల పై వరుస కథనాలతో ప్రతి సోమవారం వాస్తవిక ఆధారాలతో సహా వీక్షకుల ముందుకు మీ సాక్ష్యం దినపత్రికలో రానున్నది...నేటికీ నేడు కొంత సమాచారం మేరకు..! కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు పనులు లేని సమయంలో ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించేందుకు ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అక్రమార్కుల సంపాదనకు ఒక వరంలా మారింది.ఈ ఉపాధి హామీ పథకం పనుల పై అధికారుల పర్యవేక్షణ లోపంతో కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిధులను కొల్లగొడుతున్నారు.ఆయా మండలంలోని పలు గ్రామలలో కొన్ని కుంటల వద్ద ఉపాధి కూలీలకు డిమాండ్ పెట్టగా పని చేయవలసిన ప్రదేశంలో కాకుండా వేరే ప్రదేశంలో పని చేయించుటకు అరముక్క లవంగంకే సాధ్యమయింది.ఎర్రగొండపాలెం నియోజకవర్గ స్థాయిలో టీఏలు,ఈజీఎస్ సిబ్బంది ఇష్టానుసారంగా జాబ్ కార్డులు, డిమాండ్లు సృష్టిస్తూ,పనిచేయకుండానే మస్టర్లు వేయడం పరిపాటిగా మారింది. దానికి గాను ఒక కుటుంబానికి సంబంధించి ఒక జాబ్ కార్డు ఉండాలి కానీ,అధికారులు తమకు అనుకూలంగా ఉన్న కొందరిని ఎంచుకొని కుటుంబంలో ఉన్న సభ్యులందరికీ జాబ్ కార్డులు మంజూరు చేస్తూ,ఒక కుటుంబానికి 100 రోజుల పని కల్పించాల్సింది పోయి,ఒకే కుటుంబంలో ఒక్కొక్కరికి 100 రోజుల పని కల్పించే జాబ్ కార్డులు ఇవ్వడం గతంలో జరిగింది.ప్రస్తుతం జరుగుతోంది.వంద రోజులు పూర్తయిన తరువాత మరో జాబ్ కార్డ్ కల్పిస్తూ,ఒకరి జాబ్ కార్డ్ పై మరొకరికి పని కల్పిస్తూ,మస్టర్లు వేస్తున్నట్లు కొంతమంది మేట్ల సహకారంతో చేస్తున్నారని ప్రజలు బాహాటంగానే ఆరోపిస్తున్నారు.ప్రకాశం జిల్లాలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు కల్పిస్తున్న ఉపాధిని గండి కొడుతూ గ్రామపంచాయతీ,ఎన్ ఆర్ జి ఈ ఎస్ నిధులు కొందరు అక్రమార్కులు దారి మళ్లిస్తున్నట్టు సర్వత్రా విమర్శలున్నాయి. ఇష్టానుసారంగా పని దినాలు కల్పిస్తూ గ్రామంలో లేని వారిని,ఆరోగ్య పరిస్థితి సరిగ్గా లేని వారిని సైతం పనిచేసినట్లు చూపిస్తూ, డబ్బులు లబ్ధిదారుని పేరు పై కాకుండా వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇస్తూ, దానికి వారికి 100 నుండి 500 వరకు చెల్లిస్తూ మిగిలిన మొత్తం కొంతమంది మేట్ల ద్వారా, టిఏ,కొందరు విశ్రాంత ఉద్యోగుల తదుపరి అవతారంగా మారిన మేట్లకు లోపాయికారీ ఒప్పందంతో దండుకుంటున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇందుకు మేట్ల కీలక పాత్ర పోషిస్తున్నారని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ విధంగా ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో ఇష్టానుసారంగా వందల సంఖ్యలో జాబ్ కార్డులను జారీ చేసి ప్రతి ఏడాది సంవత్సరం పొడుగునా ప్రభుత్వానికి లక్షల రూపాయలు గండి పెడుతున్నారు.నిబంధనల ప్రకారం ఓ కూలీకి వంద రోజులు పని పూర్తయితే మరో ఏడాది పని కల్పించకూడదు అటువంటిది నా..!అనుకుంటే చాలు ఎప్పుడైనా ఈ మండలాలలో జాబ్ కార్డు ఇస్తారు.సాధారణ కుటుంబాలైతే ఒక కుటుంబంలోని నలుగురికి కలిపి ఒక జాబ్ కార్డు ఇవ్వడంతో ఒక్కొక్కరికి సంవత్సరానికి 25 రోజులు చొప్పున పని దినాలు వస్తాయి.దీంతో మిగతా రోజులు కూలీలు పని లేక ఇబ్బంది పడుతున్నారు.కార్డులు తొలగించేందుకు స్పష్టమైన ఆధారాలు లేనప్పటికీ వారికి సహకరించకపోతే ఇష్టారాజ్యంగా కార్డులు తొలగించిన ఘటనలు ఆయా మండలంలో చాలానే ఉన్నాయి.అంతేకాకుండా పండ్ల తోటలు సాగు చేసినట్లు రికార్డుల్లో చూపి భారీగా ఉపాధి హామీ నిధులు పక్కదారి పట్టించారు.తెదేపా చోట నాయకులు,కొందరు అధికారులతో కలిసి లక్షల్లో అవినీతికి పాల్పడ్డారు.(ఈ యొక్క అవినీతి ఉధాంతాల పై అతి త్వరలోనే ఒక్క ఆధారాలతో వీక్షకుల ముందుకు మీ సాక్ష్యం దినపత్రికలో రానున్నది..!)



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు..మిడతపల్లి వెంకన్న ప్రధాన కార్యదర్శి..కారుపోతుల రాములు గౌడ్

సాక్ష్యం న్యూస్ మార్చి 24 దంతాలపల్లి ప్రతినిధి



తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం దంతాలపల్లి మండల అధ్యక్షుడు మిడతపల్లి వెంకన్న, ప్రధాన కార్యదర్శి కారుపోతుల రాములు గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యమకారుల న్యాయమైన హక్కులు పరిష్కరించాలని చేపట్టిన చైతన్య బస్సు యాత్ర తొర్రూర్ కు చేరుకుందని, మండలం నుండి అధిక సంఖ్యలో ఉద్యమకారులం చైతన్య యాత్రకు తరలి వెళుతున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,250 గజాల ఇంటి స్థలంతో పాటు పెన్షన్,గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.హామీలు అమలు చేసే వరకు ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఉద్యమకారులు ధర్మారపు వెంకన్న,మార్త శ్రీనివాస్,సాదు సంపత్ రెడ్డి,మహేందర్, ధర్మారపు హరిష్,కృష్ణ,ఉపేందర్,వెంకన్న వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏకాగ్రత, పట్టుదలతో విద్యాను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ మండలంలోని



ముత్యాలమ్మ గూడెం, ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహం, గూడూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ హై స్కూల్ (ఈఎంఆర్ఎస్) జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని కిచెన్, క్లాస్ రూమ్, డైనింగ్ హాల్, పరిసరాలను పరిశీలించారు, పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సమయంలో వారికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు, పిల్లలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్య బోధనలు అందించాలని సూచించారు, ప్రతీ సబ్జెట్ వారిగా ప్రత్యేక శ్రద్ధ వహించి ఎలాంటి సందేహాలు ఉన్నా తీర్చాలని, స్టడీ ఆవర్ లో ఉన్నా పిల్లలతో స్వయంగా మాట్లాడుతూ ఏమైనా ఇబ్బంది ఉందా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిల్లలకు సూచించారు, అలాగే ప్రత్యేక అధికారులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అందరూ వసతి గృహాలను సందర్శించాలని సూచించారు. రాత్రి సమయాలలో నిరంతర విద్యుత్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి క్రిమి కీటకాలు, విషపురుగులు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు పాటిస్తూ భోజనం సిద్ధం చేయాలని సూచించారు, ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సంబంధిత వార్డెన్లు ఉపాధ్యాయులు ఉన్నారు.



## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### .గ్రామ ప్రజలకు రోడ్డుప్రమాదాలపై అవగాహన కలిగించిన ఎమ్మెల్యే

సాక్ష్యం న్యూస్ మార్చి24 తొర్రూరు–దంతాలపల్లి ప్రతినిధి
సూర్యాపేట జిల్లాలోని బీబీగూడెం శివారులో ఆదివారము సాయంత్ర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తొర్రూర్ మండలం కంఠయపాలెం గ్రామానికి చెందిన గడ్డం రవీందర్ (34),ఆయన భార్య రేణుక





(28),కుమార్తె రిషిత (8) ల మరణాలతో గ్రామాన్ని విషాదంలో ముంచింవేసింది.ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతికి లోనైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి అసెంబ్లీ సమావేశాల మధ్యలోనే నేరుగా కంఠయపాలెం గ్రామానికి చేరుకుని మృతుల పార్థివ దేహాలను సందర్శించి వారికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...ఒకే కుటుంబం ఇలా రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం ఎంతో హృదయవిదారకమైన విషయని వారి మరణం పట్ల తనకు ఎంతో బాధ కలిగిందనీ వాపోయారు.ఈ కుటుంబానికి జరిగిన నష్టాన్ని ఏమి ఇచ్చినా భర్తీ చేయలేం అని పేర్కొన్నారు.వీరి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా నిలబడతాం అని చెప్పారు.బాధిత కుటుంబానికి తన ప్రఘాడసానుభూతిని తెలిపారు.
ఈ సందర్భంగా వారు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలిచి,గ్రామ ప్రజలకు రోడ్డుప్రమాదాలపై అవగాహన పెంచుకోవాలన్న సూచనలు చేశారు.గ్రామస్థులు కూడా ఎమ్మెల్యే స్పందనను అభినందిస్తూ ఈ దుర్ఘటనకు బాధ్యత వహించినవారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంఘటన గ్రామం మొత్తాన్ని కలచివేసిన విషాదఘటనగా మారింది.యశస్విని రెడ్డి ప్రత్యక్షంగా వచ్చి కుటుంబాన్ని పరామర్శించడంతో వారికి కొంత భరోసా లభించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

## ఎస్పీ ని అభినందించిన సీఆర్పీఎఫ్ అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 24 ,(సాక్ష్యం న్యూస్),
పార్లమెంటు ఎన్నికలు సమయంలో ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా సజావుగా జరిగేలా కృషి చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ని సిఆర్పిఎఫ్ అధికారులు అభినందించారు .సోమవారం హైదరాబాదులోని సిఆర్పిఎఫ్ సౌత్ సెక్టార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలోసిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్





చారుసిన్హా ఐపిఎస్ డీజి డిస్క్ ,ప్రశంసా పత్రాన్ని ఆయనకు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది , ఇతర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ గడచిన పార్లమెంటు ఎన్నికలను సజావుగా జరిగేలా కృషిచేసిన ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపి డీజి డిస్క్ , ప్రశంసా పత్రాన్ని అందజేశారన్నారు.ఈ నిషేధిత మావోయిస్టు ప్రభావిత జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసి సమర్థవంతంగా పార్లమెంట్ ఎన్నికలను పూర్తి చేసినందులకు గాను ఈ గుర్తింపు లభించిందన్నారు. అనంతరం ఎస్పి రోహిత్ రాజు ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు,సిబ్బంది సమిష్టి కృషి వల్లనే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా పూర్తి చేయగలిగామనీ ఆయన తెలిపారు.

## క్రీడలు మనిషి శక్తిని మనోరంజింపచేస్తాయి

### బహుమతులను అందజేసిన విజయ్ గాంధీ

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ,మార్చి 24,( సాక్ష్యం న్యూస్),
క్రీడలుమనిషి శక్తిని కొత్త పుంతలు తొక్కించడంతోపాటు




మనోరంజింపజేస్తాయని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు బట్టా విజయ్ గాంధీ అన్నారు. సోమవారం బూర్గంపహాడ్ మండల ఆదివాసీ సంఘం నేతృత్వంలో గత వారం రోజులుగా వేపలగడ్డ వేదికగా జరుగుతున్న ప్రీమియర్ లీగ్ సీజన్బి2 క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, టోర్నీ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి బహుమతి(తాటి సత్యనారాయణ),కోమరంభీం టీమ్ వేపలగడ్డ,రెండో బహుమతి(కుంజా కృష్ణ),మహేష్ టీమ్-కోయగూడెం,మూడో బహుమతి(తాటి వెంకటేశ్వర్లు), వి ఐ పి స్టార్స్-వేపలగడ్డ కి అందజేయడం జరిగిందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు.ఈ టోర్నీ కార్యక్రమంలోఆదివాసీ మండల అధ్యక్షులు తాటి సత్యనారాయణ ,వేపలగడ్డ మాజీ సర్పంచ్ కుంజా చిన్నబ్బాయి , ఉప్పసాక మాజీ సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు ,నకిరిపేట మాజీ సర్పంచ్ శేర్పా వెంకటేశ్వర్లు ,గ్రామ పెద్దలు తాటి వెంకటేశ్వర్లు గారు,కుంజా కృష్ణ, ఎడమ రామారావు, మాజీ వార్డు సభ్యులు కుంజా రాంబాబు,మేనేజ్మెంట్ సభ్యులు మెండి భాస్కర్ గారు, దనసరి శ్రీను , బొర్రా వీర్రాజు, తాటి రామారావు, కాకా రవి, స్థానిక ఆదివాసీ యువత కుంజా ప్రవీణ్ కుమార్, షకీల్, క్రీడాకారులు, క్రీడాభిమానులు ,తదితరులు, పాల్గొన్నారు.

## కాపీయింగ్‌కు పాల్పడితే మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ చేయాలి ..

### పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, మార్చి 24 ,(సాక్ష్యం న్యూస్),
పదవ తరగతి విద్యార్థులు కాపీయింగ్ కు పాల్పడితే మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. సోమవారం అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామంలో గల జడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని గదులను , ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్ కి పలు సూచనలు అందించారు. వార్షిక పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు అనే వివరాలను, పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను గురించి అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపునకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురాకుండా నిశితంగా పరిశీలించాలన్నారు.ఎక్కడ కూడా కాపీయింగ్‌కు ఆస్కారం ఉండకుండా పకడ్బంది చర్యలు తీసుకోవాలని, కాపీయింగ్‌కు పాల్పడితే మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. పరీక్షలు ముగిసేంత వరకు కూడా ఎంతో అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రశ్న పత్రాలను తప్పనిసరిగా తగిన పోలీసు బందోబస్తు మధ్య కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్, సంబంధిత అధికారులు , తదితరులు, పాల్గొన్నారు.





## మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

### బోనో ఫిక్స్ విక్రయిస్తున్న మహిళ పై కేసు నమోదు
### ఏటూర్ నాగారం ఎస్ఐ తాజుద్దీన్

ములుగు ప్రతినిధి
మార్చి 24(సాక్ష్యం న్యూస్)
ములుగు జిల్లా ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన బట్టు సుజాత అనే మహిళ పై పేవికీక్ చిన్న పిల్లలకు విక్రయిస్తున్న%శీ%దుకు కేసు నమోదు చేయడం జరిగిందిని ఎస్ఐ తాజుద్దీన్ తెలిపారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్. ఐపీఎస్.ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ ఆదేశాల మేరకు సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు విద్యార్థులకు చిన్న పిల్లలకు మత్తు పదార్థాలకు ఉ పయోగించే బోనో పిక్స్ విక్రయిస్తూ పిల్లలు యువతను మత్తు పదార్థాలకు బానిసలు గా చెడు వ్యసనాలకు గురిచేసే బోనోఫిక్స్ ను పిల్లలు యువత కొనుగోలు చేసి బోనో ఫిక్స్ లాంటి మత్తు పదార్థాల వల్ల తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడం జరుగుతుందని నమ్మదగిన సమాచారం మేరకు బోనాఫిక్స్ లాంటి మత్తు పదార్థాలను విక్రయించే వారిపై పోలీస్ శాఖ దృష్టి సారించి విద్యార్థులు యువత చెడు మార్గాల వైపు ప్రయాణించకుండా ఎప్పటికప్పుడు అడ్డుకట్ట వేస్తూ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, మండల కేంద్రానికి చెందిన కంగన్ హాల్ వ్యాపారం నిర్వహిస్తున్న మహిళ బట్టు సుజాత బోనో ఫిక్స్ నిలువలు చేసి విద్యార్థులకు యువతకు విక్రయిస్తూ ఉ ండడం చేత పిల్లలు యువత వీటిని కొనుగోలు చేసి మత్తు పదార్థాలు గా ఉ పయోగించి మత్తుకు బానిసవుతున్నారని. అన్నారు. బోనో ఫిక్స్ టైర్లు పంచర్లు వేయడానికి మాత్రమే ఉపయోగిస్తూ ఉ ంటారని కానీ వీటిని పిల్లలు యువత మత్తు పదార్థాలుగా ఉపయోగిస్తున్నారని పటిష్టం చేసి విద్యార్థులు యువత భవిష్యత్తు లక్ష్యంగా ముందుకు వెళ్ళడం జరుగుతుందన్నారు. ఎవరైనా బోనఫిక్స్ విక్రయించిన మత్తు పదార్థాలు విక్రయాలు




అన్నారు . వీటిని కొనుగోలు చేసిన యువత విద్యార్థులు రహస్య ప్రదేశాలలో కర్చీఫ్ లలో బోనో ఫిక్స్ వేసి పీల్చడం ద్వారా మత్తు ఎక్కి మత్తులో ఆనందం పొందడం జరుగుతుందని మత్తులో వారు ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి ఉ ందని తమ దృష్టికి రావడం జరిగిందని. విద్యార్థులను యువతను మత్తు నుండి దూరం చేయడానికి వారిని కాపాడడం కోసం పోలీస్ శాఖ నిరంతరం నిఘా జరిపిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బోనో ఫిక్స్ ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన వారి సమాచారం పోలీస్ శాఖ వారికి అందించాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యతగా ఉంచుతామన్నారు. పోలీస్ శాఖ వారికి సహకరించి పిల్లలు యువత భవిష్యత్తును కాపాడాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ పరిరక్షణ కోసం జన చైతన్య యాత్ర సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ ధనలక్ష్మి, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి

నారాయణఖేడ్, మార్చ్ 24(సాక్ష్యం న్యూస్ ): నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్



నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి నివాసంలో ఈరోజు రాజ్యాంగ పరిరక్షణ కోసం జన చైతన్య పాదయాత్ర ఉంటుందని "జై బాబు-జై భీమ్-జై సంవిధాన్"అభియన్ ర్యాలీ పేరుతో ఈ కార్యక్రమం పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కార్ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ లో నిర్వహించడం జరుగుతుందని నారాయణఖేడ్ నియోజకవర్గ "జై బాబు-జై భీమ్-జై సంవిధాన్"అభియన్ ర్యాలీ ఇ%శీ%న్చార్జి లికాంగ్రెస్ పార్టి రాష్ట్ర కోఆర్డినేటర్ శ్రీమతి ధనలక్ష్మి గారు అన్నారు నారాయణఖే నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే గారి నివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ యాత్ర కోసం గ్రామ పట్టణ నియోజకవర్గ ప్రతి పల్లెపల్లెన ప్రతి గడప గడపకు పాదయాత్ర ఉంటుందని మహాత్మా గాంధీ శతాబ్ద జయంతిలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు అలాగే స్వతంత్ర సమరయోధులను అవమానిస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానించేలా కేంద్రంలోని బిజెపి సర్కార్ ప్రవర్తిస్తుందని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హెూంశాఖ మంత్రి అమీత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనం అని అన్నారు మహనీయుల ఆశయాలను కాపాడడంతోపాటు ప్రజలకు స్వేచ్ఛ ప్రసాదించి రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా "జై బాబు-జై భీమ్-జై సంవిధాన్"అభియన్ ర్యాలీ నిర్వహిస్తున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు లిపట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి మరియు నారాయణఖే నియోజకవర్గ వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎస్సీ సెల్,ఎస్టీ సేల్ నాయకులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నార.

## మార్చి 26న, తానంచర్ల లో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించుకోండి

### ప్రగతి సేవా సమితి జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోతానంచర్ల గ్రామంలో మార్చి26న ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్ శిబిరాన్ని ఉపయోగించుకోవాలని ప్రగతి సేవా సమితి మహబూబాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ఐనాల పరశురాములు కోరారు. ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆదేశానుసారం మండల నలుమూలల ఉచిత కంటి ఆపరేషన్ ప్రోగ్రాంకు గత వారం రోజులుగా మండల కో ఆర్డినేటర్ జినక సువార్త తన సిబ్బందితొ క్యాంపియన్ చేస్తున్న సందర్భంగా సోమవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తానంచర్ల గ్రామపంచయతీ ఆవరణలొ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఐనాల పరశు రాములు మాట్లాడుతూ ఈనెల 26న, బుధవారం రోజున స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1



గంట వరకు శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర కంటి ఆసుపత్రి నందు ఉచితంగా కంటి ఆపరేషన్ లు చేయిస్తామని తెలిపారు. ఉచిత కంటి ఆపరేషన్ శిబిరానికి వచ్చే రోగులు ఆధార్ కార్డు జీరాక్స్ మరియు ఫోన్ నెంబర్, వారు వివిధ జబ్బులకు రెగ్యులర్ గా వాడే మందులు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. వినికిడి లోపం ఉన్నవారు మాత్రమే వెంట సహాయకులను తీసుకొని రావాలని , వెంట ఒక జత బట్టలు అవసరమైన సామాగ్రి తెచ్చుకోవలని కోరారు. కార్యక్రమంలో ప్రగతి సేవా సమితి మరిపెడ మండల కో ఆర్డినేటర్ జినక సువార్త, తానంచర్ల ఏరియా కో ఆర్డినేటర్ తప్పేట్ల సతీష్ , అబ్బాయిపాలెం కో ఆర్డినేటర్ జినక కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులను సిబ్బందిని అభి నందించిన పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా పది ఆది వారాలపాటు బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ అభినందించారు.ఈ సందర్భం గా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో జరిగే అతి పెద్ద జాతర అయినా శ్రీ కొమురవెల్లి మల్లి కార్జున స్వామి బ్రహ్మోత్సవాల సంద ర్భంగా గత మూడు నెలల నుండి 10 ఆదివారాలపాటు మరియు అందులో ముఖ్య ఘట్టాలైన చిన్న పట్నం,పెద్దప ట్నం,లస్కర్ బోనాలు,చివరి ఆదివారం అగ్నిగుండాలు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుం డా బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని పోలీస్ కమి షనర్ అభినందించారు.ఈ కార్యక్రమం లో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ హుస్నాబాద్ ఏసిపి సతీష్, గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి,సిద్దిపే ట ఏసీపి మధు,ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్,టాస్క్ ఫోర్స్ ఏసిపి రవీందర్, చేర్యాల సిఐ శ్రీను,కొము రవెల్లి ఎస్ఐ రాజు,చేర్యాల ఎస్ఐ నిరేష్,మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ మరియు పో లీస్ అధికారులు,పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ ఐకెపి, వి ఓ ఏ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

### తెలంగాణరాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 24 సాక్ష్యం న్యూస్
తెలంగాణ భవన్ బంజారా హిల్స్ లో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎల్.రూప్ సింగ్,రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టూరి తిరుపతి ,కోశాధికారి ఎర్రుల నర్సింహులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి మోహినొద్దీన్ సలహా దారు , గట్టికొప్పుల మచ్చేందర్ ఉపాధ్యక్షులు పోలుదాసరి రమేష్ , కన్నం శారద కార్యదర్శులు గా బొమ్మారపు అనురాధ, మేడారం రాజ్య లక్ష్మి , మంజుల, ఆర్గనైసింగ్ కార్యదర్శి గా కోటకొండ కృష్ణ ని ఎన్నుకోవడం జరిగింది., ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు ఎల్ .రూప్ సింగ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ వీరిలో ఆర్థిక అభివృద్ధి సాధించడంలో వివో ఏ లు గొప్ప పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు పేదరిక నిర్మూలన కు ప్రభుత్వం కు అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు వారికి రావలసిన రెండు నెలల పెండింగ్ వేతనాలు మూడు సంవత్సరాలనుండి స్త్రీనిధి ఇన్సెంటివ్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా మరిపెడ మండల కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో మరిపెడ మండల వివో మండల అధ్యక్షులు రాంపల్లి వెంకన్న గౌడ్ ,కొండూరు వెంకన్న, పచ్చిపాల మౌనిక, వనం పద్మ, జెర్పుల శాంతి ,సువర్ణ గీతాదేవి, కరుణామయుడు, ఆలేటి ఉపేందర్, మండలంలోని వివిధ గ్రామాల వివోఏలు పాల్గొన్నారు.





## పార్లమెంట్ క్యాంటీన్‌లో అరకు కాఫీస్టాల్

ప్రారంభించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
హాజరైన మంత్రి పీయూష్ గోయల్ జువల్ ఓరం

న్యూఢిల్లీ,మార్చి24(సాక్ష్యం): ఇకపై పార్లమెంట్‌లో ఎంపీలంతా అరకు కాఫీని రుచిచూసేలా స్టాల్‌ను ప్రారంబించారు. ఇందుకోసం సోమవారం క్యాంటీన్ సంగం-1లో అరకు కాఫీ స్టాల్‌ను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు.. కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్ ఓరం, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితోపాటు కూటమి ఎంపీలంతా అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అవకాశం ఇవ్వడంతో... పార్లమెంట్ ఆవరణలో అరకు కాఫీ స్టాల్ అందుబాటులోకి వచ్చింది. 2 కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వడంతో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద ఈ స్టాల్స్ ఏర్పాటు చేశారు.. దీనికి సంబంధించి సోమరవారం నుంచి కాఫీ స్టాల్స్ అందుబాటులోకి వచ్చాయి.. కాఫీ స్టాల్స్ ప్రారంభం కోసం రెండ్రోజుల ముందే గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. ఏపీ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా అక్కడే ఉన్నారు. అరకు కాఫీకి ఈ స్థాయి గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏపీ గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించబోతున్నందుకు గర్వంగా కూడా ఉందని తెలిపారు. గిరిజనలుకు ఉపాధి కల్పించి, వారి కాఫీని ప్రమోట్ చేయడానికి చంద్రబాబు నిర్ణయం మేరకు ఇక్కడ కాఫీ స్టాల్ ఏర్పాటు చేశామని మంత్రి రమ్మోమన్ నాయుడు తెలిపారు. ఈ కాఫీ రుచి చాలా బాగుందని కేంద్రమంత్రి కిరణ్ రిజు తెలిపారు. మంత్రి పీయూష్ గోయల్ కూడా అరకు కాఫీని అభినందించారు. మనమంతా ఈ కాఫీని ప్రమోట్ చేయాలన్నారు. అరకు కాఫీ కోసం చంద్రబాబు ఇప్పటికే ఎక్కడికి వెళ్లినా ప్రమోట్ చేస్తున్నారు.

## డ్రెయిన్ల ఆధునీకరణ పనులు చేపట్టాలి


ఎండాకాలంలోనే పూర్తి చేయాలన్న రైతులు

ఏలూరు,మార్చి24(సాక్ష్యం): డ్రెయిన్ల ఆధునీకరణలో ఏ ప్రభుత్వం కూడా గట్టి చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. వీటిలో తూడు పెరగడం వల్ల నీటి సరఫరా ఆగిపోతోందని అన్నారు. ఆచంట నియోజకవర్గంలోని ఆచంట, పోడూరు, పెనుగొండ మండలాల పరిధిలో నక్కల డ్రెయిన్ విస్తరించి ఉండడంతో వర్షాకాలం వచ్చిందంటే రైతులకు కంటిమీద కునుకు ఉండడం లేదు. డ్రెయిన్ ఆధునికీకరించిన అనతికాలంలోనే ఆక్రమణలు, పూడుకతో పరిస్థితి మరలా మొదటికి వచ్చింది. ఈ నేపథ్యంలో కొద్దిపాటి వర్షం వచ్చిందంటే సమీపంలోని పంట పొలాలు ముంపుబారిన పడడం ఆనవాయితీగా మారింది. ఈ ఒక్క డ్రెయిన్ పరిధిలో మూడు మండలాల్లో సుమారు 25 వేల ఎకరాల పంట భూములు ముంపుబారిన పడే ప్రమాదం ఉంది. కొౌతాలపర్రు, తాడేరు, వల్లూరు డ్రెయిన్ పరిధిలో మరో 10 వేల ఎకరాలకు ప్రమాదం పొంచి ఉంది. అనేక గ్రామాల్లో డ్రెయిన్‌లో పలుచోట్ల గుర్రపుడెక్క విపరీతంగా పెరిగిపోయింది. పెనుమంచిలి, ఆచంట, వల్లూరు వంతెన వద్ద ఇదే రీతిలో ఎగువ నుంచి వచ్చిన చెత్తా చెదారం భారీగా రాడడంతో నీరు కిందకు వెళ్లే మార్గం లేక పంట పొలాలను ముంచెత్తుతోంది. ప్రస్తుతం ఇదే పరిస్థితి తలెత్తడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వచ్చే రెండు నెలల్లో వర్షాలు అధికంగా కురిసే అవకాశం ఉండడంతో రైతుల్లో ఆందోళన మరింత పెరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయిన్‌లో గుర్రపుడెక్క తొలగించాలని మండల రైతులు కోరుతున్నారు. నీరు లేకుండా నారుమడులు ఏ విధంగా వేయాలంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆచంట, వేమవరం, వల్లూరు, పెనుమంచిలి పరిసరాల శివారు భూములకు పంట కాలువ గుర్రపుడెక్కతో పూడుకుపోవడంతో నీరు ఆలస్యంగా అందింది.

## రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి లేకుండా ఏర్పాట్లు

**వడదెబ్బ నివారణకు ప్రత్యేక చర్యలు**
**అడవుల్లో మంటలు వ్యాపించకుండా అప్రమత్తం**
**అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు ఆదేశం**

అమరావతి,మార్చి 24(సాక్ష్యం): వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి లేకుండా మందస్తు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ఎక్కడా తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మరోవైపు, వేసవిలో తరచూ అడవుల్లో మంటలు వ్యాపించిన సందర్భాలు ఉన్న నేపథ్యంలో.. అడవుల్లో అగ్నిప్రమాదాలుపై అప్రమత్తంగా ఉండాలన్నారు.. డ్రోన్లతో పర్యవేక్షించాలని అధికారులకు



సూచించారు. రాష్ట్రంలో ఎండ తీవ్రతపై ఎప్పటికప్పుడు ప్రజలను అలర్ట్ చేయాలని అధికారులకు సూచించారు. రోజువారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతల సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ మేరకు వేసవి ప్రణాళికపై డిజాస్టర్ మేనేజ్‌మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్యారోగ్య శాఖల అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.. రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదని స్పష్టం చేశారు.. ముందస్తు జాగ్రత్తలతో తీసుకోవడం ద్వారా వడదెబ్బ మరణాలు తగ్గించాలన్నారు. తీవ్ర వడగాలులు వీచే అవకాశమున్న ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని.. ఎప్పటికప్పుడు డ్రోన్లతో పరిస్థితిని పర్యవేక్షించాలని సీఎం సూచించారు. పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం జరగాలని ఆదేశించారు.. ఇక, ఎండల తీవ్రత దృష్ట్యా.. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని స్పష్టం చేశారు.. ఎండ వేడిమికి విద్యార్థుల్లో డీహైడ్రేషన్ ముప్పును నివారించేందుకు వీలుగా స్కూళ్లలో వాటర్ బెల్ మోగించాలని తెలిపారు.

# నేటినుంచి రెండురోజులు కలెక్టర్ల సదస్సు

ప్రభుత్వం పథకాలు...వివిధ అంశాలపై చర్చ
ప్రారంభ ఉపన్యాసం చేయనున్న సిఎం చంద్రబాబు

అమరావతి,మార్చి24(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేందుకు మరింత పకడ్బందీగా ముందుకు తీసుకుని వెళ్లాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలో రెండురోజుల పాటు అమరావతిలో కలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల సదస్సు నిర్వహించాలని ఏపీ ప్రభుత్వం భావించింది.. దీనిలో భాగంగా ఇప్పటికే కుటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక రెండు సార్లు కలెక్టర్ల సదస్సు నిర్వహించిన ప్రభుత్వం.. రెండు రోజులు పాటు మరోసారి సదస్సు నిర్వహిస్తోంది.. వచ్చే ఏడాది నాటికి 15 శాతం వృద్ధి సాధనే లక్ష్యంగా మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటుకలెక్టర్ల సదస్సు నిర్వహించనుంది. ఇందులో వివిధ పథకాల అమలు, శాంతిభద్రతలు, వేసవి తాగునీటి సమస్య మొదలు అనేక అంశాలను చర్చించనున్నారు. సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ సదస్సు జరగనుంది.. గతానికి భిన్నంగా కలెక్టర్ల సదస్సు నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. వచ్చే వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. పి.ఫోర్ కార్యక్రమంపై ప్రత్యేక చర్చ జరగనుంది..



రాష్ట్రంలో రాబోయే ఆరు నెలల్లో తీసుకోవాల్సిన చర్యలు.. పాలనలో మార్పులు.. పీ 4 సంక్షేమ పథకాలు ప్రధాన అజెండాగా రెండు రోజుల పాటు- కలెక్టర్ల సమావేశం జరగనుంది. పీఎం సూర్య ఘర్ పేరుతో ప్రతి నియోజకవర్గంలో 10 వేల ఇళ్లపై రూఫ్ టాఫ్ లు ఏర్పాటు- చేయడంపై కూడా ప్రభుత్వం ఈ సదస్సులో ఫోకస్ పెట్టింది.. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కార్యాచరణ పై నివేదికలు సిద్ధం అయ్యాయి.15 శాతం వృద్ధే లక్ష్యంగా రానున్న ఏడాది కాలానికి రాష్ట్రంలోని 26 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలను రెండు రోజుల పాటు- అమరావతిలో జరిగే కలెక్టర్ల సమావేశంలో ఆవిష్కరించనున్నారు.. రెండు రోజుల ఈ సమావేశంలో మొదటి రోజు 9,రెండో రోజు 17 జిల్లాల కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తారు.. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రజెం-టే-షన్ ఇవ్వనున్నారు.. ప్రతి జిల్లాకు 20 నిమిషాలు కేటాయించారు.. ఇందులో 10 నిమిషాలు కార్యాచరణ ప్రెజెంటేషన్, ఐదు నిమిషాలు సమస్యల వివరణ, ఇంకో ఐదు నిమిషాలు వాటిపై చర్చించనున్నారు.. తమ జిల్లాల్లో వివిధ సమస్యలను కలెక్టర్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురానున్నారు. మొదటి రోజు భూముల వ్యవహారాలు, భూ సర్వేపై సీసీఎల్ఏ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. ఇప్పటికే రాష్ట్రంలో గత 5ఏళ్ల అనేక అక్రమాలు జరిగాయని భావించిన ప్రభుత్వం.. భూ అక్రమాలు చోటు- చేసుకున్న జిల్లాలలో జిల్లా ఇంచార్జ్ మంత్రులు నుండి నివేదికలను గత సమావేశంలో కోరారు.. ఈ సమావేశంలో వాటిపైన చర్చిం చనున్నారు.. వీటితో పాటు- నగర వనాలు, పచ్చదనం, ఎకో టూరిజంవంటి అంశాలపై అటవీ, పర్యావరణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. సంక్షేమ పథకాల అమలుపై ఆయా శాఖల కార్యదర్శుల ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.. పీ4 కార్యక్రమంపై ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి వివరించనున్నారు.. ఇక, వేసవి కాలంలో తాగునీటి సమస్య, పశుగ్రాసం, పశువులకు తాగునీటి లభ్యత, సీజనల్ వ్యాధుల నివారణ, ఉపాధి హామీ పథకం పనులు వంటి అంశాలు ప్రధానంగా చర్చకు రానున్నాయి. మరోవైపు, సీఎం చంద్రబాబు కీలకంగా భావిస్తున్న పీఎం. సూర్య ఘర్ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో పది వేల రూఫ్-టాప్ సోలార్ ప్యానళ్ల ఏర్పాటు- ప్రణాళిక పై ఇంధన శాఖను కూడా నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికే విజయానంద్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. తన తొమ్మిది నెలల పరిపాలన తీరుతెన్నులపై ప్రజాభిప్రాయాన్ని ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వివరించనున్నారు. రెండో రోజు సాయంత్రం 5 గంటల తరువాత గంట సేపు శాంతిభద్రతల పై చర్చించనున్నారు. సీఎం ముగింపు ఉపన్యాసం చేయనున్నారు.. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో ప్రభుత్వం సీరియస్ గా దృష్టి పెడుతోంది.. గంజాయి.. మాదక ద్రవ్యాలు.. డ్రగ్స్ ఇలాంటి వాటి విషయంలో సీరియస్ యాక్షన్ ఉండాలని ఎస్పీలకి సీఎం దిశా నిర్దేశర చేయనున్నారు...

# రూ.5258.68 కోట్లతో టిటిడి వార్షిక బడ్జెట్

**ఇతరదేశాల్లోనూ శ్రీవారి ఆలయాల నిర్మాణం**

**ఇందుకోసం టిటిడి కొత్తగా ట్రస్ట్ ఏర్పాటు**

**టిటిడిలో అన్యమత ఉద్యోగుల తొలగింపు**

**టిటిడి పాలకమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు**

తిరుమల,మార్చి24(సాక్ష్యం): 2025-26వ సంవత్సరం వార్షిక బడ్జెట్‌ను రూ.5258.68 కోట్లతో టిటిడి పాలకమండలి ఆమోదించింది. పాలకమండలిలో తీసుకున్న నిర్ణయాలనుటీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాకు వెల్లడించారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి వేరేచోట భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. అలిపిరి వద్ద ఉన్న 35.24 ఎకరాలతో పాటు- 15ఎకరాల టూరిజం భూమిని టీటీడీ స్వాధీనం చేసుకొని.. ప్రత్యామ్నాయంగా 50ఎకరాల భూమిని మరో ప్రదేశంలో ప్రభుత్వానికి కేటాయిస్తామని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. మన దేశంలోనే కాక ఇతర దేశాల్లో కూడా శ్రీవారి ఆలయాలను నిర్మిస్తామని నాయుడు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సోమవారం చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. శ్రీవాణి ట్రస్టుతో పాటు నూతనంగా ఏర్పాటు చేయబోయే మరో ట్రస్టు ద్వారా వచ్చే విరాళాలతో ఈ ఆలయాలను నిర్మిస్తామని అన్నారు. శ్రీవారి ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ప్రత్యేకంగా కమిటీని నియమిస్తున్నామని చెప్పారు. శ్రీవారి ఆస్తులకు సంబంధించి న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. టీటీడీలో అన్యమత ఉద్యోగస్తులను తొలగిస్తామని ప్రకటించారు. దేశంలోని అన్ని రాష్ట్రాలరాజధానుల్లో శ్రీవారి ఆలయాలు నిర్మిస్తామని, ఇందుకు ఇప్పటికే పలువురు సీఎంలు ఆలయ నిర్మాణాలకు ఆమోదం తెలిపారని గుర్తుచేశారు. ఏపీలో పలు చోట్ల నిలిచిపోయిన దేవాలయాలను పునర్ నిర్మించాలని ఈ సమావేశంలో నిర్ణయించామని నాయుడు వెల్లడించారు. పోటు కార్మికులకు జీఎస్టీ భారం లేకుండా జీతం రూ.43 వేలు చెల్లించేలా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. సైన్స్ సిటీకి కేటాయించిన 20 ఎకరాల స్థలాలను రద్దు చేశామన్నారు. ఉద్యోగులకు మూడు నెలలకు ఒక్కసారి సుపథం ద్వారా




దర్శనం కల్పిస్తామని ప్రకటించారు. లైసెన్స్ లేని హ్యాకర్ల నిర్మూలనకు రెవెన్యూ, విజిలెన్స్ శాఖ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఉద్యోగుల నేమ్ బ్యాడ్జ్‌లు ఏర్పాటుపై అధ్యయనం చేశామని తెలిపారు. వీఐపీ బ్రేక్ దర్శనాలు గతంలో మాదిరిగానే ఉదయం 6 గంటలకు ప్రారంభించాలని సూచించామని చెప్పారు. తిరుపతి గంగమ్మ, తలకోన, కర్నూల్ జిల్లాలో బుగ్గ, అనకాపల్లిలోని ఉపమాక, ధర్మవరం, తెలంగాణలోని కొడంగల్, సికింద్రాబాద్, కరీంనగర్‌లలో నూతనంగా ఆలయాలు నిర్మిస్తున్నామని ప్రకటించారు. 180 మంది కాంట్రాక్టు లెక్చరర్‌లకు జీత భత్యాల పెంపుపై కమిటీ వేశామని చెప్పారు. వికలాంగులు, వృద్ధులకు అఫ్‌లైన్‌లో టికెట్స్ జారీపై కమిటీ వేశామని అన్నారు. పాత ఆగమ సలహా మండలిని రద్దు చేశామని.. త్వరలోనే నూతన కమిటీని నియమిస్తామని స్పష్టం చేశారు. శ్రీనివాసం స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేశామని అన్నారు. గూగుల్ సంస్థ ద్వారా తిరుమల కార్యకలాపాల్లో అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగిస్తున్నట్లు బీఆర్ నాయుడు పేర్కొన్నారు. సమావేశంలో ఇవో, జెఇవో తదితరులతో పాటు పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం...

**క్షయ వ్యాధి నివారణ పై ప్రజలలో అవగాహన కల్పిస్తున్నాం..**
**చికిత్స, పౌష్టికాహారం అందించి రోగులను ఆరోగ్యవంతులుగా చేస్తున్నాం.**
**జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా. జె.ఉషారాణి**

విజయవాడ,మార్చి24(సాక్ష్యం): క్షయ వ్యాధి రోగులను గుర్తించి చికిత్సతో పాటు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించి వ్యాధిని నివారించడం ద్వారా క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.జె.ఉషారాణి తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా.జె. ఉషారాణి, డియం అండ్ హెచ్‌వో డా.యం. సుహాసిని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎ.వెంకటేశ్వరావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. జె. ఉషారాణి మట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ పట్ల ప్రజలలో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 10 చికిత్స కేంద్రాల ద్వారా 70 వేల 947 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. గత ఏడాది 6,404 క్షయవ్యాధిగ్రస్తులకు, ఈఏడాది ఇప్పటివరకు 1,324 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. నిక్షయ్ పోషన్ యోజన పథకం ద్వారా వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల రూ.500లతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. రోగులకు అందించే 500 రూపాయలను మొత్తాన్ని ఈ నెల నుండి ప్రభుత్వం 1000 రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. క్షయ వ్యాధి సోకిన వారితో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో 48 నిక్షయ్ మిత్రలను ఏర్పాటు చేసి 2,411 మంది రోగులకు ప్రతి నెల పౌష్టికాహార కిట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆమె



తెలిపారు. గత ఏడాది జిల్లాలో క్షయ వ్యాధిగ్రస్తులు లేని గ్రామాలుగా నందిగామ మండలం తొర్రగుడిపాడు, వత్సవాయి మండలం ఇందుగపల్లి, జి కొండూరు మండలం చిన నందిగామ, చంద్రలపాడు మండలం ఏటూరు గ్రామాలను గుర్తించడం జరిగిందని ఈ ఏడాది ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు, నందిగామ మండలం పల్లగిరి గ్రామ పంచాయతీలు ఎంపిక అయ్యాయని ఆయా గ్రామాలకు జిల్లా కలెక్టర్ ద్వారా టిబి ముక్తి పంచాయతీ ప్రసంశా పత్రాలను అందజేస్తున్నట్లు డా. ఉషారాణి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. యం. సుహాసిని మట్లాడుతూ వైద్య అధికారులు, సిబ్బంది జిల్లాలో ప్రతి గ్రామంలో పర్యటించి క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాదపడేవారు, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి టిబి లక్షణాలను ఉన్నవారికి పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలలో నిర్వహించే వైద్య పరీక్షలలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తే సంబంధిత రోగుల సమాచారాన్ని తప్పనిసరిగా జిల్లా క్షయ నివారణ అధికారిని దృష్టికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. క్షయ సమూలంగా నివారించేందుకు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. క్షయ వ్యాధి రోగులకు సరైన పౌష్టికాహారం లభించక వ్యాధి నుండి ఉపసమనం పొందలేకపోతున్నారన్నారు. దాతలు ముందుకు వచ్చి రోగులకు ఆరు నెలలపాటు పౌష్టికాహారాన్ని అందించగలిగితే ప్రభుత్వం అందించే మందుల ద్వారా వ్యాధిని పూర్తిగా నివారించగలుగుతామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ నర్సంగ్ కళాశాల, డా. రమేష్ నర్సింగ్ కళాశాల విద్యార్థినులు క్షయ వ్యాధి నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రదర్శించిన కళా రూపాలు, రంగవల్లులు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అవగాహన ర్యాలీలో జిల్లా మలేరియా అధికారి డా. మోతిబాబు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శరత్, ప్రభుత్వ ఆసుపత్రి పల్మనాలజీ డిపార్టిమెంట్ హెచ్‌వోడి డా. సుధీనా, డా. శిరీష, డిప్యూటీ ఆర్‌యంవో డా.శోభారాణి, క్షయ వ్యాధి నివారణ అధికారులు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, పాత ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమరావతిలో జార్జియా వర్సిటీ

రాష్ట్రప్రభుత్వంతో కీలక ఒప్పందం

అమరావతి,మార్చి24(సాక్ష్యం): అమెరికాకు చెందిన ప్రముఖ విద్యాసంస్థ జార్జియా నేషనల్ యూనివర్సిటీ అమరావతిలో కాలుమోపనుంది. ఇక్కడి విద్యార్థులకు అమెరికా తరహా ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉన్న ప్రభుత్వం ఈ మేరకు జార్జియాతో ఒప్పంద చేసుకుంది.ఈ మేరకు రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం చేసుకుంది. ఉండవల్లిలోని నివాసంలో జరిగిన కార్యక్రమంలో జీఎన్‌యూ,




ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం అమరావతిలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీ- స్థాపించడానికి జీఎన్‌యూ సుమారు రూ.1,300 కోట్లు- పెట్టుబడి పెట్టనుంది. ఈ ఒప్పందంతో 500 మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో అమరావతిలో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ ముందుకొచ్చింది. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. జీఎన్‌యూతో ఒప్పందం రాష్ట్ర విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందన్నారు. విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న తమ ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్య ప్రమాణాలను మెరుగుపర్చడం, గ్లోబల్ ఎక్స్‌పోజర్, పాఠ్యాంశాలను మెరుగుపర్చడం, అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడం, పరిశోధన, నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యమని లోకేశ్ వెల్లడించారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన టెక్నాలజీ, బిజినెస్, హెల్త్ కేర్ రంగాల్లో విద్యార్థులకు జీఎన్‌యూ నైపుణ్యాలను అందిస్తుందన్నారు.

## సొంతంగా సాధన చేస్తోన్న ఇషాన్ కిషన్

ఏడాదిన్నార క్రితం బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయి, జాతీయ జట్టుకు దూరమై, విమర్శలను ఎదుర్కొన్న ఇషాన్ కిషాన్.. అప్పటి నుంచి వరుస శతకాలు బాదుతూ జాతీయ జట్టు సెలక్టర్లకు గట్టి సందేశం పంపుతూనే ఉన్నాడు. కానీ అతడిని ఎవరూ పట్టించుకోలేదు. అయినా కూడా అతడు, తన ప్రయత్నాన్ని ఆపలేదు. కొనసాగిస్తూనే ఉన్నాడు. అలా ఇప్పుడు ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ వర్సెస్ రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌లో మెరుపు శతకం బాది క్రికెట్ అభిమానులను ఆకట్టుకోవడంతో పాటు మరోసారి సెలక్టర్లకు గట్టి సందేశం పంపాడు.అయితే ఇషాన్ కిషాన్ జర్నీ మొత్తాన్ని గమనిస్తే.. అతడు జాతీయ జట్టులో స్థానం కోసం ఎంతలా ప్రయత్నిస్తున్నాడో, శ్రమిస్తున్నాడో అర్థమవుతోంది. బీసీసీఐ, నేషనల్ టీమ్ కు దూరంగా తనను పక్కన పడేస్తే.. ఇషాన్ కిషన్ అక్కడితో ఆగిపోలేదు. తనలో ఉన్న కసిని అంతా పోగుచేసి, సొంతంగా సాధన మొదలుపెట్టాడు.గతంలో ముంబయి ఇండియన్స్ గ్రౌండ్ ఘన్సోలీలో సాధన చేసే అతడు.. ఆ తర్వాత పట్నాలో స్వయంగా తన సొంత అకాడమీని స్థాపించుకుని అందులోనే ప్రాక్టీస్ చేయడం మొదలుపెట్టాడు. అక్కడే తనని తాను మరింత రాటుదేలేలా చేసుకున్నాడు. రోజుకు రెండు పూటలా, ఏకాగ్రతో క్రికెట్ నైపుణ్యాలపైనే దృష్టి పెట్టి తీవ్రంగా సాధన చేశాడు."అతడు రోజుకు రెండు పూటలా శిక్షణ చేశాడు. పగలు పూట 2-3 గంటల పాటు క్రికెట్ స్కిల్స్ పై పూర్తి దృష్టి పెట్టి, ఎంతో తీవ్రతతో ప్రాక్టీస్ చేశాడు. సాయంత్రం పూట 1-2 గంటల పాటు వర్కౌట్స్ లేదా స్పీడ్ ట్రైనింగ్ చేశాడు. ట్రైనింగ్ కోసం మరే ఇతర చోటికి వెళ్లలేదు. అదే ఈ రోజు అతడిని బలమైన, మెరుపు సెంచరీ చేసేలా చేసింది" అని క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి."కొన్ని సార్లు మనకు మార్పు అవసరం. అతడికి కూడా అంతే. మన చుట్టూ ఉన్న వాతావరణం కూడా మారుతూ ఉండాలి. అతడు ముంబయి జట్టును వదిలి ఈ కొత్త జట్టులోకి రావడం వల్లే ఈ ఫలితం వచ్చింది." అని ఇషాన్ కిషన్ సెంచరీపై న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సైమన్ డౌల్ అన్నాడు.



# ఇషాన్ కిషన్‌కు గాయం

### రాబోయే మ్యాచ్‌లలో ఆడతాడా?

ఆదివారం జరిగిన మొదటి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తొలి విజయాన్ని అందుకుంది. రాజస్థాన్ రాయల్స్ బౌలర్ల తుక్కు రేగొట్టింది. అయితే ఈ మ్యాచ్‌కు సంబంధించిన ఓ వీడియో మాత్రం ఎస్ఆర్‌హెచ్ ఫ్యాన్స్‌ను కంగారు పెట్టిస్తోంది. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసి కదంతొక్కిన ఇషాన్ కిషన్ గాయపడి కిందపడి గిలగిల కొట్టుకుంటున్న వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ గాయంతో ఏమైనా చేస్తుందా అని టెన్షన్ పడుతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ 44 పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను ఓడించింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయంలో ఇషాన్ కిషన్‌దే కీలక పాత్ర. ఇషాన్ కిషన్ 47 బంతుల్లో నాటౌట్‌గా 106 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 6 సిక్సర్లు బాదాడు. అయితే ఇదే మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ ఇషాన్ కిషన్ బౌండరీ వద్ద గాయపడ్డారు. రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్‌లోని 18వ ఓవర్‌లో జరిగిందీ ఘటన. ఇషాన్ కిషన్ బౌండరీ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న టైంలో గాయపడ్డారు. బంతిని ఆపేందుకు యత్నించాడు. బంతి మాత్రం బౌండరీ దాటేసింది. కానీ ఇషాన్ కిషన్ నొప్పితో బాధపడుతున్నట్లు కనిపించాడు. గాయపడిన తర్వాత, మళ్ళీ ఫీల్డింగ్ కోసం మైదానంలోకి తిరిగి రాలేదు. బౌండరీ ఆపేందుకు ట్రై చేసి గాయపడిన ఇషాన్ కిషన్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బౌండరి ఆపలేకపోయినా మోకాలికి గాయమైన సంగతి అందులో స్పష్టంగా కనిపిస్తోంది. బాధతో కుంటుతూ నడిచే వీడియోను షేర్ చేస్తూ ఏమైందని ఫ్యాన్స్ ఆరా తీస్తున్నారు. ఇషాన్ కిషన్ గాయం తీవ్రం కాకూడదని సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు యాజమాన్యం, అభిమానులు ఆశిస్తున్నారు.సన్‌రైజర్స్ హైదరాబాద్ రాజస్థాన్ రాయల్స్‌ను 44 పరుగుల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 286 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఇషాన్ కిషన్ 47 బంతుల్లో 106 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ట్రావిస్ హెడ్ 31 బంతుల్లో 67 పరుగులు చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇచ్చిన 286 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్లకు 242 పరుగులే చేయగలిగింది. రాజస్థాన్ రాయల్స్ తరఫున ధ్రువ్ జురెల్ 35 బంతుల్లో 70 పరుగులు చేశాడు. సంజు సామ్సన్ 37 బంతుల్లో 66 పరుగులు చేశాడు. హెట్‌మైర్ 23 బంతుల్లో 42 పరుగులు చేశాడు. శనివారం ప్రారంభమైన ఐపీఎల్‌లో మొత్తం ఇప్పటి వరకు మూడు మ్యాచ్‌లు జరిగాయి. అందులో చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) ముంబై ఇండియన్స్ (%వీ×%)ను ఓడించింది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలోని ముంబై ఇండియన్స్ 4 వికెట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ (%జా=ు%) రాజస్థాన్ రాయల్స్ (%==%)ను 44 పరుగుల తేడాతో ఓడించింది. తొలి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌ను ఆర్సీబీ ఓడించింది. ఆదివారం జరిగిన రెండు మ్యాచ్‌ల తర్వాత పాయింట్ల పట్టికలో పాట్ కమ్మిన్స్ నాయకత్వంలోని సన్‌రైజర్స్ హైదరాబాద్ 2 పాయింట్లు, 2.200 నికర రన్ రేట్‌తో టాప్‌లో ఉంది. తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు 2 పాయింట్లు, 2.137 నికర రన్ రేట్‌తో రెండో స్థానంలో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ రెండు పాయింట్స్, నెట్ రన్ రేట్ 0.493తో మూడో స్థానంలో ఉంది. టాప్-3 జట్ల పాయింట్లు సమానంగా ఉన్నప్పటికీ నెట్ రన్ రేట్ ఆధారంగా స్థానాలు ఉన్నాయి.

# సన్‌రైజర్స్ రికార్డులు చూస్తే వణుకు పుట్టాల్సిందే

ఊహించినట్లుగానే సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి తన బ్యాటింగ్ పవర్ చూపించింది. ఐపీఎల్ 2025లో ఉప్పల్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పరుగుల సునామీ సృష్టించింది. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లను ఉతికిఆరేశారు హైదరాబాద్ బ్యాటర్లు. అంతేకాదు ఐపీఎల్ చరిత్రలోనే రెండవ అత్యధిక స్కోరు సాధించి రికార్డుల్లోకి ఎక్కారు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిపోయి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న హైదరాబాద్ జట్టుకు మంచి ఆరంభం లభించింది. మొదటి 6 ఓవర్లలో 94 పరుగులు రాబట్టింది.

ఇది ఐపీఎల్ చరిత్రలో పవర్‌ప్లేలో నమోదైన మూడవ అత్యధిక స్కోరు. ఈ లిస్టులో మొదటి రెండు రికార్డులు కూడా హైదరాబాద్ పేరిట ఉన్నాయి. హైదరాబాద్ ప్లేయర్ ఇషాన్ కిషన్.. ఆ ఫ్రాంచైజీ తరఫున తొలి మ్యాచ్ ఆడగా.. మొదటి మ్యాచ్‌లోనే 45 బంతుల్లో సెంచరీ సాధించాడు.

ఇది ఐపీఎల్ 2025లో తొలి సెంచరీ కాగా.. కిషన్ ఐపీఎల్ కెరీర్‌లోనూ మొదటి సెంచరీ కావడం విశేషం. మరోవైపు టీ20లలో ఇప్పటిదాకా నాలుగు 250ం స్కోర్లు చేసి రికార్డు సృష్టించింది సన్‌రైజర్స్. అలాగే ఈ ఒక్క మ్యాచ్‌లోనే ఏకంగా 528 పరుగులు వచ్చాయి. హైదరాబాద్ 286 రన్స్ చేయగా.. చేదనలో రాజస్థాన్ 242 పరుగులు చేసింది. దీంతో ఇది ఐపీఎల్ చరిత్రలోనే రెండో అత్యధిక స్కోర్ కావడం గమనార్హం. ఇరు జట్ల ఆటగాళ్లు 30 సిక్సర్లు, 51 ఫోర్లు బాదారు. అటు రాజస్తాన్ రాయల్స్ బౌలర్ జోఫ్రా ఆర్చర్ ఈ మ్యాచ్‌లో 76 పరుగులు సమర్పించుకుని.. చెత్త గణాంకాలను నమోదు చేశాడు.





## తమ్ముడిపైనే సోదరి సెటైర్లు!

ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ దీపక్ చాహర్‌పై అతని సోదరి మాలతి చాహర్ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. తన సోదరుడు చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు కట్టప్పలా వెన్ను పోటు పొడిచాడని సోషల్ మీడియా వేదికగా పేర్కొంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో దీపక్ చాహర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. అటు బ్యాట్‌తో.. ఇటు బంతితో సత్తా చాటాడు. ముఖ్యంగా 9వ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి 15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 28 పరుగులతో అజేయంగా నిలిచి ముంబై ఇండియన్స్‌కు 155 పరుగుల పోరాడే లక్ష్యాన్ని అందించాడు. అనంతరం బౌలింగ్‌లో ఓ వికెట్ తీసాడు. అయితే గత సీజన్ వరకు దీపక్ చాహర్ చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో అతన్ని ముంబై ఇండియన్స్ రూ. 9.25 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. వేలంలో దీపక్ చాహర్ కోసం పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో ముంబై ఇండియన్స్ తీవ్రంగా పోటీ పడింది. దీపక్ చాహర్ కోసం సీఎస్‌కే కూడా గట్టిగా ప్రయత్నించింది. కానీ ముంబై భారీ ధర పెట్టడంతో వెనకడుగు వేసింది. తొలి మ్యాచ్‌లోనే దీపక్ చాహర్ ఆ డబ్బులకు న్యాయం చేశాడు. దీపక్ చాహర్ ప్రదర్శనను ఉద్దేశించి మాలతి చాహర్.. ఇన్‌స్టా వేదికగా బాహుబలి సీన్‌లోని కట్టప్ప వెన్ను పోటు పొడిచే సన్నివేశాన్ని షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. చాహర్ వెన్ను పోటు పొడిచాడనే ఉద్దేశంతో ధోనీ కూడా మ్యాచ్ అనంతరం అతన్ని బ్యాట్‌తో బాదాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 155 పరుగులే చేసింది. సూర్యకుమార్ యాదవ్(26 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 29), తిలక్ వర్మ(25 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 31)టాప్ స్కోరర్లుగా నిలిచారు. చివర్లో దీపక్ చాహర్(15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 28 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. అనంతరం సీఎస్‌కే 19.1 ఓవర్లలో 6 వికెట్లకు 158 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది.



# ఐపీఎల్ 2025లో కొత్త వివాదం

### క్రికెటర్ పై హర్భజన్ సింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు ప్యానెల్ నుంచి తప్పించాలని డిమాండ్

ఐపీఎల్ 2025లో కొత్త వివాదం తలెత్తింది. సీఎస్కే - ముంబయి మ్యాచులో కామెంటేటర్ గా వ్యవహరించిన టీమిండియా మాజీ ప్లేయర్ హర్భజన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారీ తీశాయి. భజ్జీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడని క్రికెట్ అభిమానులు ఆరోపిస్తూ.. అతడిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. అతడిని కామెంటేటరీ ప్యానెల్ నుంచి తప్పించాలని డిమాండ్లు చేస్తున్నారు. గత కొద్ది కాలంగా ఆటకు దూరంగా ఇంగ్లాండ్ స్టార్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్.. ఐపీఎల్ తాజా సీజన్ లో అడుగుపెట్టాడు. అయితే ఈ రాజస్థాన్ బౌలర్.. సన్‌రైజర్స్ బ్యాటర్ల దెబ్బకు విలవిలలాడాడు. నాలుగు ఓవర్ల ఫుల్ స్పెల్ వేసిన అతడు.. తొలి ఓవర్ లోనే 23 పరుగులు సమర్పించుకున్నాడు. ఆ తర్వాత 12, 22,23.. ఇలా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. తద్వారా 76 పరుగులతో ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త గణాంకాలు నమోదు చేశాడు.

దీంతో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్ పై విమర్శలు వచ్చాయి.అయితే ఇదే సమయంలో జోఫ్రా అర్చర్ బౌలింగ్ ను ఉద్దేశిస్తూ మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ కాంట్రవర్సీ కామెంట్స్ చేశాడు. మ్యాచ్ సమయంలో ఆర్చర్‌ను 'కాలీ ట్యాక్సీ'తో పోల్చాడు. లండన్‌లో కాలీ (బ్లాక్ కలర్) ట్యాక్సీల మీటర్లలాగా.. ఆర్చర్ మీటర్ కూడా ఈ రోజు పెరిగిపోతోంది అని కాస్త ఘాటు వ్యాఖ్యలు చేశాడు. దీంతో ఈ కామెంట్స్ వివాదాస్పదంగా మారింది. ఇది విన్న క్రికెట్ అభిమానులు.. భజ్జీ జాత్యహంకార వ్యాఖ్యలు చేశాడని ఆరోపిస్తున్నారు. కామెంట్రీ ప్యానెల్ నుంచి హర్భజన్‌ను సస్పెండ్ చేయాలని అంటున్నారు. చూడాలి మరి ఈ ఆరోపణలపై హర్భజన్ సింగ్ ఎలా స్పందిస్తాడో..





# ధోనీని స్లెడ్జ్ చేసిన దీపక్ చాహర్.. తన దైన శైలిలో రిప్లై ఇచ్చిన ధోనీ

ఐపీఎల్ 2025లో ఆదివారం ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజ బ్యాటర్ ఎంఎస్ ధోనీని ముంబై ఇండియన్స్ పేసర్ దీపక్ చాహర్ స్లెడ్జ్ చేయాలని చూశాడు. అతను బ్యాటింగ్ కు వచ్చిన సమయంలో సిల్లీ మిడాఫ్ లో నిలబడి, చప్పట్లు చరుస్తూ దీపక్ అత్యుత్సాహం ప్రదర్శించాడు. అదే విధంగా ఏదో మాట్లాడుతూ.. చిన్నగా స్లెడ్జింగ్ చేసినట్లు అనిపించింది. దీంతో చెన్నై స్టేడియం మొత్తం హోరెత్తిపోయింది. అయితే అప్పటికే చెన్నై విజయం ఖాయం అయిపోవడంతో తను సరదాగానే ఇలా చేస్తున్నట్లు అందరికీ అర్థం అయింది. ఇక ఈ మ్యాచ్ లో ధోనీ రెండు బంతులాడి పరుగులేమీ చేయలేదు. మరో ఓపెనర్ రచిన్ రవీంద్ర సిక్సర్ తో మ్యాచ్ ను ముగించాడు. మ్యాచ్ ముగిశాక ప్లేయర్లు కరచాలనం చేసేటప్పుడు అత్యుత్సాహం ప్రదర్శించిన చాహర్ కు తన దైన శైలిలో రిప్లై ఇచ్చాడు. తాజాగా ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలైంది.



అభిమానులు తమకు తోచిన కామెంట్లు చేస్తూ, లైకులు, షేర్లు చేస్తున్నారు. ప్లేయర్లు కరాచలనం చేసేటప్పుడు తన దగ్గరికి వచ్చిన చాహర్ ను చూసి నవ్వుతూ, తన బ్యాట్ తో వెనకాల ధోనీ ఒక్కటిచ్చాడు.

ఈ సీన్ అక్కడున్న వారిని పులకరింప చేసింది. నిజానికి ధోనీ, చాహర్ మధ్య గురు శిష్యుల అనుబంధం ఉ ఒదనడంలో ఎలాంటి సందేహం లేదు. అనామకంగా ఉన్న చాహర్ ను సీఎస్కేలోకి తీసుకుని, తనని మేటి పేసర్ గా మలిచాడు ధోనీ. అతని శిక్షణలో రాటు దేలిన చాహర్.. ఏకంగా టీమిండియాలోకి అరంగేట్రం చేశాడు. ఇప్పుడు ముంబైకి ప్రధాన పేసర్లలో ఒకడిగా మారాడు. ఐపీఎల్లో ముంబో మరో చెత్త రికార్డును మూటగట్టుకుంది. సీజన్ తొలి మ్యాచ్ ను వరుసగా 13వ సారి ఓడిపోయిన జట్టుగా నిలిచింది. ఎప్పుడో 2012లో సీజన్ తొలి మ్యాచ్ ను గెలిచిన ముంబై, ఆ తర్వాత ఆడిన ప్రతి తొలి మ్యాచ్ ఓడిపోతూ వస్తోంది. ఈ మ్యాచ్ లో కెప్టెన్ మారిన ముంబై రాత మారలేదు. కొత్త సారథి సూర్య కుమార్ యాదవ్ సైతం జట్టును గెలిపించలేక పోయాడు. ఇక ఐపీఎల్లో ముంబైపై చెన్నై ఆధిపత్యం కొనసాగుతోంది. కరోనా తర్వాత ఆడిన ఏడు మ్యాచ్ ల్లో ఆరింటిలో చెన్నై విజయం సాధించింది. దీంతో ఈ సీజన్లో సొంతగడ్డపై ఆడిన తొలి మ్యాచ్ లో విజయం సాధించిన రెండో టీమ్ గా నిలిచింది.

# మ్యాడ్ స్క్వేర్'లో 'మ్యాడ్'ని మించిన కామెడీ ఉంటుంది: మ్యాడ్ గ్యాంగ్

బ్లాక్ బస్టర్ చిత్రం 'మ్యాడ్'కి సీక్వెల్ గా రూపొందుతోన్న 'మ్యాడ్ స్క్వేర్' కోసం సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ ప్రధాన పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు.

శ్రీకర స్టూడియోస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. మార్చి 28న విడుదల కానున్న 'మ్యాడ్ స్క్వేర్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా తాజాగా మీడియాతో ముచ్చటించిన మ్యాడ్ గ్యాంగ్ నార్నె నితిన్, సంగీత్ శోభన్, రామ్ నితిన్ సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.

**మీ ముగ్గురి కాంబినేషన్ బాగుంది. ఇతర సినిమాల్లో కూడా కలిసి నటిస్తారా?**

రామ్ నితిన్: మ్యాడ్ అనేది మాకు ఎంతో స్పెషల్ మూవీ. మ్యాడ్ వరకే ఆ ప్రత్యేకత ఉంటే బాగుంటుంది అనిపిస్తుంది.

సంగీత్ శోభన్: ఇప్పటిదాకా అయితే దాని గురించి ఆలోచించలేదు.

**ఈ చిత్రానికి మెయిన్ హీరో ఎవరంటే ఏం చెప్తారు?**

వినోదమే ఈ సినిమాకి మెయిన్ హీరో. ఆ వినోదమే మ్యాడ్ స్క్వేర్ ని నడిపిస్తుంది.

**మ్యాడ్ స్క్వేర్ తో ఎంత మ్యాడ్ క్రియేట్ చేయబోతున్నారు?**

రామ్ నితిన్: మ్యాడ్ తో పోలిస్తే మ్యాడ్ స్క్వేర్ లో కామెడీ ఎక్కువ ఉంటుంది. ఈసారి అశోక్(నార్నె నితిన్), మనోజ్(రామ్ నితిన్) పాత్రలు కూడా ఎక్కువ వినోదాన్ని పంచుతాయి. ప్రేక్షకులు ఈ కామెడీని బాగా రిసీవ్ చేసుకుంటారని నమ్ముతున్నాము.

**మ్యాడ్ స్క్వేర్ కోసం ఎలాంటి కసరత్తులు చేశారు?**

రామ్ నితిన్: మ్యాడ్ నా మొదటి సినిమా. ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారు అనే భయం కాస్త ఉండేది. మ్యాడ్ స్క్వేర్ కి ఎలాంటి భయం లేదు. చాలా కాన్ఫిడెంట్ గా చేశాము. దాంతో పర్ఫామెన్స్ ఇంకా బెటర్ గా వచ్చింది.

నార్నె నితిన్: మ్యాడ్ లో ప్రతి పాత్రకు ఒక ట్రాక్ ఉంటుంది. నా పాత్ర మొదట కాస్త సీరియస్ గా ఉంటుంది. చివరికి వచ్చేసరికి మిగతా పాత్రల్లాగా కామెడీ చేస్తుంటాను. ఇప్పుడు మ్యాడ్ స్క్వేర్ లో పూర్తి కామెడీ పాత్రలో కనిపిస్తాను. అందుకు తగ్గట్టు నన్ను నేను మలుచుకున్నాను.

సంగీత్ శోభన్: మ్యాడ్ విజయం ఇచ్చిన కాన్ఫిడెన్స్ తో మ్యాడ్ స్క్వేర్ ను ఆడుతూపాడుతూ చేశాము. ఇంకా ఎక్కువ నవ్వించాలనే ఆలోచన తప్ప, ప్రత్యేక కసరత్తులు చేయలేదు.

**సీక్వెల్ చేద్దామని చెప్పినప్పుడు ఎలా ఫీల్ అయ్యారు?**

రామ్ నితిన్: చాలా హ్యాపీగా ఫీల్ అయ్యాము. మ్యాడ్ షూటింగ్ పూర్తవుతున్న సమయంలో మంచి టీంని మిస్ అవుతున్నాను అనే బాధ ఉండేది. కానీ, సినిమా విడుదలై పెద్ద హిట్ అవ్వడం, వెంటనే సీక్వెల్ అనడంతో.. చాలా ఆనందించాము.

**నిర్మాత నాగవంశీ గారు ఈ సినిమాలో కథ లేదు అన్నారు కదా?**

నార్నె నితిన్: బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి సినిమాల నుంచి కథ ఆశించాలి. ఇది నవ్వించడమే లక్ష్యంగా తీసిన సినిమా. అందుకే పెద్ద కథ ఉంటుందని ఆశించకండి, సరదాగా నవ్వుకోవడానికి రండి అనే ఉద్దేశంతో నాగవంశీ గారు చెప్పారు.

సంగీత్ శోభన్: ఒక సినిమా మనం ఏ ఉద్దేశంతో చేశామనేది ముందే ప్రేక్షకులకు తెలిసేలా చేస్తే మంచిది. ఇది నవ్వించడానికి తీసిన సినిమా కాబట్టి, ఆ అంచనాలతో ప్రేక్షకులు థియేటర్లకు రావాలనే ఉద్దేశంతో అలా చెప్పాము.

**మ్యాడ్ విషయంలో నాగవంశీ గారి పాత్ర ఎంత ఉంది?**

రామ్ నితిన్: నాగవంశీ గారి పాత్రే కీలకం. ఆయన ఎప్పుడూ సినిమా గురించే ఆలోచిస్తూ ఉంటారు. నన్ను కేవలం ఒక వెబ్ సిరీస్ లో చూసి, మనోజ్ పాత్రకు సరిపోతానని సూచించారంటే.. నాగవంశీ గారు సినిమా గురించి ఎంత ఆలోచిస్తారో అర్థం చేసుకోవచ్చు. అలాగే ఆయన దర్శకుడిని, నటీనటులను నమ్మి పూర్తి స్వేచ్ఛను ఇస్తారు.

**సినిమాలో హీరోయిన్ పాత్రలు ఉంటాయా?**

నార్నె నితిన్: మొదటి భాగానికి కొనసాగింపుగా వారి పాత్రలు మా జీవితాల్లో ఉంటాయి. కానీ, వారు తెర మీద కనిపించరు.

**మ్యాడ్ స్క్వేర్ ఎలా ఉండబోతుంది?**

సంగీత్ శోభన్: మ్యాడ్ విజయానికి కారణం వినోదం. అదే మా బలం. దానిని దృష్టిలో పెట్టుకొని పూర్తి వినోద భరిత చిత్రంగా మ్యాడ్ స్క్వేర్ ను మలచడం జరిగింది. అలాగే ఈ సినిమాలో కామెడీ పూర్తిగా కొత్తగా ఉంటుంది.

**కుటుంబ ప్రేక్షకులు చూసేలా సినిమా ఉంటుందా?**

సంగీత్ శోభన్: మొదటి పార్ట్ సమయంలో కూడా ఇలాంటి అనుమానాలే వ్యక్తమయ్యాయి. కానీ, సినిమా విడుదలైన తర్వాత కుటుంబ ప్రేక్షకులు ఎంతో ఆదరించారు. మ్యాడ్ స్క్వేర్ ను కూడా క్లీన్ కామెడీ ఫిల్మ్ గానే రూపొందించాము. వంశీ గారు చెప్పినట్టు ముఖ్యంగా పెళ్లి సీక్వెన్స్ అందరికీ నచ్చుతుంది.

**లడ్డు పాత్ర ఎలా ఉండబోతుంది?**

సంగీత్ శోభన్: మ్యాడ్ లో కంటే మ్యాడ్ స్క్వేర్ లో లడ్డు పాత్ర మరింత కామెడీగా ఉంటుంది. మేము ముగ్గురం కలిసి లడ్డుని ఫుల్ గా ఆడుకుంటాము.

**నార్నె నితిన్ గారు మీ బావగారు జూనియర్ ఎన్టీఆర్ ఏమైనా సలహాలు ఇస్తారా?**

నార్నె నితిన్: నా మొదటి సినిమా నుంచి సలహాలు ఇస్తూ ఉన్నారు. దానికి తగ్గట్టుగానే నన్ను నేను మలుచుకుంటున్నాను. భవిష్యత్ లో కూడా ఆయన సలహాలు తీసుకుంటాను.



**మ్యాడ్ ఫ్రాంచైజ్ కంటిన్యూ చేస్తే బాగుంటుంది అనుకుంటున్నారా?**

చేస్తే బాగుంటుంది. కానీ, వెంటనే కాకుండా కాస్త విరామం ఇచ్చి చేస్తే బాగుంటుంది అనుకుంటున్నాము.

# 'కన్నప్ప' ప్రయాణంతో శివ భక్తుడిగా మారిపోయాను..

## రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో డైనమిక్ హీరో విష్ణు మంచు

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ప్రమోషన్స్ జోరందుకున్నాయి. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై డా. మంచు మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ మూవీని ఏప్రిల్ 25న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్‌లో కన్నప్ప టీం పాల్గొంది. ఈ కార్యక్రమంలో విష్ణు మంచు మాట్లాడుతూ.. 'నేను మామూలుగా ఆంజనేయ స్వామి భక్తుడ్ని. కానీ కన్నప్పతో ప్రయాణం ప్రారంభం అవ్వడంతో శివ భక్తుడిగా మారిపోయాను. కన్నప్ప సినిమా అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. ప్రభాస్ పాత్రను ఎంత ఊహించుకున్నా.. అంతకు మించి అనేలా ఉంటుంది. కన్నప్ప ప్రయాణంలో నేను ఎంతో నేర్చుకున్నాను. ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా కన్నప్ప భారీ ఎత్తున రిలీజ్ కాబోతోంది' అని అన్నారు.



బ్రహ్మాజీ మాట్లాడుతూ.. 'కన్నప్ప లాంటి గొప్ప చిత్రంలో ఓ మంచి పాత్రను వేయడం నా అదృష్టం. ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతకు థాంక్స్. మా అందరి కెరీర్ కన్నప్పకి ముందు.. కన్నప్పకి తరువాత అన్నట్టుగా మారుతుంది. నా బర్త్ డే సందర్భంగా కన్నప్పను రిలీజ్ చేస్తున్నారు. విష్ణు నటన చూసి అంతా ఫిదా అవుతారు. మైండ్ బ్లోయింగ్ అనేలా సినిమా ఉంటుంది' అని అన్నారు.రఘుబాబు మాట్లాడుతూ.. ''కన్నప్ప'లాంటి చిత్రంలో నటించే అవకాశం రావడమే అదృష్టం. కన్నప్ప సినిమా అద్భుతంగా వచ్చింది. విష్ణు బాబు ఈ చిత్రంతో మరో స్థాయికి వెళ్తారు. కన్నప్ప చిత్రం ఏప్రిల్ 25న రాబోతోంది. అందరినీ మెప్పించేలా ఈ మూవీ ఉంటుంది' అని అన్నారు.ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. '2015లోనే విష్ణు ఈ కన్నప్ప కథను అనుకున్నారు. 2016 జనవరిలో నేను శ్రీ కాళ హస్తికి వెళ్లి శివుడ్ని దర్శించుకున్నాను. ఆ శివుడే నన్ను ఈ ప్రాజెక్ట్‌లోకి పంపించాడు. అదే శివ లీల. మహా భారతం సీరియల్‌ను అందరూ ప్రేమించారు. కన్నప్పని కూడా అదే స్థాయిలో అందరూ ప్రేమిస్తారు.. గౌరవిస్తారు. మోహన్ బాబు సర్, ప్రభాస్ గారు, మోహన్ లాల్ సర్ వంటి మహామహులెంతో మంది ఈ చిత్రంలో నటించారు. ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం నిర్మించిన సినిమా "అభినవ్ "

"ఆదిత్య", "విక్కీస్ డ్రీమ్", "డాక్టర్ గౌతమ్" వంటి సందేశాత్మక బాలల చిత్రాలతో పసి మనసుల్లో మంచి నాటే ప్రయత్నం చేసి ఎంతోమంది పిల్లల, తల్లిదండ్రుల ప్రశంసలతో పాటు జాతీయ అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్నారు దర్శక నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్. ఆయన శ్రీలక్ష్మి ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ సమర్పణలో సంతోష్ ఫిలిమ్స్ బ్యానర్ పై రూపొందిస్తున్న మరో బాలల చిత్రం "అభినవ్ "(chased padmavyuha). ఈ చిత్రంలో సమ్మెట గాంధీ, సత్య ఎర్ర, మాస్టర్ గగన్, గీతా గోవింద్, అభినవ్, చరణ్, బేబీ అక్షర కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాను చిల్డ్రన్స్ డే సందర్భంగా నవంబర్ 14న రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ఫిలించాంబర్ లో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలోదర్శక, నిర్మాత భీమగాని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ – మన సమాజానికి జాడ్యంలా పట్టుకున్న డ్రగ్స్ భూతం విద్యార్థులనూ వదలడం లేదు. డ్రగ్ మాఫియా విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మన దేశాన్ని నిర్వీర్యం చేయాలని ప్రయత్నిస్తోంది. ఇందులో అంతర్జాతీయ కుట్ర కోణం కూడా ఉండొచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి మాఫియా బాగా పెరిగింది. స్వాతంత్ర్య సమరయోధుడైన తన తాతయ్య నారాయణరావు స్ఫూర్తితో అభినవ్ అనే సాహస బాలుడు ఈ గంజాయి మాఫియా ఆట ఎలా కట్టించాడు అనేది ఈ చిత్రంలో చూడబోతున్నారు. తన స్నేహితులతో కలిసి అభినవ్ చేసిన సాహసాలు ఆకట్టుకుంటాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు డ్రగ్స్ రహిత సమాజం కోసం సినిమా వాళ్లు చిన్న వీడియో చేయాలని కోరారు. నేను డ్రగ్స్ రహిత సమాజం కోసం నా వంతుగా ఈ సినిమాను నిర్మించి దర్శకత్వం వహించాను. డ్రగ్ మాఫియా మన గ్రామీణ ప్రాంతాల్లోనూ బాగా విస్తరించింది. ఎన్ సీసీ, స్కౌట్స్, యోగ, ధ్యానం నేర్చుకోవడం ద్వారానే పిల్లలు ఇలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండగలరు. మన దేశం ఆర్థికంగా వెనకబాటుకు పిల్లల్లో అక్షరాస్యత లేకపోవడం కూడా కారణం. పిల్లలను బాగా చదివించడం ద్వారా మన దేశాన్ని అగ్రగామిగా నిలపవచ్చు. ఇలాంటి అంశాలన్నీ అభినవ్ చిత్రంలో చూపిస్తున్నాం. ఈ సినిమాను త్వరగా పూర్తి చేసి నవంబర్ 14న చిల్డ్రన్స్ డే సందర్భంగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. అభినవ్ చిత్రాన్ని విద్యార్థులకు చూపించడం ద్వారా వారిలో మంచి ఆలోచనలు కలిగించి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా చేయాలని ప్రయత్నిస్తున్నాం. రాణి రుద్రమదేవి స్ఫూర్తితో 30 ఏళ్లుగా రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్న మంత్రి శ్రీ కొండా సురేఖ గారికి లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డ్ అందించడం సంతోషంగా ఉంది అన్నారు.




# ఏప్రిల్ 4వ తేదీకి మారిన నందమూరి బాలకృష్ణ 'ఆదిత్య 369' రీ రిలీజ్

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన క్లాసిక్ సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369' మళ్లీ వెండితెరపై సందడి చేయడానికి సిద్ధంగా ఉంది. 1991లో విడుదలై సంచలన విజయాన్ని సాధించిన ఈ సినిమాను 4K డిజిటలైజేషన్, 5.1 సౌండ్‌తో మరింత అధునాతనంగా మళ్ళీ ప్రేక్షకులకు అందిస్తున్నారు.<

శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ – "నందమూరి బాలకృష్ణ గారు శ్రీకృష్ణదేవరాయలుగా, కృష్ణ కుమార్‌గా రెండు విభిన్న పాత్రల్లో అద్భుతంగా నటించారు. దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు గారు ఈ సినిమాను తెలుగు చలనచిత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా తీర్చిదిద్దారు. ఇప్పటి టెక్నికల్ హంగులతో మరింత గొప్ప అనుభూతిని అందించేలా రీ రిలీజ్‌కి సిద్ధమైంది. చక్కని థియేటర్లు లభించడంతో, ముందుగా అనుకున్న ఏప్రిల్ 11న కాకుండా ఏప్రిల్ 4వ తేదీనే రీ రిలీజ్ చేయాలని నిర్ణయించాం'' అన్నారు.



# రాబిన్‌హుడ్ లో నటించడం గౌరవంగా భావిస్తున్నాను

**సినిమా చాలా అద్భుతంగా ఉంది. డెఫినెట్ గా మ్యాసీవ్ సక్సెస్ అవుతుంది: గ్రాండ్ ప్రీరిలీజ్ & ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్**

**- 'రాబిన్‌హుడ్'పై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాము. సినిమాని అందరూ ఎంజాయ్ చేస్తారు: హీరో నితిన్**

హీరో నితిన్ హైలీ యాంటిసిపేటెడ్ హీస్ట్ కామెడీ ఎంటర్ టైనర్ రాబిన్‌హుడ్. శ్రీలీల కథానాయికగా నటించింది. వెంకీ కుడుముల దర్శకత్వం వహించిన ఈ సినిమాని మైత్రి మూవీ మేకర్స్ హై బడ్జెట్ తో నిర్మించింది. ఈ చిత్రంలో నట కిరీటి రాజేంద్రప్రసాద్ కీలక పాత్ర పోషించారు. ఆస్ట్రేలియా డైనమిక్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ఈ సినిమా మార్చి 28న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్, ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది.

రాబిన్‌హుడ్ ప్రీరిలీజ్ & ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. గత 15 ఏళ్లుగా మీరందరూ చూపిస్తున్న ప్రేమకి, సపోర్ట్ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మైత్రీ మూవీ మేకర్స్ కి, హీరో నితిన్ గారికి, డైరెక్టర్ వెంకీ, శ్రీలీల కి థాంక్యూ. రాబిన్‌హుడ్ తో తెలుగు ఇండస్ట్రీలో లోకి రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాల్లో నటించడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. తప్పకుండా ఈ సినిమా పెద్ద విజయం సాధిస్తుందని కోరుకుంటున్నాను. నన్ను మీ ఫ్యామిలీ లాగా యాక్సెప్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఈ క్రెడిట్ నటీనటులకు, టెక్నికల్ టీంకి, దర్శకుడు వెంకీకి, నిర్మాతలకు దక్కుతుంది. తప్పకుండా ఈ సినిమా మ్యాసీవ్ సక్సెస్ కాబోతుంది. మీరందరూ కూడా సినిమాని కచ్చితంగా ప్రేమిస్తారు. అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్. అందరికీ థాంక్యూ సో మచ్'అన్నారు

హీరో నితిన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఆర్ట్ డైరెక్టర్ రామ్ కుమార్ గారు, ఎడిటర్ కోటి, డిఓపి సాయి శ్రీరామ్ ఈ ముగ్గురు చాలా అద్భుతమైనటువంటి వర్క్ ఇచ్చారు. జీవీ ప్రకాష్ కుమార్ గారు వండర్ఫుల్ మ్యూజిక్ ఇచ్చారు. ఆల్రెడీ సాంగ్స్ పెద్ద హిట్ అయ్యాయి. బీజీఎం అదిరిపోతుంది. సినిమా చూస్తున్నప్పుడు మీరే చెప్తారు. మా సినిమాలో నటించిన అందరి ఆర్టిస్టులకి థాంక్యూ సో మచ్. ఈ సినిమాపై చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాను. మార్చి 28న మీరు చూస్తారు. ఇది నాకు శ్రీలీలకి సెకండ్ మూవీ. ఫస్ట్ సినిమా పెద్దగా ఆడలేదు. ఈ సినిమా డెఫినెట్ గా ఆడుతుంది. మా ఇద్దరికీ హిట్ పెయిర్ అనే పేరు వస్తుంది. ఈ సినిమా అందరూ ఎంజాయ్ చేస్తారు. కేతిక తన ప్రజెన్స్ తో సర్ప్రైజ్ సాంగ్ ని మరో లెవల్ కి తీసుకెళ్ళింది. మా నిర్మాతలు మైత్రి నవీన్ గారు, రవి గారు.. సినిమాకి వాళ్లే రియల్ హీరోస్. వాళ్ళు లేకపోతే మేము లేము. ఇండియాలో మైత్రి ఈరోజు టాప్ ప్రొడక్షన్ హౌస్. సినిమాని చాలా భారీగా తీశారు. దేవుడిచ్చిన తమ్ముడు వెంకీ. నామీద తనకి ఎంత ప్రేమ ఉందో ఈ సినిమాతో చూపించాడు. మార్చి 28న అది మీరు విట్నెస్ చేస్తారు. క్రికెట్ లెజెండ్ డేవిడ్ వార్నర్ భాయ్ ప్రజెన్స్ తో ఈ సినిమా మరో లెవల్ కి వెళ్ళింది. వార్నర్ క్రికెట్ లో ఎంత ఉత్సాహంగా ఉంటారో సినిమాలో కూడా అంతా ఉత్సాహంగా కనిపిస్తారు. ఇందులో అతని కామియో చిన్నదైనా చాలా ఇంపాక్ట్ ఫుల్ గా ఉంటుంది. సినిమాకి ఒక హై ఇస్తుంది. సినిమా ఖచ్చితంగా మీ అందరినీ అలరిస్తుంది'అన్నారు.

డైరెక్టర్ వెంకీ కుడుముల మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నితిన్ అన్న నాకు ఫ్యామిలీ పర్సన్. నేను ఆయన దిల్ సినిమాకి ఫ్యాన్ ని. ఆయన అ ఆ సినిమాకి అసోసియేట్ గా పని చేశాను మేము ఇద్దరం కలిసి భీష్మ లాంటి సూపర్ హిట్ తీశాం. భీష్మ తర్వాత ఈ సినిమాని చేసాం. ఈ సినిమాని ఇంత గ్రాండ్ గా చేసామంటే కారణం నవీన్ గారు రవి గారు. వారి సపోర్ట్ నేను మర్చిపోలేను. శ్రీలీల అంత బిజీగా ఉన్నప్పుడు కూడా నామీద నమ్మకంతో ప్రాజెక్టులోకి రావడం చాలా ఆనందంగా అనిపించింది. నీరా క్యారెక్టర్ కి పర్ఫెక్ట్ గా ఫిట్ అయింది. నా డైరెక్షన్ డిపార్ట్మెంట్ కి టెక్నీషియన్స్ కి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. కేతిక శర్మ చేసిన అదిదా సర్ప్రైజ్ పాట హ్యూజ్ బజ్ వచ్చింది. ఈ సినిమాలో ఓ రోల్ వుంది. ఆ రోల్ కి ఒక ఇంటర్నేషనల్ స్టార్ అయితే బాగుంటుందని సరదాగా డేవిడ్ వార్నర్ గారి పేరు చెప్పాను. రవి గారు సీరియస్ గా ట్రై చేసి డేవిడ్ వార్నర్ గారిని ప్రాజెక్టులో తీసుకువచ్చారు. ఈ క్రెడిట్ రవి గారికి ఇస్తాను. రవి గారి నమ్మకం వల్లనే డేవిడ్ వార్నర్ ఈరోజు ఇక్కడి వచ్చారు. ఈ రోల్ యాక్సెప్ట్ చేసిన డేవిడ్ వార్నర్ గారికి థాంక్యూ. ఆ క్యారెక్టర్ లో చాలా సర్ప్రైజ్ ఉంటుంది. మార్చి 28న డెఫినెట్ మీ అందరిని ఎంటర్టైన్ చేస్తాం'అన్నారు



హీరోయిన్ శ్రీల మాట్లాడుతూ అందరికీ నమస్కారం... మార్చి 28న మా సినిమా వస్తుంది. మీరందరూ మనస్ఫూర్తిగా ఆదరించాలని కోరుకుంటున్నాను. మైత్రి మూవీ మేకర్స్ నా హోం బ్యానర్ లా అయింది. నవీన్ గారికి రవి గారికి ధన్యవాదాలు. మా డైరెక్టర్ వెంకీ కుడుముల గారికి థాంక్యూ. నేను అనుకోకుండా చేసిన సినిమా అనుకున్న దానికంటే చాలా అద్భుతంగా వచ్చింది. ఇది నితిన్ గారికి నాకు చాలా ఇంపార్టెంట్ మూవీ. అందరం కలిసి ప్రేమతో ఈ సినిమా చేసాం. కేతిక అందర్నీ సర్ప్రైజ్ చేసింది. డేవిడ్ వార్నర్ గారిని బ్యాటింగ్లో చూసాం కానీ నాకు షూటింగ్లో చూసే అవకాశం వచ్చింది. ఇప్పటివరకు వికెట్స్ అని వచ్చారు. ఇప్పుడు టికెట్స్ అని వస్తున్నారు.(నవ్వుతూ) మా సినిమాల్లో ఆయన పార్ట్ కావడం చాలా ఆనందంగా ఉంది. సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమాని ఆడియన్స్ అందరూ తప్పకుండా ఎంజాయ్ చేస్తారు' అన్నారు

కేతిక శర్మ మాట్లాడుతూ.. డేవిడ్ వార్నర్ గారి తో స్టేజ్ ని షేర్ చేసుకోవడం డ్రీమ్ ట్రూ మూమెంట్. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన నిర్మాతలు రవి గారు నవీన్ గారికి థాంక్యూ సో మచ్ డైరెక్టర్ వెంకీ గారు చాలా సపోర్ట్ చేశారు. శేఖర్ మాస్టర్ అద్భుతంగా కొరియోగ్రఫీ చేశారు. నితిన్ గారి స్క్రీన్ ప్రజెన్స్ మైండ్ బ్లోయింగ్. శ్రీలీల వెరీ బ్యూటిఫుల్ పర్సన్. ఈ సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు . సినిమా పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను'అన్నారు

మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత వై రవిశంకర్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. నితిన్ గారికి వెంకీ గారికి శ్రీ లీలా గారికి అందరికీ పేరుపేరునా థాంక్యూ. మా డేవిడ్ వార్నర్ గారికి స్పెషల్ థాంక్యూ. మార్చి 28న సినిమా వస్తుంది. అందరూ థియేటర్లో ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాను . కేతిక గారికి థాంక్యూ. ఈ సినిమాలో నవ్వులతో పాటు కథ ఉంది, కమర్షియల్ ఎలిమెంట్స్ అన్నీ ఉన్నాయి. డెఫినెట్ గా ఈ సినిమా సూపర్ డూపర్ సక్సెస్ అవుతుంది.మార్చి 28న మీ అందరిని బ్రహ్మాండంగా ఎంటర్టైన్ చేస్తాం. ఎవరు మిస్ అవ్వొద్దు. అందరూ చూడాలని కోరుకుంటున్నాను'అన్నారు

మైత్రి మూవీ మేకర్స్ నిర్మాత నవీన్ ఎర్నేని మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం ట్రైలర్ కు బ్రహ్మాండమైన రెస్పాన్స్ వచ్చింది. ట్రైలర్ చూసి డైరెక్టర్ వెంకీతో సినిమా ష్యూర్ షాట్ బ్లాక్ బస్టర్ అని చెప్పాను. హీరో నితిన్ గారికి డైరెక్టర్ వెంకీ గారికి థాంక్యూ సో మచ్. ఇది కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. అందరూ ఫ్యామిలీతో కలిసి చూడదగ్గ మంచి ఎంటర్టైనర్. తప్పకుండా మీరంతా ఎంజాయ్ చేస్తారు'అన్నారు

నటకిరీటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. మైత్రి మూవీ మేకర్స్ నా సొంత కంపెనీ లాంటిది. వారి బ్యానర్ లో శ్రీమంతుడు వాల్తేరు వీరయ్య సినిమాలు చేశాను. రాబిన్ హుడ్ సినిమా ఈ సమ్మర్ లో ఫ్యామిలీ ఫ్యామిలీతో కలిసి థియేటర్లో కూర్చుని హాయిగా ఎంజాయ్ చేసే మంచి ఎంటర్టైనర్. డైరెక్టర్ వెంకీ కుడుముల చాలా అద్భుతంగా తీశాడు. ఈ సినిమాతో నితిన్ నెక్స్ట్ లెవెల్ కి వెళ్తాడు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ వెన్నెల కిషోర్ ట్రాక్ చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఈ సినిమాని చాలా ప్రేమతో చేశాం. ఈ సినిమా చేస్తున్నప్పుడు నేను హీరోగా చేస్తున్న రోజులు గుర్తుకొచ్చాయి. మంచి కథ కామెడీ ఉన్న సినిమా ఇది. తప్పకుండా మీ అందరిని గొప్పగా అలరిస్తుంది. మైత్రీ మూవీ లిస్టు లో అతి పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నాను'అన్నారు

నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ..డైరెక్టర్ వెంకీ కుడుముల పవన్ కళ్యాణ్ గారికి కల్ట్ ఫ్యాన్. తను రెండు సూపర్ హిట్ లు తీసాడు. ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. వెంకీ చాలా టాలెంటెడ్ డైరెక్టర్. తనది బాక్సాఫీస్ ఉడుము పట్టు. నితిన్ గారంటే నాకు చాలా ఇష్టం. ఆయన కం బ్యాక్ లు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. రాబిన్ వుడ్ నితిన్ గారి కెరియర్లో నెంబర్ వన్ సినిమాగా నిలబడబోతుంది. ట్రైలర్ చాలా హై ఇచ్చింది. మైత్రి మూవీ మేకర్స్ ఇండియాలో నెంబర్ వన్ బ్యానర్. చాలా ప్యాషన్ తో సినిమాలు తీస్తారు. సినిమా ట్రైలర్ చూస్తుంటే ఆల్రెడీ బ్లాక్ బస్టర్ అనిపిస్తుంది. సినిమా అంతకంటే పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుందని నమ్ముతున్నాను'అన్నారు

డైరెక్టర్ వివేక్ ఆత్రేయ మాట్లాడుతూ.. మా టీం తర్వాత నా ఫస్ట్ ఆడియన్ వెంకీ. ఈ సినిమా పెద్ద బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. నితిన్ గారు, వెంకీ కాంబినేషన్లో భీష్మ బిగ్గెస్ట్ హిట్. ఆ సినిమా కంటే ఈ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను. డేవిడ్ వార్నర్ ఆటకి పెద్ద ఫ్యాన్ ని. ఆయన ఈ వేడుకలో వుండటం చాలా ఆనందంగా ఉంది. మంత్రి మూవీ మేకర్స్ నేషనల్ వైడ్ గా సెన్సేషన్ క్రియేట్ చేశారు. వారి బ్యానర్ లో అంటే సుందరానికి సినిమా చేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్. ఈ సినిమాతో వారికి మరో సూపర్ హిట్ రావాలని కోరుకుంటున్నాను'అన్నారు

డైరెక్టర్ రాహుల్ సాంకృత్యన్ మాట్లాడుతూ... వెంకీ తన సినిమాని చాలా అద్భుతంగా ప్రమోట్ చేస్తున్నారు. ప్రమోషన్స్ చూస్తుంటే చాలా ఆనందంగా వుంది. తెలుగు సినిమా స్ట్రెంత్ ఎంటర్టైన్మెంట్ వెంకీ అలాంటి ఎంటర్టైన్మెంట్ తీసే దర్శకుడు. తను ఆల్రెడీ రెండు సినిమాలతో ప్రూవ్ చేశాడు. నితిన్ వెంకి కాంబినేషన్లో ఈ సినిమా మరో సూపర్ సక్సెస్ అవుతుందని, ఈ సినిమా థియేటర్స్ అదరగొట్టేస్తుందని నమ్ముతున్నాను'అన్నారు

డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ. ఎంటర్టైన్మెంట్ రాసేవాళ్ళు తీసే వాళ్ళు తగ్గిపోతున్నారు. ఆలాంటి కొద్దిమంది దర్శకుల్లో వెంకీ కుడుముల ఒకరు. నితిన్ గారికి పెద్ద ఫ్యాని. ఇష్క్ సినిమా ఎన్నోసార్లు చూస్తుంటాను. ట్రైలర్ లో డబ్బులు విపరీతంగా కనిపిస్తున్నాయి. మైత్రి మూవీ మేకర్స్ కి కలెక్షన్లు కూడా కుంభ ముష్టి కురవాలని కోరుకుంటున్నాను'అన్నారు

మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ.. ఇది స్టైలిష్ కమర్షియల్ ఎంటర్టైనర్. వెంకీ కుడుముల గత రెండు సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్స్ . ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ కాబోతుంది. హై ఎనర్జీ ఎంటర్టైన్మెంట్. మ్యూజిక్ ఉండే రాకింగ్ ఫిల్మ్ ఇది. మంచి థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది అందరూ ఎంజాయ్ చేస్తారు'అన్నారు. మూవీ యూనిట్ అంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756